www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
రంగారెడ్డి
VELTHURU TELUGU DAILY
# వెలుతురు
తెలుగు దినపత్రిక
బుధవారం 18 జూన్ 2025
సంపుటి :07 సంచిక : 22 , పేజీలు : 12 వెల:రూ.5/-



## సామాజిక కార్యకర్త కంచె ఐలయ్య సోదరుడు సైన్స్ మనిషి కంచె కట్టయ్య యాది సభ

- పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్

**చెన్నరావుపేట వెలుతురు జూన్ 17:**
నర్సంపేట నియోజకవర్గం చెన్నరావుపేట మండలం పాపయ్యపేట గ్రామంలో కంచె ఐలయ్య సోదరుడు కంచె కట్టయ్య మృతి పట్ల ఆయన

## యోగాతో ప్రపంచ ఐక్యతా స్ఫూర్తి

- యోగా సందేశంలో ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ,జూన్ 17( వెలుతురు):**
యోగా అనేది కేవలం వ్యక్తిగత ఆరోగ్యం గురించి మాత్రమే కాకుండా, మానవత్వం, పర్యావరణ పరిరక్షణ, ప్రపంచ ఐక్యతా స్ఫూర్తిని నెలకొల్పడానికి కూడా తోడ్పడుతుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. జూన్ 21వ తేదీన విశాఖపట్నంలో జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవ

## గో సంరక్షణకు సమగ్ర విధానం
# రూపొందించండి..

### ముగ్గురు అధికారులతో ప్రత్యేక కమిటీ ఏర్పాటు
### తొలి దశలో నాలుగు ప్రాంతాల్లో అత్యాధునిక వసతులతో గోశాలలు
### అధికారులతో సమీక్షలో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి





**హైదరాబాద్ వెలుతురు జూన్ 17:**
రాష్ట్రంలో గో సంరక్షణకు సమగ్ర విధానం రూపొందించాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇందుకోసం వివిధ రాష్ట్రాల్లోని విధానాల అధ్యయనానికి ముగ్గురు అధికారులతో ఒక కమిటీని సీఎం నియమించారు. పశు సంవర్ధక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్, దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్‌రావుతో కూడిన కమిటీ ఈ విషయంలో లోతైన అధ్యయనం చేయాలని సీఎం ఆదేశించారు. రాష్ట్రంలో గో సంరక్షణపై ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి మంగళవారం సాయంత్రం తన నివాసంలో సమీక్ష నిర్వహించారు. మన సంస్కృతిలో గోవులకు ఉన్న ప్రాధాన్యం, భక్తుల మనోభావాలను దృష్టిలో ఉంచుకోవడంతో పాటు గోవుల సంరక్షణే ప్రధానంగా విధానాల రూపకల్పన ఉండాలని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు.

## భూసమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేయాలి

- ఆయా జిల్లా కలెక్టర్‌లకు మంత్రి పొంగులేటి దిశానిర్దేశం



**హైదరాబాద్ వెలుతురు జూన్ 17:**
తెలంగాణ సమాజంలో భూమి కీలకమైన అంశమని గత ప్రభుత్వం ధరణి పోర్టల్ వల్ల చేసిన తప్పిదాల వల్ల రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో వందల కుటుంబాలు భూ సంబంధిత సమస్యలను ఎదుర్కొంటున్నాయని భూ భారతి చట్టం ద్వారా ఈ సమస్యలన్నింటికీ పరిష్కారం చూపాలని రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆయా జిల్లా కలెక్టర్లకు సూచించారు.

## రాష్ట్ర అభివృద్ధి చూసి ఓర్వలేకపోతున్న బిఆర్ఎస్

- పదేళ్ల అధికారంలో ఉండగా అప్పులు చేసి పోయారు
- ఉచిత కరెంట్ అప్పులు కూడా నెత్తిన వేశారు
- డిమాండ్‌కు తగ్గకుండా విద్యుత్ సరఫరా చేశాం
- భూపాలపల్లి జిల్లాలో పలు అభివృద్ధి పథకాలకు భట్టి శ్రీకారం
- సౌర ఇద్యుత్ ప్రాజెక్టుల్లో మహిళలకు భాగస్వామ్యం: శ్రీధర్ బాబు







**జయశంకర్ భూపాలపల్లి,జూన్ 17(వెలుతురు):**
రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుంటే బిఆర్ఎస్ పార్టీ ఓర్వలేకపోతుందని ఉప ముఖ్యమంత్రి భట్టి ఆరోపించారు. 10 ఏళ్లు అధికారంలో ఉన్న టీఆర్ఎస్ నేతలు బయటకి వచ్చినప్పుడు తమపై అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ ప్రభుత్వం సంపాదించిన ప్రతి రూపాయిని ప్రజలకు ఖర్చు పెట్టాలనే ఆలోచన చేస్తుంది.. గతంలో సంపాదించిన ప్రతి రూపాయిని దోచాలని ఆలోచనతో ఉండేవాళ్లు అని ఆయన ఎద్దేవా చేశారు. అందుకే ఈ రాష్ట్రం అభివృద్ధి జరగలేదు, ఇక్కడ ప్రజల స్థితిగతుల్లో మార్పు జరగలేదు అన్నారు.ఇది గమనించిన తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్నికి అధికారంలోకి తీసుకొచ్చారని



వెల్లడించారు. భూపాలపల్లి జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి శ్రీధర్ బాబుతో కలసి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గత ప్రభుత్వం హయాంలో రైతులు వాడిన విద్యుత్ కు పెద్ద ఎత్తున బకాయిలు పెట్టిన వాటిని కూడా ఈ ప్రభుత్వం చెల్లించి.. ఉచిత కరెంటు ఇస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు రైతు భరోసా డబ్బులు

## రవాణా శాఖ లో ఎన్ఫోర్స్మెంట్ పెంచాలి

- వేధింపులు లేకుండా స్కూల్ బస్సులు ఫిట్నెస్ తనిఖీలు చేయాలి
- మహా లక్ష్మి పథకం ద్వారా మహిళా సాధికారత
- గురుకులాల్లో అధికారులు నిరంతర పర్యవేక్షణ చేయాలి..
- గురుకుల పాఠశాలల్లో ఏ ఒక్క సీటు కూడా ఖాళీ ఉండకూడదు..
- రవాణా, బీసీ సంక్షేమ శాఖ గౌరవాన్ని మరింత పెంపొందించాలి
- రవాణా బీసీ సంక్షేమ శాఖ సమీక్షా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్



**హైదరాబాద్ వెలుతురు జూన్ 17:**
సచివాలయంలో రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖల పై మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా స్కూల్ లలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిరంతర ప్రక్రియ గా చేపట్టాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అభిప్రాయపడ్డారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో చేసిన కార్యక్రమాలు పాఠశాలలో నిరంతరం చేపట్టాలని, ప్రతి స్కూల్ లో చిల్డ్రన్ ట్రాఫిక్ అవేర్నెస్ పార్కులు ఏర్పాటయ్యేలా రవాణా శాఖ అధికారులు స్థానిక నాయకులతో కలిసి సమన్వయం చేసుకోవాలని సూచించారు.వేసవి సెలవుల అనంతరం స్కూల్ లు ఇప్పుడిప్పుడే ప్రారంభం అయినందున నిరంతరం స్కూల్ బస్సుల ఫిట్నెస్ తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ

## బిఆర్ఎస్ ఫోన్ ట్యాపింగ్‌తోనే
# కాంగ్రెస్ ఓటమి

- వందలాది కాంగ్రెస్ నేతల ఫోన్లు ట్యాప్
- బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి
- ఈ వ్యవహారంలో కెటిఆర్ సిగ్గుతో తలదించుకోవాలి
- జుబ్లీహిల్స్ పోలీసుల ఎదుట వాంగ్మూలం ఇచ్చిన మహేశ్ కుమార్

**హైదరాబాద్,జూన్ 17( వెలుతురు):**
ఫోన్ ట్యాపింగ్ కేసులో కెసిఆర్ సిగ్గుతో తలదించుకోవాలని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. ఆనాడు అధికారంలో ఉన్న కెసిఆర్, కెటిఆర్‌లు వేలాదిమంది కాంగ్రెస్ నేతల ఫోన్లు టాప్ చేశారని అన్నారు. ఈ మేరకు జూబ్లీహిల్స్ పోలీసుల ఎదుట వాంగ్మూలం ఇచ్చారు. అనంతరం టీపీసీచీఫ్ మీడియాతో మాట్లాడుతూ.. 2018 అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఓటమికి ఫోన్ ట్యాపింగే కారణమన్నారు. ఎలాంటి అధికార హోదా లేని వ్యక్తికి అధికారాన్ని కట్టబట్టి తమ ఫోన్‌లను టాప్ చేయించారని ఆరోపించారు. నక్సలైట్ల సానుభూతిపరుల పేరుతో తమ ఫోన్లు టాప్ జరిగాయన్నారు. ఈనాడు కేటీఆర్ తాము నీతివంతులం, నిజాయితీపరుమలని అంటున్నారని.. ఆయన సిగ్గుతో తలవంచుకోవాలని ఆగ్రహం వ్యక్తం





## ఆపరేషన్ కగార్ వెంటనే ఆపాలి

- ఆపరేషన్‌లో ఆదివాసీలే హతమవుతున్నారు
- ఇది ప్రాజస్వామ్య సూత్రాలకు విరుద్ధం
- మావోలతో వెంటనే శాంతి చర్చలు జరపాలి
- ఇందిరాపార్క్ వద్ద మహాధర్నాలో మేధావుల పిలుపు

## ఫోన్ ట్యాపింగ్ కేసులో సంచలన విషయాలు

- ఒకేరోజు 600మంది ఫోన్ల ట్యాప్
- నక్సల్స్ సానుభూతిపరుల పేరుతో ట్యాప్
- జాబితాలో రేవంత్, ఈటెల, అరవింద్ , రఘునందన్ రావు
- మరోమారు విచారణకు హాజరైన ప్రభాకర్ రావు

**హైదరాబాద్,జూన్ 17( వెలుతురు):**
ఫోన్ ట్యాపింగ్ కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్న తరుణంలో ప్రధాన నిందితుడు, స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచి(ఎస్ఐబీ) మాజీ ఓఎస్డీ

## బాబు సొంత నియోజకవర్గంలోనే సైకోల అరాచకం



- రాష్ట్రంలో మహిళలకు కల్పిస్తున్న రక్షణ ఇదేనా
- ఎక్స్ వేదికగా జగన్ విమర్శలు

**అమరావతి,జూన్ 17( వెలుతురు):**
చంద్రబాబు సొంత నియోజకవర్గంలో మహిళపై పచ్చ సైకోల అరాచకంపై వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మండిపడ్డారు. చంద్రబాబు.. రాష్ట్రంలో మహిళలకు మీరు కల్పిస్తున్న రక్షణ ఇదేనా? అంటూ ప్రశ్నించారు. కుప్పంలో మహిళను చెట్టుకు కట్టేసిన ఘటనపై వైఎస్ జగన్ ఎక్స్ వేదికగా స్పందించారు. రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలకు ఇది నిదర్శనం అంటూ ధ్వజమెత్తారు.. 'మీ పాలనలో మహిళలకు లభిస్తున్న

## సేవలరంగం అభివృద్ధితో ఆర్థిక సుస్థిరత

- గ్రామస్థాయిలో కీ-పెర్ఫామెన్స్ ఇండికేటర్లు
- 15 శాతం వృద్ధి లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేయండి
- ప్రధాన నగరాల్లో ప్లాస్టిక్ నిషేధంపై దృష్టి సారించండి
- ప్రణాళిక శాఖపై సమీక్షలో సిఎం చంద్రబాబు

**అమరావతి,జూన్ 17( వెలుతురు):**
రాష్ట్రం స్వయం సమృద్ధి సాధించాలంటే ఏం చేయాలనే అంశంపై డేటా అనలిటిక్స్ చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారు. సేవల రంగం అభివృద్ధి జరిగేలా దృష్టి పెడితే ఆర్థిక సుస్థిరతను సాధించగలమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.



గ్రామస్థాయిలో కూడా కీ-పెర్ఫామెన్స్ ఇండికేటర్లు పెడితే.. క్షేత్రస్థాయిలో పోటీతత్వం పెరుగుతోందని సీఎం చంద్రబాబు చెప్పారు. 15 శాతం వృద్ధి లక్ష్యంగా ప్రణాళికలు చేయడంతో పాటు.. పనితీరును మెరుగుపరుచుకోవాలని సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళవారం ప్రణాళిక శాఖపై రాష్ట్ర సచివాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఏపీ సీఎస్ విజయానంద్, సంబంధిత అధికారులు హాజరయ్యారు. ఏపీ ఎకానమీ, గ్రోత్ డ్రైవర్స్, జీఎస్డీపీ ప్రొజెక్షన్స్, కీ పెర్ఫామెన్స్ ఇండికేటర్లపై సమీక్షించారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో జాతీయ స్థాయికి మించి ఏపీ

(మొదటి పేజీ తరువాయి..)

## భూసమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేయాలి









కొత్తగా నియమితులైన సంగారెడ్డి కలెక్టర్ ప్రావీణ్య, సిద్దిపేట కలెక్టర్ హైమావతి, హైదరాబాద్ కలెక్టర్ హరిచందన, నిజామాబాద్ కలెక్టర్ వినయకృష్ణారెడ్డి, స్టాంప్స్ & రిజిస్ట్రేషన్ స్పెషల్ సెక్రటరీ రాజీవ్‌గాంధీ హనుమంత్ మంగళవారం సచివాలయంలో రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో భూములకు సంబంధించి రైతులు అనుభవించిన కష్టాలకు, బాధలకు విముక్తి కల్పించేలా భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో వస్తున్న దరఖాస్తుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. వచ్చే రెండు నెలలు రెవెన్యూ శాఖకు అత్యంత కీలకమైనవని భూ సమస్యల పరిష్కారానికి గడువుగా నిర్ణయించిన ఆగస్టు 15నాటికి న్యాయబద్ధమైన అన్ని దరఖాస్తులను పరిష్కరించాలని సూచించారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి నాయకత్వంలో రాష్ట్రంలో ప్రజాపాలన మొదలై ఏడాదిన్నర అవుతుందని ఎవరూ ఊహించని రీతిలో భూ సమస్యలను పరిష్కరిస్తూ సంక్షేమం అభివృద్ధి పథకాలను ప్రజలకు చేరవేస్తున్నామని అన్నారు. ప్రభుత్వం రూపొందించిన పథకాలను అమలు చేసి అర్హులైన ప్రతి ఒక్కరికి అందించవలసిన బృహత్తర బాధ్యత కలెక్టర్లదేనని అన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం పనిచేస్తుందని ప్రభుత్వ ఆలోచనకు అనుగుణంగా కలెక్టర్లు పనిచేయాలని సూచించారు.

## యోగాతో ప్రపంచ ఐక్యతా స్ఫూర్తి

కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని ప్రధాని పిలుపునిచ్చారు. ఈ మేరకు యోగా దినోత్సవ సందేశంతో కూడిన లేఖను ప్రధాని విడుదల చేశారు. గ్రామీణ ప్రాంత ప్రజలు యోగా కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. 'చారిత్రాత్మక యోగా ప్రస్థానం విజయవంతంగా 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ ఏడాది అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని మరింత వైభవంగా నిర్వహించుకోబోతున్నాం. గత పదేళ్లుగా యోగా కేవలం భారతదేశంలోనే కాదు.. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రజలందరికీ చేరువై వారి జీవితాల్లో సానుకూల ప్రభావం చూపుతోంది. అది మనందరికీ గర్వకారణం. ఈ ఏడాది విశాఖపట్నం కేంద్రంగా జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని 'యోగా.. ఒక భూమి.. ఒక ఆరోగ్యం..' అనే థీమ్‌తో జరుపుకోబోతున్నాం' అని ప్రధాని పేర్కొన్నారు.

## రవాణా శాఖ లో ఎన్ఫోర్స్మెంట్ పెంచాలి

పాలసీ ఫలితాలు అందిస్తుందని ఎక్కువగా ఈ వాహనాలు వైపు మొగ్గుచూపుతున్నారని అధికారులు పేర్కొన్నారు. ఆర్టీసీ లో ఇప్పటి వరకు 186.5కోట్ల మంది మహిళలు 6222 కోట్ల రూపాయల విలువైన ఉచిత ప్రయాణాన్ని చేశారని పేర్కొన్నారు. మహా లక్ష్మి పథకం విజయవంతానికి ఆర్టీసీ ఉద్యోగుల శ్రమను అభినందించారు.ఉద్యోగుల సంక్షేమం , సంస్థ పరిరక్షణ , ప్రయాణికుల భద్రత తమ తొలి ప్రాధాన్యం అని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆలోచనలో హైదరాబాద్ లో నడిచే ఆర్టీసీ బస్సులు పూర్తి స్థాయిలో ఎలక్ట్రిక్ బస్సులు గా మార్చే ప్రయత్నం లో వాటి ప్రణాళికలు రూపొందించాలని తెలిపారు. ఆర్టీసీ లో మహిళలకు ఉచిత ప్రయాణం వల్ల వారి ఆదాయం ఆదా అవడంతో పాటు మహిళా సాధికారత దిశగా తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం అడుగులు వేస్తుందని పేర్కొన్నారు.. గురుకులాల్లో అడ్మిషన్ ల ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలో ఏ ఒక్క గురుకులలో కూడా ఖాళీ సీట్లు కనిపించకూడదని ఆదేశించారు. విద్యార్థులకు పుస్తకాలు , యూనిఫాం ఇప్పటికే అందజేయాలని తెలిపారు. గురుకులాల్లో అధికారులు నిరంతరం తనిఖీలు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం గత సంవత్సరం మెస్ చార్జీలు ,కాస్మొటిక్ చార్జీలు పెంచిన తరువాత గురుకులాల్లో నాణ్యమైన ఆహారం అందిస్తుందని పేర్కొన్నారు. సమీక్షా సమావేశంలో రవాణా శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ ,బీసీ సంక్షేమ శాఖ సెక్రటరీ శ్రీధర్ , గురుకుల సెక్రటరీ సైదులు, రవాణా శాఖ జేటిసి లు, ఆర్టీసీ అధికారులు,రవాణా , బీసీ సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో సంచలన విషయాలు

ప్రభాకర్‌రావు మరోసారి సిట్ విచారణకు హాజరయ్యారు. నాలుగో సారి సిట్ ముందు హాజరైన ఆయనను మరింత లోతుగా విచారించేందుకు సిట్ ప్రణాళికలు రూపొందించింది. ఇప్పటికే 600 మంది ఫోన్ ట్యాపింగ్ బాధితుల జాబితాను అధికారులు సిద్ధం చేశారు. ఫోన్ ట్యాపింగ్‌తో వారు ఇబ్బందులకు గురైన తీరును వివరించి.. దానిపై ప్రభాకర్‌రావు ఏం చెబుతారనే విషయాన్ని నమోదు చేయనున్నట్లు సమాచారం. ఈ క్రమంలో తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. సాధారణ ఎన్నికల సమయంలో నవంబర్ 15న పెద్ద ఎత్తున ట్యాపింగ్ జరిగినట్లు పోలీసులు గుర్తించారు. నవంబర్ 15న 600 మంది ఫోన్లను ప్రభాకర్ రావు టీమ్ ట్యాప్ చేసినట్లు గుర్తించారు. సాధారణ ఎన్నికల సమయంలో ప్రణీత అండ్ టీమ్ పెద్ద ఎత్తున ట్యాపింగ్‌కు పాల్పడినట్లు బయటపడింది. ఒకే రోజు 600 ఫోన్‌లను ప్రభాకర్ రావు ట్యాప్ చేశారు. మావోయిస్టుల పేరు చెప్పి ట్యాపింగ్‌కు పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. మావోయిస్టులకు సహకారం అందిస్తున్నారని మావోయిస్టుల సానుభూతిపరుల పేర్లతో ట్యాపింగ్ చేసినట్లు గుర్తించారు. రివ్యూ కమిటీకి మావోయిస్టుల పేర్ల మీద నెంబర్లను ప్రభాకర్ రావు ఇచ్చినట్లు తేలింది. సాధారణ ఎన్నికల్లో మావోయిస్టులు యాక్టివ్ అయ్యారని కమిటీకి ప్రభాకర్ రావు చెప్పినట్లు సమాచారం. మావోయిస్టుల పేరుతో అధికార, ప్రతిపక్ష, వ్యాపార రంగానికి చెందిన వారితో పాటు జర్నలిస్టుల ఫోన్లను కూడా ట్యాప్ చేశారు. ప్రతిపక్ష కాంగ్రెస్ ముఖ్య నాయకులతో పాటు కీలక నాయకుల ఫోన్లు కూడా ట్యాప్ అయ్యాయి. రేవంత్ రెడ్డి, ఈటెల రాజేందర్, అరవింద్ , రఘునందన్ రావు ఫోన్‌లను ట్యాప్ చేసినట్లు గుర్తించారు. అప్పటి బీఆర్ఎస్ అధికారపక్ష నాయకులు, ఎమ్మెల్యేల ఫోన్లు కూడా ట్యాపింగ్ చేశారు. ట్యాపింగ్ కోసం ప్రభాకర్ రావు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నారు. శ్రవణ్ రావు ద్వారా సమాచారం తెప్పించుకొని ప్రణీతరావుకు ప్రభాకర్ రావు ఇచ్చేవారని తేలింది. ట్యాపింగ్ ద్వారా వచ్చిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు భుజంగరావుకు ప్రణీత్ ఇచ్చారని... భుజంగరావు నేరుగా బీఆర్ఎస్ నేతలకు ఫోన్ చేసి స్థితిగతులను ఎప్పటికప్పుడు వివరించినట్లు పోలీసులు గుర్తించారు. ప్రతిపక్ష నాయకుల వైపు ఎవరైనా వెళ్తుంటే వెంటనే అధికారపక్ష నేతలకు ఫోన్ చేసి సమాచారం ఇచ్చారు భుజంగరావు. ప్రతిపక్ష పార్టీలకు ఆర్థిక సాయం చేస్తున్న వారిపై నిఘా పెట్టి పోలీసులతో దాడులు చేయించారు. వ్యాపారవేత్తలపై దాడుల కోసం టాస్క్ ఫోర్స్ ఓఎస్డీ రాధా కిషన్ రావును ప్రభాకర్ రావు ఉపయోగించుకున్నట్లు సమాచారం. డబ్బులు ఎవరైనా తీసుకువెళ్తుంటే వెంటనే ట్యాప్ చేసి మరీ అధికారులు పట్టుకున్నట్లు పోలీసులు గుర్తించారు.

# గో సంరక్షణకు సమగ్ర విధానం రూపొందించండి..

భక్తులు గోశాలలకు పెద్ద సంఖ్యలో గోవులు దానం చేస్తున్నారని... స్థలాభావం, ఇతర సమస్యలతో అవి తరచూ మృత్యువాత పడుతున్నాయని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. ఆ పరిస్థితులను అధిగమించి గోవుల సంరక్షణే ధ్యేయంగా తొలుత రాష్ట్రంలోని నాలుగు ప్రదేశాల్లో అత్యాధునిక వసతులతో గోశాలలు నిర్మించాలని సీఎం సూచించారు. ప్రముఖ దేవస్థానాల ఆధ్వర్యంలో కోడె మొక్కులు చెల్లించే వేములవాడ, యాదగిరిగుట్ట, హైదరాబాద్ నగర సమీపంలోని ఎనికేపల్లి, పశు సంవర్థక శాఖ విశ్వ విద్యాలయం సమీపంలో విశాల ప్రదేశాల్లో తొలుత గోశాలలు నిర్మించాలని సీఎం సూచించారు. భక్తులు అత్యధిక భక్తిశ్రద్ధలతో సమర్పించే కోడెల పట్ల ప్రత్యేకమైన శ్రద్ధ కనపర్చాలని సీఎం సూచించారు. వేములవాడ సమీపంలో వంద ఎకరాలకు తక్కువ కాకుండా గోశాల ఉండాలని సీఎం తెలిపారు. గో సంరక్షణ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఎంతటి వ్యయానికైనా వెనుకాడదని సీఎం స్పష్టం చేశారు. అనంతరం రాష్ట్రంలో గోశాలల నిర్వహణకు సంబంధించిన అప్రోచ్ పేపర్‌ను అధికారులు సీఎంకు అందజేశారు. సమావేశంలో రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శులు వి.శేషాద్రి, శ్రీనివాసరాజు, పశుసంవర్ధక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్, దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజ రామయ్యర్, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ గోపి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధి చూసి ఓర్వలేకపోతున్న బిఆర్ఎస్

పడుతున్నాయి.. 9 రోజుల్లోనే రాష్ట్రంలో ఉన్న అర్హులైన రైతులందరికీ రైతు భరోసా డబ్బులు పడతాయని తేల్చి చెప్పారు. ఏడాదికి 70 వేల కోట్ల రూపాయలను రైతుల కోసం ఖర్చుపెట్టింది ఒక్క తెలంగాణ ప్రభుత్వమే.. ఐదేళ్లలో మూడు లక్షల 50 వేల కోట్లు రైతుల కోసం ఖర్చు చెప్పబోతున్నాం.. ఇంత పెద్ద మొత్తంలో రైతుల కోసం ఖర్చుపెట్టిన ప్రభుత్వం దేశంలో ఏక్కడ లేదు.. రూ. 500 కోట్లతో రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నాం.. రాష్ట్రంలో పారిశ్రామికంగా, సంక్షేమ పరంగా, వ్యవసాయ లాంటి అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని భట్టి విక్రమార్క చెప్పుకొచ్చారు. రూ. 38 వేల కోట్ల నిర్మించాల్సిన కాళేశ్వరం ప్రాజెక్టు లక్ష కోట్లకు పెంచి.. అందిన కాడికి దోచుకున్నారు.. ఆ ప్రాజెక్టు ఇప్పుడు పనికి రాకుండా పోయింది అని భట్టి పేర్కొన్నారు. సమస్యలు ఉన్నవారు రాజధాని వరకు రాలేరని, ప్రజల సమస్యలను స్థానికంగా పరిష్కరించే వాళ్లు ఉండటం గొప్ప విషయమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే కరెంటు ఉండదని గత పాలకులు దుష్ప్రచారం చేశారు. ఈ ఏడాది మార్చిలో గరిష్ఠంగా 17,162 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ ఏర్పడింది. ఎంత డిమాండ్ ఉన్నప్పటికీ అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేశాం అన్నారు. నిరంతరాయ విద్యుత్ సరఫరాకు కృషి చేసిన అధికారులు, సిబ్బందికి ధన్యవాదాలు. 29 లక్షల పంపుసెట్లకు ఉచిత విద్యుత్ అందిస్తున్నాం.సాగుకు ఉచిత విద్యుత్ కోసం రూ.11,500 కోట్లు కేటాయించాం. పేదల ఇళ్లకు గృహజ్యోతి కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. గృహజ్యోతి, ప్రభుత్వ విద్యాసంస్థలకు ఉచిత విద్యుత్ కోసం ఏటా రూ.13వేల కోట్లకు పైగా ఖర్చు చేస్తున్నాం. 1 కోటి 49లక్షల 35వేల మంది రైతుల ఖాతాల్లో రైతు భరోసా వేస్తున్నాం'అని భట్టి తెలిపారు. భూపాలపల్లిలో పలు అభివృద్ధి కార్యాక్రమాల్లో మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ.. జిల్లాలోని గోరికొత్త పల్లి మండలం చెన్నాపూర్ లో కోటి 40 లక్షలతో సబ్ స్టేషన్ ప్రారంభం చేసుకున్నామన్నారు. విద్యుత్ కు అంతరాయం కలగకుండా రూ.8 కోట్ల వ్యయంతో 33/11 కేవీతో మంజూరు నగర్, ధర్మారావు పేట, నవాబుపేటలలో విద్యుత్ ఉప కేంద్రాల నిర్మాణానికి శంకుస్థాపన చేసుకున్నామని వెల్లడించారు. అలాగే, దీర్ఘకాలికంగా సమస్య లేకుండా ప్రణాళికలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే కరెంట్ ఉండదన్నారు, అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అంతరాయం కలగకుండా 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తున్నాం.. 6 హామీలలో భాగంగా రాష్ట్రంలో 50 లక్షల మందికి 200 యూనిట్ల విద్యుత్ ఉచితంగా ఇస్తున్నామని తేల్చి చెప్పారు.

జిల్లాలో 47 వేల కుటుంబాలకు 200 యూనిట్ల విద్యుత్ ఇస్తున్నాం.. 46 వేల వ్యవసాయ కుటుంబాలకు విద్యుత్ కనెక్షన్లకు ఉచిత కరెంటు ఇస్తున్నామని మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు. ఇక, సౌర శక్తి ద్వారా సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు మహిళా సంఘాలకు ఇవ్వడానికి సీఎం, డిప్యూటీ సీఎంతో కలిసి ప్రణాళికలు రచిస్తున్నామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. పాఠశాలకు ఉచిత కరెంట్ ఇవ్వడానికి ప్రయత్నం చేస్తున్నాం.. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బంది ఉన్నప్పటికీ, 7 లక్షల కోట్ల అప్పు ఉన్న రాష్టాన్ని సంక్షేమ పథంలో తీసుకెళ్తున్నామన్నారు. బీఆర్ఎస్ వాళ్ళు ఉచిత బస్ ప్రయాణం ఎందుకు ఇస్తున్నారు అని విమర్శిస్తున్నారు.. ఎందుకు ఇస్తున్నామో మహిళలను అడగండి అని సూచించారు.

ఇక, గోదావరి నదీ జలాల కొరకు మేడిగడ్డ, సుందిల్ల, అన్నారం ప్రాజెక్టులను నిర్మించామని గొప్పలు చెప్పే వాళ్ళు ఈ ప్రాంతానికి ఒక చుక్క నీరు ఇవ్వకుండా తరలించుకెళ్లారని మండిపడ్డారు. గోదావరి నది జలాలకు సంబంధించి ఎగువన ఉన్న మహారాష్ట్ర, దిగువన ఉన్న ఆంధ్ర వాళ్ళు తెలంగాణ రాష్టానికి నీరు ఇచ్చిన తర్వాతే మీరు తీసుకెళ్లాలని పేర్కొన్నారు. ట్రిబ్యునల్ ముందు మా రాష్ట్రానికి నీరు ఇచ్చిన తర్వాతే పక్కా రాష్ట్రాలకు నీటిని తరలించాలని అప్పుడే చెప్పామని శ్రీధర్ బాబు చెప్పుకొచ్చారు. అలాగే, మా ప్రభుత్వం వచ్చిన తర్వాత సన్న బియ్యం ఇస్తామని చెప్పాం.. ఇస్తున్నామని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటాం.. కొంచం సమయం పట్టొచ్చు కానీ చేసి చూపిస్తాం.. ఇక, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడతాం.. అభివృద్ధి చేసి చూపిస్తామని వెల్లడించారు. కొత్త జిల్లాలో కొత్త మండలాలకు విద్యుత్ ఏఈ కార్యాలయాలు మంజూరు చేశారు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకి నా కృతజ్ఞతలు.. దీంతో పాటు ఇల్లు లేని నిరుపేదలకే ఇవ్వాలని కలెక్టర్ లకు చెప్పాం.. ఇందిరమ్మ ఇండ్లు ఎక్కువగా అవసరం ఉన్న కూడా కలెక్టర్ చూసి కేటాయిస్తుంది.. వచ్చే విడతలో తప్పకుండా ఇల్లు లేని పేదల అందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందజేస్తామని దుద్దిళ్ళ శ్రీధర్ బాబు చెప్పారు.

### బిఆర్ఎస్ ఫోన్ ట్యాపింగ్‌తోనే కాంగ్రెస్ ఓటమి

చేశారు. ఫోన్ ట్యాపింగ్ దుర్మార్గపు చర్య అని అన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వంలో కాంగ్రెస్ నాయకుల ఫోన్లు ట్యాపింగ్ జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన వందలాది మంది నాయకుల ఫోన్లను చట్టానికి వ్యతిరేకంగా ట్యాప్ చేశారని మండిపడ్డారు. రాజకీయ నేతల ఫోన్లు ట్యాపింగ్ చేయడం హేయమైన చర్య అని విమర్శించారు. ఆనాటి సీఎం, కేటీఆర్‌లు సిగ్గుతో తలవంచుకోవాలని వ్యాఖ్యలు చేశారు. ఏ రాజకీయ నేత, పార్టీ ఉండకూడదని.. తామే శాశ్వతంగా అధికారంలో ఉండాలనే దుర్బుద్ధితో ఫోన్ ట్యాపింగ్‌కు తెరలేపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ మూమెంట్స్ అన్ని కూడా ట్రాక్ చేశారని మండిపడ్డారు. 2022 నుంచి కాంగ్రెస్ నాయకుల ఫోన్ ట్యాపింగ్ జరిగిందన్నారు. 650 మంది కాంగ్రెస్ నాయకుల ఫోన్లు ట్యాపింగ్ జరిగిందని తెలిపారు. మ ఫోన్లను ట్యాప్ చేసి రాజకీయ లబ్ది పొందాలని చూశారని ఆరోపించారు. నిజాయితీ గల సిట్ అధికారులు ఈ వ్యవహారంపై దర్యాప్తు చేస్తున్నారన్నారు. భవిష్యత్‌లో మరే ప్రభుత్వం కూడా ఇలాంటి దుశ్చర్యకు పాల్పడకుండా ఉండాలంటే ఈ కేసులో నిందితులకు శిక్ష పడాల్సిందే అని డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ఎవ్వరినీ ఉపేక్షించవద్దన్నారు. విచారణను సజావుగా జరిపి ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడిన వారికి శిక్ష పడేలా చూడాలని ప్రభుత్వానికి వినతి చేశారు. దేశ చరిత్రలో ఇంత మంది ఫోన్లు ట్యాప్ చేయడం ఇదే ప్రథమమన్నారు.

హైకోర్టు, సుప్రీం కోర్టు ఈ కేసును తీవ్రంగా పరిగణించి నిందితులను శిక్షించాలని కోరారు. ఆనాటి నేతలు వారి అవసరాల కోసం రాజకీయ నాయకులు, జడ్జిలు, విలేకర్లలతో పాటు వారి హయాంలో పని చేసిన అధికారుల ఫోన్లను కూడా ట్యాప్ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం వారి అవసరాలకు అనుగుణంగా ఫోన్ ట్యాపింగ్‌ను వాడుకుందని ఆరోపించారు. 2023 ఎన్నికల్లో ఓడిపోతామని తెలిసి హార్డ్ డిస్క్‌లను ప్రభాకర్ రావు ధ్వంసం చేయించారన్నారు. ప్రభాకర్ రావు, అప్పటి చీఫ్ సెక్రటరీ కలిసి హార్డ్ డిస్క్‌లు ధ్వంసం చేశారని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు.


### ఆపరేషన్ కగార్ వెంటనే ఆపాలి

**హైదరాబాద్,జూన్ 17( వెలుతురు):**

ఆపరేషన్ కగార్‌కు నిరసనగా ఇందిరాపార్కు వద్ద అఖిల పక్షాలు మహాధర్నా చేపట్టాయి. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్‌ను ఎత్తివేయాలని పలువురు ఈ మహాధర్నాలో డిమాండ్ చేశారు. వెంటనే మావోయిస్టులతో శాంతి చర్చలు ప్రారంభించాలని కోరారు. ఈ ధర్నాలో ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్, తమ్మినేని వీరభద్రం, నారాయణమూర్తి, ప్రొఫెసర్ హరగోపాల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోదండరామ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య సూత్రాలకు విరుద్ధంగా కేంద్రం వ్యవహరిస్తోందని విమర్శించారు. ఆపరేషన్ కగార్‌లో ఎక్కువ మంది ఆదివాసీలే చనిపోతున్నారని తెలిపారు. ఆపరేషన్ కగార్‌ను నిలిపివేసి శాంతియుత చర్చలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఆపరేషన్ కగార్ తమ పార్టీ దృష్టిలో ఆపరేషన్ కార్పొరేట్ కబ్జా అని.. మానవత్వానికి ఇది ఒక మచ్చ అని భారాస నేత దాసోజు శ్రావణ్ విమర్శించారు. అణచివేయాల్సింది మావోయిస్టులను కాదు.. దోపిడీనని ఈ ధర్నాలో పాల్గొన్న సినీ నటుడు, దర్శకుడు ఆర్ నారాయణ మూర్తి అన్నారు. మావోయిస్టులను చంపడం కాదు.. జల్, జంగిల్, జమీన్ నినాదానికి పరిష్కారం చూపించాలని మాజీ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ నాగేశ్వరరావు కోరారు. ఆదివాసీ, పౌర సంఘాలతో భారత రాజ్యాంగం ఆధారంగా చర్చలు జరపాలన్నారు. శాంతి చర్చలు జరపకపోవడం వల్లే ఆదివాసీ ప్రాంతాల్లో అల్లకల్లోలం నెలకొందని చెప్పారు. 'మావోయిస్టులతో చర్చలు జరపాలని మేం అంటే.. మమ్మల్ని మావోయిస్టులు అంటున్నారు. మేం మావోయిస్టులు అయితే మైకులు ఎందుకు పట్టుకుంటాం.. తుపాకులు పట్టుకునే వాళ్లం'అని అన్నారు. ప్రజాస్వామ్యంలో ఏ సమస్యనైనా చర్చల ద్వారా పరిష్కారం చేసుకోవచ్చని రాజ్యాంగం చెబుతోందని కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి అన్నారు. నక్సలైట్లు చర్చలకు సిద్ధంగా ఉంటే.. ప్రభుత్వం చర్చలు జరపాలని కోరారు. రాజశేఖర్‌రెడ్డి హయాంలో మావోయిస్టులతో చర్చలు జరిపారని, మోదీ ప్రభుత్వం మాత్రం మావోయిస్టులు చర్చలకు సిద్ధంగా ఉన్నా చంపేస్తోందని విమర్శించారు. మావోయిస్టులను చంపడం తాత్కాలిక ఉపశమనమేనని శాశ్వత పరిష్కారం కాదన్నారు. శాంతిచర్చలు జరిపితే పరిష్కారం దొరుకుతుందని మోదీ, అమిత్‌షా గ్రహించాలని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగానికి లోబడి ఉందన్నారు. అడవుల్లోని ఖనిజ సంపదను అంబానీ, అదానీలకు దోచిపెట్టేందుకే అమిత్ షా .. నక్సలైట్ రహిత దేశంగా చేస్తామంటున్నారని నటుడు ఆర్ నారాయణ మూర్తి ఫైర్ అయ్యారు పాకిస్తాన్ తో చర్చలు జరిపిన కేంద్రం.. భరత మాత ముద్దు బిడ్డలైన మావోయిస్టులతో ఎందుకు చర్చలు జరపడం లేదని ప్రశ్నించారు. అన్యాయాన్ని అడిగిన వాడు నక్సలైట్.. అడగని వాడు ఆల్ రైట్ అనే ఉద్దేశంతో కేంద్రం వ్యవహరిస్తుందని విమర్శించారు.హైదరాబాద్ ధర్నా చౌక్ లో శాంతి చర్చల కమిటీ మహా ధర్నా జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన... అణిచివేయాల్సింది మావోయిస్టులను కాదు దోపిడీని అని అన్నారు. మావోయిస్టులను అంతం చేయడమే లక్ష్యమని అన్నారు ప్రొఫెసర్ కె. నాగేశ్వర్ . ఇది యుద్ధ సమయం కాదు.. చర్చలతోనే పరిష్కరించుకోవాలని మాస్కో సైప్రస్ లో అన్న మోదీ మావోయిస్టులతో ఎందుకు చర్చలు జరపరని ప్రశ్నించారు. మావోలతో చర్చలు జరపకున్నా సరే... ఆదివాసీ సంఘాలతో చర్చలు జరపాలని సూచించారు. భారత రాజ్యాంగం ఆధారంగా చర్చలు జరపండి. దేశంలోని సహజ వనరులను ప్రజల అభివృద్ధి కోసమే వాడాలని రాజ్యాంగంలో తెలిపిందన్నారు. చర్చలు జరిపితే ఆదివాసీ ప్రాంతాల్లో అల్లకల్లోలం ఆగుతుందన్నారు. చర్చలు జరగకుంటే మావోయిస్టులకు ఇబ్బంది లేదు... ప్రభుత్వానికి ఇబ్బంది లేదు. కానీ ఆదివాసీ బిడ్డలకు కష్టం వస్తుంది.. వారి హక్కుల భంగం కలుగుతుందని హెచ్చరించారు. మావోయిస్టులైన భారత పౌరులను చంపుతున్న మోదీ,అమిత్ షా... వీళ్లేం హిందువలని ప్రశ్నించారు. ఇదేనా రామ రాజ్యం అంటే? ఆపరేషన్ కగార్ ను తక్షణమే ఆపేసి శాంతి చర్చలు జరపాలని అన్నారు. కార్పొరేట్ సంస్థల కోసమే ఆదివాసీలపై కేంద్రం యుద్ధం చేస్తుందన్నారు ప్రొఫెసర్ హరగోపాల్. శాంతి చర్చలే అభివృద్ధికి మార్గం అవుతుందన్నారు. హై సందర్భంగా మాట్లాడిన ఆయన చర్చలతో మావోయిస్టుల సమస్యకు పరిష్కారమని అన్నారు. అడవిలోకి కేంద్రం ఎందుకు వెళ్తోంది. ఆపరేషన్ కగార్ ప్రైవేట్ సంస్థల కోసమే ఆపడం లేదని విమర్శించారు. చర్చలతోనే మావోయిస్టు సమస్య పరిష్కారమని హరగోపాల్ అన్నారు..

## సేవలరంగం అభివృద్ధితో ఆర్థిక సుస్థిరత

తలసరి ఆదాయం పెరిగిందని అధికారులు వెల్లడించారు. 2024-25కు జాతీయ స్థాయిలో సరాసరి తలసరి ఆదాయం 8.7 శాతంగా ఉంటే.. ఏపీ ఆదాయం 11.89 శాతం నమోదు చేసిందని అధికారులు సీఎం చంద్రబాబుకి వివరించారు. తలసరి ఆదాయం, జీఎస్డీపీ, రాష్ట్ర ఆదాయాలు ఎలా పెరుగుతాయనే అంశంపై అధికారులు అంచనాలు రూపొందించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. స్వర్ణ ఆంధ్ర విజన్ అ2047ని పకడ్బందీగా అమలు చేయడం కోసం సీఎం చంద్రబాబు చర్యలు తీసుకుంటున్నారు. నియోజకవర్గ విజన్ యాక్షన్ ఎ÷-లాన్ అమలు కోసం యంగ్ ప్రొఫెషనల్స్‌ను నియమించాలని సీఎం నిర్ణయించారు. 48 నెలల పాటు పనిచేయడానికి ప్రతి నియోజకవర్గానికి ఒక్కొక్కరి చొప్పున యంగ్ ప్రొఫెషనల్స్‌ని నియమించాలని అధికారులకు సూచించారు. ఏపీవ్యాప్తంగా 175 మంది యంగ్ ప్రొఫెషనల్స్ నియామకానికి అనుమతిస్తూ సీఎం చంద్రబాబు ఆదేశాలిచ్చారు. అలాగే.. సర్క్యులర్ ఎకనామి సమీక్షలో సీఎం చంద్రబాబు అధికారులతో చర్చించారు. ఏపీలో ఇకపై ఎ÷-లాస్టిక్ రహిత నగరాలు ఉండాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ ఏడాది అక్టోబర్ 2వ తేదీ లోగా ఏపీలోని విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి, రాజమండ్రి, 4 ప్రధాన నగరాలతో పాటు మరో 17 కార్పొరేషన్లలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ని పూర్తిగా అరికట్టాలని అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. ఈ నగరాల్లో క్లాత్ బ్యాగ్స్ వినియోగం పెంచాలని సూచించారు. అలాగే 87 పట్టణ ప్రాంతాల్లో 157 రెడ్యూస్-రీయూజ్-రీసైకిల్ సెంటర్లు ఏర్పాటు చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు.



## బాబు సొంత నియోజకవర్గంలోనే సైకోల అరాచకం

ఆత్మగౌరవం ఇదేనా?. సాక్షాత్తూ మీరు ప్రాతినిథ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గం నారాయణపురం గ్రామంలో ఒక మహిళను చెట్టుకు కట్టేసి, హింసిస్తున్న ఘటన, మీ దుర్మార్గపు పరిపాలన ఫలితమే. తిమ్మరాయప్ప అనే కూలీ అప్పు చెల్లించలేదనే కారణంతో అతని భార్య శిరీషను మీ పార్టీ కార్యకర్త చెట్టుకు కట్టేసి, హింసించాడు. ఆమె బిడ్డలు రోదిస్తున్నా సరే కనికరం చూపలేదు, విడిచిపెట్టలేదు. చంద్రబాబు.., మీ హయాంలో జరిగిన అనేక క్రూరమైన ఘటనల్లో ఇదొకటి. పొలిటికల్ గవర్నెన్స్, రెడ్‌బుక్ పేరిట మీరు నెలకొల్పిన దుష్ట సంప్రదాయం లో భాగంగా మీరు, మీ పార్టీ నాయకులు రాష్ట్రవ్యాప్తంగా చెలరేగిపోయి చేస్తున్న దుర్మార్గాలకు మహిళలు, యువతులు, బాలికలు ఇలా ఎందరో బలైపోతున్నారు. ఈ ఘటనతోపాటు, ఏడాదికాలంలో రాష్ట్రవ్యాప్తంగా మహిళలపై జరిగిన అన్యాయాలు, అఘాయిత్యాలను సీరియస్‌గా తీసుకోవాలని, చట్టప్రకారం కఠిన చర్యలు చేపట్టాలి' అని వైఎస్ జగన్ డిమాండ్ చేశారు.

https://epaper.velthuru.com

జనరల్ వార్తలు

వెలుతురు



కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ అశ్విని తానాజీ వాకడే హైదరాబాద్ లోని మినిస్టర్ క్వార్టర్స్ లో మంత్రి పొన్నం ప్రభాకర్ గారిని మర్యాద పూర్వకంగా కలిశారు.

**హైదరాబాద్ వెలుతురు జూన్ 17:**

# ఇరాన్‌పై ఇజ్రాయిల్ దాడులు ఉధృతం

## - ఇరాన్ టాప్ కమాండర్ అలీ షాద్మానీ హతం

**టెహ్రాన్,జూన్ 17( వెలుతురు):** ఇరాన్–ఇజ్రాయెల్ మధ్య పరిస్థితులు మరింత ఉధృతంగా మారాయి. మంగళవారం తెల్లవారుజాము నుంచి ఇజ్రాయెల్ భీకర దాడులు చేస్తోంది. తాజా దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీకి అత్యంత సన్నిహితుడు.. ఇరాన్ టాప్ కమాండర్ అలీ షాద్మానీ ప్రాణాలు వదిలారు. షాద్మానీ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ , ఇరానియన్



సాయుధ దళాలు రెండింటికీ నాయకత్వం వహించాడని ఇజ్రాయెల్ సైన్యం తెలిపింది. మంగళవారం రాత్రి ఇజ్రాయెల్ సైన్యం జరిపిన దాడిలో షాద్మానీ చనిపోయినట్లుగా ఐడీఎఫ్ తెలిపింది. ఇతడు ఖమేనీకి అత్యంత సన్నిహితుడిగా పేర్కొంది. ఇక షాద్మానీ మరణవార్తపై ఇంకా ఇరాన్ స్పందించలేదు. దీనిపై మరింత సమాచారం అందాల్సి ఉంది. తాజా పరిణామాలు ఇరు దేశాల మధ్య తీవ్ర ఉద్రిక్తలు పుట్టిస్తున్నాయి. ఏ క్షణంలో ఏం జరుగుతుందో అర్థం కాని పరిస్థితి నెలకొంది. ఇక కెనడాలో జీ 7 సదస్సులో ఉన్న ట్రంప్ హుటాహుటిన అమెరికాకు వెళ్లిపోయారు. తక్షణమే భద్రతా మండలి సమావేశం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. దీంతో ఏదో జరగబోతుందన్న సంకేతాలు వెలువడుతున్నాయి. ఇక జీ 7 దేశాలు.. ఇరు పక్షాలు కాల్పుల విరమణకు అంగీకరించాలని విజ్ఞప్తి చేశాయి.

# తానెప్పుడూ పార్టీ ఐక్యత కోసమే పనిచేశా

- తెలంగాణలో అధికారం దక్కాలన్నదే ఆకాంక్ష
- కిషన్ రెడ్డి వ్యాఖ్యలపై రాజాసింగ్ ప్రకటన



**హైదరాబాద్,జూన్ 17( వెలుతురు):** పార్టీలోని ప్రతి ఒక్కరూ బాగుపడాలి, తెలంగాణలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావాలనేది తన లక్ష్యమని ఎమ్మెల్యే రాజాసింగ్ పునరుద్ఘాటించారు. తానెప్పుడూ వ్యక్తిగత లబ్ది లేదా పదవుల కోసం పని చేయలేదని స్పష్టం చేశారు. తన కృషి ఎప్పుడూ పార్టీని బలోపేతం చేయడం, పార్టీ ఆదర్శాలను అంకితభావంతో పనిచేయడంపైనే తాను దృష్టి పెట్టానని అన్నారు. కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి తనపై చేసిన వ్యాఖ్యలపై బీజేపీ గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ స్పందించారు. పార్టీలో అందరికీ తగిన గౌరవాన్ని ఇస్తూ, ఈ విషయంపై తాను నేరుగా స్పందించాలనుకుంటున్నానని తెలిపారు. తన ఉద్దేశ్యం ఎప్పుడూ సరళంగా, నిష్కల్మషంగా ఉంటుందని తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఓ ప్రకటనను రాజాసింగ్ విడుదల చేశారు. అయితే, తెలంగాణలోని అన్ని 119 నియోజకవర్గాల్లో ఎలా విజయం సాధించదానికి బదులుగా, తనను మాత్రమే లక్ష్యంగా చేసుకొని, తనను విడదీసి, అడ్డంకులు సృష్టిస్తున్నారని.. అయినప్పటికీ తాను పార్టీకి అంకితమైన, నిస్వార్థ సేవ చేశానని రాజాసింగ్ చెప్పారు. పార్టీ కార్యకర్తను ఇబ్బంది పెడితే ఏం లాభమని రాజాసింగ్ ప్రశ్నించారు. తాను ఎప్పుడూ పార్టీకి అనుకూలంగా నిలబడ్డానని గుర్తుచేశారు. ఈ రోజు తాను తన కోసం కాకుండా, పార్టీ ఐక్యత, అదే ఉద్దేశ్యంతో పనిచేస్తున్న లక్షలాది కార్యకర్తల మనోబలాన్ని కాపాడుకోవటం కోసం మాట్లాడుతున్నానని స్పష్టం చేశారు. కిషన్‌రెడ్డి తమకు కొంత సమయం కేటాయించాలని కోరారు. తాను, పార్టీ సహచరులు మీతో వ్యక్తిగతంగా కలిసి, తమ సమస్యలను మీ దృష్టికి తీసుకువస్తామని చెప్పారు. కిషన్‌రెడ్డి ఎక్కడైనా, ఎప్పుడైనా సమావేశం నిర్ణయిస్తే తాము రావడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. తాము పార్టీని విభజించడానికి కాదని, ఐక్యతను తీసుకురావడానికి కృషి చేస్తామని అన్నారు. పార్టీ నిజమైన లక్ష్యాన్ని మనం మరచిపోకూడదని చెప్పారు. తెలంగాణకు బీజేపీ ప్రభుత్వం అవసరమని అన్నారు. వ్యక్తిగత విభేదాలను విడిచిపెట్టి, ఐక్యంగా పని చేద్దామని రాజాసింగ్ కోరారు.

# విమాన ప్రమాదంతో విద్యార్థుల ఉక్కిరిబిక్కిరి

- మూడో అంతస్థు నుంచి దూకిన వీడియో వైరల్

**అహ్మదాబాద్,జూన్ 17( వెలుతురు):** జూన్ 12వ తేదీన అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాద ఘటన దేశవ్యాప్తంగా విషాదాన్ని నింపింది. ఒక వ్యక్తి మినహా ఈ ప్రమాదంలో విమానంలో ఉన్న అందరూ ప్రాణాలు కోల్పోయారు. అయితే విమానం బిజె మెడికల్ కాలేజీ హాస్టల్ భవనాన్ని ఢీకొట్టిన విషయం తెలిసిందే. అయితే ఈ ప్రమాదం నుంచి తప్పించుకునేందుకు కొందరు విద్యార్థులు బాల్కనీల నుంచి బయటకు దూకుతున్న వీడియో ప్రస్తుతం సోషల్‌మీడియాలో వైరల్ అవుతోంది. బిజె మెడికల్ కాలేజీ భవనాన్ని విమానం ఢీకొన్న వెంటనే భారీగా శబ్దం వచ్చింది. దీంతో భయపడిపోయిన విద్యార్థులు మూడో అంతస్తు బాల్కనీకి బెడ్‌షీట్లను కట్టి.. తమ ప్రాణాలు కాపాడుకునేందుకు కిందకు దూకేశారు. అక్కడ ఉన్న స్థానికులు ఆ దృశ్యాలను వీడియో తీశారు. ఒకవైపు ప్రాణాలు కాపాడుకోవాలనే ఉద్దేశ్యంతో.. ప్రాణాలకు తెగించి విద్యార్థులు ఈ సాహసం చేశారని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు.

# హైదరాబాద్ నుంచి నేరుగా ఇథియోపియా సర్వీస్

**హైదరాబాద్,జూన్ 17( వెలుతురు):** హైదరాబాద్ నుంచి ఆఫ్రికాకు నేరుగా మొట్టమొదటిసారి విమాన సర్వీసు ప్రారంభమైంది. శంషాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు నుంచి ఇథియోపియా రాజధాని అడిస్ అబాబాకు నాన్-స్టాప్ సేవలను ప్రారంభించింది. దీంతో హైదరాబాద్ గ్లోబల్ కనెక్టివిటీ మరింత బలపడింది. ఈ సేవలను ఇథియోపియన్ ఎయిర్‌లైన్స్ సంస్థ నిర్వహిస్తోంది. అడిస్ అబాబా నుంచి హైదరాబాద్‌కు సోమ, బుధ, శుక్రవారాల్లో.. హైదరాబాద్ నుంచి అడిస్ అబాబాకు మంగళ, గురు, శనివారాల్లో సర్వీసులు నడపనున్నారు. ఈ విమాన సర్వీసుతో అడిస్ ఇథియోపియాతో భారత వ్యాపార, పర్యాటక ప్రయాణికులకు మరింత అనుకూలత లభించనుంది. మరోవైపు భారత్‌లో వైద్యం చేయించుకునేందుకు ఆఫ్రికాలోని ఇథియోపియా, నైజీరియా, టాంజానియా, ఉగాండా, రువాండా, జాంబియా, కేమరూన్, కెన్యా దేశాల నుంచి అనేక మంది రోగులు వస్తుంటారు. అలాంటి వారికి ఈ విమాన సర్వీసు ఉపయుక్తంగా ఉండనుంది.

# యోగా శరీరాన్ని, మనస్సును, శ్వాసను ఆలోచనలను ఏకం చేస్తుంది

## - శ్రీ ఓం ప్రకాశ్ స్వర్ణ

- యోగా సంగం కార్యక్రమాన్ని నిర్వహించిన పీఐబీ, సీబీసీ కార్యాలయం
- మహిళల ఆరోగ్యంపై యోగా ప్రభావం' అనే అంశంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం 'వార్త' నిర్వహణ





**హైదరాబాద్ పిఐబి వెలుతురు 17 జూన్ 2025:** యోగా అనేది భారతీయ ప్రాచీన సంప్రదాయాన్ని



ప్రతిబింబించే గొప్ప ఆధ్యాత్మిక పరిచయం అని, ఇది శరీరాన్ని,మనస్సును,శ్వాసను, ఆలోచనలను ఒకే దారిలో ఉంచేలా చేస్తుందని ప్రముఖ యోగా గురువు శ్రీ ఓం ప్రకాశ్ స్వర్ణ అన్నారు. కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని పత్రికా సమాచార కార్యాలయం, సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ కార్యాలయాలు 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం రోజున యోగా అవగాహన కార్యక్రమం 'యోగా సంగం' నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కవాడిగూడ లోని కేంద్ర ప్రభుత్వ కార్యాలయ సముదాయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. యోగా అనేది కేవలం వ్యాయామంగా కాకుండా, సంపూర్ణ జీవన విధానంగా పనిచేస్తుందని ఆయన స్పష్టంగా వివరించారు.యోగా అనేది కేవలం శారీరక సాధనమే కాకుండా, మానసిక ప్రశాంతతను కూడా అందిస్తుంది. యోగాను రోజువారీ జీవనశైలిలో భాగంగా చేస్తే శారీరక ఆరోగ్యం మెరుగవుతుంది. యోగా



అనేది మనకు ఆరోగ్యాన్ని, మానసిక ప్రశాంతతను కలిగించే సమగ్ర సాధన పద్ధతి. యోగా ద్వారా సంపూర్ణ ఆరోగ్యకర జీవన శైలిని అలవరుచుకోవటం, మానసిక ప్రశాంతత, శారీరక దారుఢ్యాన్ని పెంపొందించుకోవటం వంటి అంశాలపై కేంద్ర ప్రభుత్వ కార్యాలయ సముదాయంలోని అధికారులు, ఉద్యోగులకు అవగాహన కల్పించినట్లు పిఐబి , సిబిసి అదనపు డైరెక్టర్ జనరల్ శ్రీమతి శృతి పాటిల్ తెలిపారు. మహిళా జర్నలిస్టులు, ఉద్యోగుల కోసం 'హార్మోన్ల నుండి వైద్యం వరకు: మహిళల ఆరోగ్యంపై యోగా ప్రభావం' అనే అంశంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం 'వార్త' నిర్వహించారు. శారీరక, మానసిక శ్రేయస్సుపై దృష్టి సారించిన ఈ సమావేశానికి దాదాపు 50 మంది జర్నలిస్టులు, మహిళా ఉద్యోగులు



హాజరయ్యారు. పిఐబి హైదరాబాద్ అదనపు డైరెక్టర్ జనరల్ శ్రీమతి శృతి పాటిల్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారికి స్వాగతం పలుకుతూ, యోగా వంటి సంపూర్ణ ఆరోగ్య అభ్యాసాల ప్రాముఖ్యతను తెలిపారు. నేచర్ క్యూర్ ఆసుపత్రికి చెందిన వైద్యురాలు డా.వైష్ణవి మహిళల ఆరోగ్య సమస్యలకు సంబంధించి ప్రాణాయామం, ఆసనాలు సహా యోగా పద్ధతులను ప్రదర్శించారు. నాడి శోధన, అనులోమ్ విలోమ్ వంటి శ్వాస పద్ధతుల ద్వారా ఒత్తిడి నుంచి ఏ విధంగా ఉపశమనం కలిగుతుందో వివరంగా తెలిపారు.

# " ఇష్టంతో చదవాలి - అభివృద్ధి సాధించాలి"

## బి డాక్టర్ బండి సాయన్న గౌడ్, రాష్ట్ర అధ్యక్షులు, గోపా.

**కామారెడ్డి జిల్లా వెలుతురు జూన్ 17:** జూన్ 15, 2025 రోజున 10వ తరగతి, ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం లో ప్రతిభ కనబర్చిన విద్యార్థిని విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం నిజామాబాద్ పట్టణంలోని అంబేద్కర్ భవనంలో గౌడ్ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ ( గోపా ) ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర గోపా అధ్యక్షులు డాక్టర్ బండి సాయన్న గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థినీ-విద్యార్థులనుద్దేశించి ప్రసంగిస్తూ విద్యార్థినీ విద్యార్థులు, ఉన్నత లక్ష్యాలను ఏర్పర్చుకుని బాగా చదువుకుని ఆ లక్ష్యాలను సాధించాలని సూచించారు . కృషి చేస్తూ చదువుకుని మీ లక్ష్యాలను సాధించుకుని ఉన్నతమైన స్థాయికి చేరుకోవాలని తెలిపారు. విద్య యొక్క గొప్పతనాన్ని వివరిస్తూ విద్య మానవుల్ని జ్ఞానం, సంస్కారం పెంచడమే కాకుండా, మానవుల్ని మహోన్నతమైన స్థాయికి






చేరుకోవడానికి అన్ని విధాలుగా సహకరిస్తుంది. మానవుల్ని పరిపూర్ణవంతున్ని చేసేది ఒక విద్య మాత్రమే అని ప్రతీ ఒక్కరూ మనస్సులో పెట్టుకుని ముందుకు వెళ్లాలని సూచించారు. గౌడ్ హాస్టల్ అధ్యక్షులు మోతె చక్రవర్తి గౌడ్ మాట్లాడుతూ విద్య యొక్క గొప్పతనాన్ని ఒక వైపు వివరిస్తూ ఎవరైనా మన గౌడ విద్యార్థినీ విద్యార్థులు ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతూ విద్యకు దూరం కావాల్సిన పరిస్థితిని ఎదుర్కొన్నే వారు ఎవరైనా మీలో ఏ ఒక్కరికి తెలిసినా అలాంటి వారి వివరాలు మాకు తెలియచేసినట్లా మన గోపా ద్వారా అలాంటి వారికి వారు చదువుకునేంతవరకు పూర్తి భోజనం, హాస్టల్ వసతి తో పాటు వారు ఎంత వరకు చదువుకుంటే అంతవరకు వారి చదువుకుకు బాధ్యతలు మేము స్వీకరిస్తామని పేద విద్యార్థులకు మనోధైర్యం కల్పించడం జరిగినది. రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఎస్ ఎస్ ఆర్ కళాశాల అధినేత డాక్టర్ ఎం. మారయ్య గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో చదువుకోవాలని ముందుకు వెళ్లినచో అసాధ్యాలను సైతం లెక్కచేయకుండా గమ్యం చేరగలరని ధైర్యం కలిగిస్తూనే, ఇంతవరకు మా విద్యా సంస్థల ద్వారా ఎంతోమంది విద్యార్థులకు ఎన్నో విధాలుగా సహాయ సహకారాలు అందిస్తూ వస్తున్నాము, ఇక ముందు కూడా మా సంస్థల ద్వారా పేద విద్యార్థులకు అన్ని విధాలుగా సహకరిస్తామని హామీని ఇస్తూ విద్యార్థులకు నూతనోత్సాహం కలిగించారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా జిల్లా గోపా అధ్యక్షులు వెంకటేష్ గౌడ్ వ్యవహరించారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రధానకార్యదర్శి జీ.వి శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు ముద్దగౌని రామ్ మోహన్ గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ కళ్యాణ్ చక్రవర్తి గౌడ్, నంది పేట గౌడ యువజన సంఘం నాయకులు పీపుల్ గౌడ్, ప్రముఖ న్యాయవాది జగన్మోహన్ గౌడ్, ప్రముఖ జర్నలిస్ట్ కిషోర్ గౌడ్ పాల్గొన్నారు.

# గత ప్రభుత్వ హయాంలో ఫోన్ల ట్యాప్

- మా ఫోన్ ట్యాప్ జరిగిందనే అనుమానం
- కెసిఆర్, కెటిఆర్‌లు సిగ్గుతో తలదించుకోవాలి
- టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్

**హైదరాబాద్,జూన్ 17( వెలుతురు):** గత ప్రభుత్వం తమ ఫోన్‌లను ట్యాప్ చేసినట్లు అనుమానం రావడంతోనే సిఎస్‌కు ఫిర్యాదు చేసినట్లు టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణకు ఆయన హాజరయ్యారు. ఈ కేసులో సాక్షిగా ఆయన తన వాంగ్మూలం ఇచ్చారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. 'టెలిగ్రాఫ్ చట్టానికి తూట్లు పొడుస్తూ మా ఫోన్లను ట్యాప్ చేశారు. రాజకీయ నాయకుల ఫోన్లు ట్యాప్ చేయడం హేయమైన చర్య. ఈ చర్యకు పాల్పడిన కేసీఆర్, కేటీఆర్ సిగ్గుతో తలవంచుకోవాలి. రాజకీయాల్లో భారాస నేతలే ఉండాలనే దురుద్దేశంతో మా ఫోన్లు ట్యాప్ చేశారు. గతంలో కాంగ్రెస్ ఓడిపోవడానికి ఫోన్ల ట్యాపింగ్ కారణమని తెలుస్తోంది. రేవంత్ రెడ్డితో పాటు నా ఫోన్ కూడా ట్యాప్ చేసి మా కదలికలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. ఇదే ఫిర్యాదును గతంలోనూ చేశాను. ఇవాళ వాస్తవాలు బయటకు వచ్చాయి. చట్టానికి వ్యతిరేకంగా అనేకమంది ఫోన్లను ట్యాప్ చేశారు. 2022 నుంచి సీనియర్ కాంగ్రెస్ నాయకుల ఫోన్లు ట్యాపింగ్‌లో ఉన్నాయి. సిట్ దర్యాప్తులో 650 మంది కాంగ్రెస్ నాయకుల పేర్లు జాబితాలో ఉన్నాయని తెలిసిందన్నారు. 'కుంభం అనిల్ కుమార్ యాదవ్, గాలి అనిల్‌తోపాటు అనేకమంది ఫోన్లు ట్యాప్ అయినట్టు బయటికి వచ్చింది. ఇవన్నీ చూస్తుంటే, నాడు ఏ రకంగా అధికారాన్ని దుర్వినియోగం చేసి దుశ్చర్యకు పాల్పడ్డారో అర్థమవుతోంది. ప్రజాస్వామ్యంలో నిక్కచ్చిగా పనిచేయాల్సిన అధికారులు.. రాజకీయ నాయకులకు తలొగ్గి అడుగులకు మడుగులొత్తారు. ప్రైవేట్ అనేది మా ప్రాథమిక హక్కు. దానిని కాలరాశారు. పదవీ విరమణ చేసిన ప్రభాకర్‌రావును దేశ చరిత్రలో ఎక్కడా లేనివిధంగా ఇంటెలిజెన్స్ చీఫ్‌గా పెట్టారు. సక్రమలైట్లకు సానుభూతిపరులుగా ఉన్నారని మమ్మల్ని ట్యాప్ చేయడం సిగ్గుచేటు. కేటీఆర్ సిగ్గుతో తల దించుకోవాలి' 'అనాడు మా ఫోన్లు ట్యాప్ చేసి రాజకీయ లబ్ది పొందేందుకు ప్రయత్నం చేశారు. దానికి మీరు శిక్షార్హులు. భవిష్యత్తులో ఏ ప్రభుత్వం కూడా ఇలాంటి దుశ్చర్యకు పాల్పడకుండా ఉండాలంటే వీరికి శిక్ష పడాల్సిందే. ఇలాంటి దిగజారుడు పనికి ఒడిగట్టిన ఐపిఎస్, ఐపీఎస్ అధికారులకు కూడా శిక్ష పడాలి. సజావుగా విచారణ జరిపి... రాజకీయ నాయకులైనా, అధికారులైనా... బాధ్యులను కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నా' అని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు.ఫోన్ ట్యాపింగ్ కేసులో (ఖరీనిః +ఉజాలిహిన అజేఐ) సిట్ అధికారులు దర్యాప్తును వేగవంతం చేశారు. ఈ కేసులో బాధితుల నుంచి స్టేట్‌మెంట్‌ను రికార్డు చేసే ప్రక్రియను సిట్ మొదలుపెట్టింది. ఇప్పటికే కొంతమంది బాధితుల స్టేట్‌మెంట్‌ను రికార్డు చేసిన సిట్.. తాజాగా ఈ కేసులో సాక్షిగా టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ వాంగ్మూలాన్ని రికార్డు చేయాలని నిర్ణయించింది.. ఆయనకు సమాచారం అందించారు. ఇందులో భాగంగా మంగళవారం జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్‌కు మహేష్ కుమార్ చేరుకున్నారు. దీంతో జూబ్లీహిల్స్ పీఎస్ ముందు కాంగ్రెస్ కార్యకర్తల హడావిడి నెలకొంది. సిట్ కార్యాలయానికి పెద్దఎత్తున కాంగ్రెస్ కార్యకర్తలు చేరుకున్నారు. పోలీస్‌స్టేషన్‌లోకి వెళ్లేందుకు యత్నించిన కార్యకర్తలను పోలీసులు అడ్డుకుని బయటకు పంపించి వేశారు. ఈ క్రమంలో పోలీసులకు, కార్యకర్తలకు మధ్య స్వల్ప తోపులాట చోటు చేసుకుంది. కాగా.. ప్రస్తుతం టీపీసీసీ చీఫ్‌గా వ్యవహరిస్తున్న మహేష్ కుమార్.. గత ఎన్నికల సమయంలో కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్నారు. ఆ సమయంలో తన ఫోన్‌ను ట్యాప్ చేశారంటూ పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఇదే అంశంపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మరోవైపు ప్రణీత్ రావును అరెస్ట్ చేసి ఆయనకు సంబంధించి ఫోన్లను రికవరీ చేసిన సమయంలో అందులోని డేటాను విశ్లేషించగా.. మహేష్ కుమార్ గౌడ్‌కు చెందిన అంశాలు బయటపడ్డాయి. దీంతో ఆయన ఫోన్ ట్యాప్ అయినట్లు సిట్ అధికారులు గుర్తించారు. ఈ క్రమంలో మహేష్ కుమార్‌ను బాధితుడిగా భావించి ఆయన వాంగ్మూలాన్ని రికార్డు చేయాలని నిర్ణయించారు.

వెలుతురు ఎడిటోరియల్
https://epaper.velthuru.com

# సంపాదకీయం..

## అప్పులు...కేసులు... దబాయింపులు !

ఉమ్మడి ఎపి రాష్ట్రాన్ని విడదీసిన తరవాత రెండు తెలుగు రాష్ట్రాల ఏర్పాటు లక్ష్యం నెరవేరిందా అంటే లేదనే చెప్పాలి. ఉమ్మడి ఎపికన్నా దారుణ పరిస్థితులు నెలకొన్నాయి. రాష్ట్రం ఏర్పడ్డదే తమ అధికారం కోసం అన్నరీతిలో తెలంగాణలో దాదాపు పదేళ్ల పాటు టిఆర్‌ఎస్ లేదా బిఆర్‌ఎస్ రాజ్యమేలింది. ఐదేళ్లపాటు జగన్ కూడా ఎపిని సర్వనాశనం చేసి, అన్నింటా అవినీతిని జొప్పించారు. ఇలా దోపిడీ రాజ్యం నడిచింది. తెలుగు రాష్ట్రాల్లో దోపిడీని ప్రజలు పట్టించుకోకుండా పందేరాలకోసం పడిగాపులు కాస్తున్నారు. ఇక తెలంగాణలో అయితే ధనిక రాష్ట్రమంటూ అప్పులకుప్పను చేసింది. పథకాల పేరుతో డబ్బులు పందేరం చేసింది. కాళేశ్వరం పేరుతో లక్షకోట్లు గోదాట్లో పోసారు. ఇది పనికిరాని ప్రాజెక్ట్ అంటూ తాజాగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కూడా వ్యాఖ్యానించారు. ఇది వయబుల్ కాదని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ రాష్ట్రానికి ఉపయోగం కన్నా నష్టం ఎక్కువగా కలిగించిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అభిప్రాయపడ్డారు. దీనిపై నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఈ మేరకు నివేదిక ఇచ్చిందని వెల్లడించారు. ఈ ప్రాజెక్ట్ ఫీజిబిలిటీ లేనిదిగా బీజేపీ గతంలోనే చెప్పిందని, ఇప్పుడు కూడా సీబీఐ విచారణ కోరుతున్నామని తెలిపారు. గత బిఆర్‌ఎస్ పదేళ్ల కాలాన్ని పరిశీలిస్తే అనేక అక్రమాలు చోటుచేసుకున్నాయి. కాళేశ్వరం, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, గొర్రెల పంపెంకం,చేపల పెంకం, రైతుబంధు, ఈ కార్ రేసు వంటివన్నీ అవినీతికి ఆలవాలంగా ఉన్నాయి. ఇందులో పెట్టిన డబ్బులన్నీ స్వార్థానికి వాడుకున్నారు. కోట్లల్లో అవినీతి జరిగింది. దీనిపై విచారణ కూడా సీరియస్‌గా సాగడం లేదు. ఏడాదిన్నరయినా ఫోన్ ట్యాపింగ్ సహా ఏ కూసూ తేలడం లేదు. ఇవన్నీ మరచిపోయి కెటిఆర్ సవాళ్లు విసురుతున్నారు. హరీష్ రావు విమర్శలు చేస్తున్నారు. కవిత ఒంటికాలు మీద లేస్తున్నారు. మా నాయనకు నోటీసులు ఇస్తారా అని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తాము తప్ప ఇతరులు పాలనకు పనికిరారన్న రీతిలో వ్యాఖ్యలు చేస్తున్నారు. నిజానికి కేసులు పెడితే ధైర్యంగా ఎదుర్కోవాలి. నిజాయితీ నిరూపించుకోవాలి. కానీ నిగగ్గదీస్తున్నారు. ఫార్ములా ఈ కార్ రేస్ వ్యవహారానికి సంబంధించి బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ సవాళ్లు విసరుతూ చట్టాన్ని అపహాస్యం చేస్తున్నారు. దమ్ముంటే లై డిటెక్టర్ పరీక్షలకు రావాలని సవాల్ చేస్తున్నారు. సిఎం రేవంత్‌ను లై డిటెక్టర్ పరీక్షకు రావాలని సవాల్ చేయడం ఆయన అసహనాన్ని తెలియచేస్తోంది. కుంభకోణం లేదు..లంబకోసం లేదు..లొట్టపీసు కేసు అంటూ అహంకారాన్ని ప్రదర్శిస్తున్నారు. పదేళ్లపాటు దర్జాగా పాలన సాగించి, దగా చేసిన నేతలు ఇవాళ సవాళ్లు విసరుతున్నారు. సవాళ్లు విసిరితే ఇక చట్టాలు ఎందుకు..? కోర్టులు ఎందుకో చెప్పాలి. ఫార్ములా కార్ రేసులో తప్పు చేయలేదని అంటున్నారు. తప్పు చేయకపోతే...నేరుగా 55 కోట్లు ఎందుకు తరలించారన్నదానికి సమాధానం చెప్పాలి. నీ ఇష్టం వచ్చినట్లుగా డబ్బులు విడుదల చేసే అధికారం ఎవరిచ్చారన్నది చెప్పాలి. విచారణకు హాజరు కావడానికి మందీ మార్బలాన్ని వెనకేసుకుని రావడం ఎక్కడి ప్రజాస్వామ్యమో చెప్పాలి. కెటిఆర్ విచారణకు వెళుతున్నారా లేక ..ఏదైనా విజయయాత్రకు వెళుతున్నారా చెప్పాలి. చేసిన తప్పులకు ప్రజాకోర్టులో ప్రజలు ఇప్పటికే శిక్షించారు. కెటిఆర్ విచారణకు వస్తుంటే దాదాపు 200 మంది పోలీసులు అక్కడ మోహరించాల్సి వచ్చింది. అటు, ఈడీ కార్యాలయం వద్ద అధిక సంఖ్యలో బీఆర్‌ఎస్ కార్యకర్తలు చేరుకోగా పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో వారి మధ్య వాగ్వాదం జరిగి తోపులాట చోటు చేసుకుంది. దీంతో అక్కడి పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఫార్ములా ఈ రేస్‌లో వ్యవహారానికి సంబంధించి ఏసీబీ దర్యాప్తు చేస్తుండగా.. ఇందులో ఆర్బీఐ అనుమతి లేకుండా విదేశీ సంస్థకు నిదుల చెల్లింపుపై ఈడీ మరో కేసు నమోదు చేసింది. ఇదే కేసులో ఇప్పటికే అప్పటి పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్ కుమార్, హెచ్‌ఎండీఏ మాజీ చీఫ్ ఇంజినీర్ బీఎల్‌ఎన్ రెడ్డిలను ఈడీ విచారించింది. కాగా.. ఏసీబీ తనపై నమోదు చేసిన ఎఫ్‌ఐఆర్ ను కొట్టేయాలని కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను హైకోర్టు తిరస్కరించగా.. ఈ నిర్ణయాన్ని ఆయన సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. అయితే, ఈ పిటిషన్‌ను సైతం సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. ఇంత జరిగినా కెటిఆర్‌కు తాను చేసిన తప్పేంటో తెలియడం లేదని అనుకుంటే ఎలా. తప్పు చేయలేదని నటించినంత మాత్రాన తప్పులు ఒప్పులు కావు. హెచ్‌ఎండీఏ ఖాతా నుంచి విదేశీ సంస్థకు నిధుల బదిలీపై ఈడీ అధికారులు ఆరా తీస్తున్నారు. విదేశీ సంస్థకు రూ.45.7 కోట్ల బదిలీ వ్యవహారంపై కేటీఆర్‌ను ప్రశ్నిస్తున్నారు. ఇది కళ్లకు కనిపిస్తున్న నిజం. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం పెడుతున్న కేసులు ఘనతను తుడిచేయలేవని అంటున్నారు. 'హైదరాబాద్‌లో ఫార్ములా ఈ రేస్ నిర్వహణ అనేది మంత్రిగా తాను తీసుకున్న నిర్ణయాల్లో మంచిదని చెబుతున్నారు. ఆనాడు రేసర్లు అంతా హైదరాబాద్ వచ్చి నగరాన్ని కీర్తించారట. హైదరాబాద్ నగర బ్రాండ్ నాకు ముఖ్యం. పారదర్శకంగా రూ.46 కోట్లు బ్యాంక్ టు బ్యాంక్ విధానంలో చెల్లించిన తర్వాత అవినీతి ఎక్కడిది..? మనీ లాండరింగ్ ఎక్కడిది..?. ఒక్క రూపాయి కూడా వృథా కాలేదు. ప్రతి పైసాకి లెక్క ఉంది. ఫార్ములా ఈ రేస్ రద్దు వల్ల ప్రభుత్వ ఖజానాకు నష్టం జరిగింది అంటూ వితండవదం చేస్తున్నారు. ఎలాంటి అవినీతి జరగకున్నా కేసులు, కోర్టులంటూ రాజకీయ వేధింపులకు గురి చేస్తున్నారని చేస్తున్న వాదన ఆయన అమాయకత్వాన్ని చాటుతోంది. ఆయన ఇన్నాళ్లూ ఎలాంటి జ్ఞానం లేకుండా మంత్రిగా వెలగబెట్టారని అర్థం అవుతోంది. జగన్ కూడా ఎపిలో కూటమి విఫలం అయ్యిందని విమర్శలు మొదలు పెట్టారు. అప్పులు చేసి ఏం చేశారో చెబితే బాగుండేది. కానీ అలాకాకుండా అధికారం కోసం ఇప్పటి నుంచే తనవంతుగా ఎదురుదాడి యత్నాలకు శ్రీకారం చుట్టారు. రాజకీయ అవినీతిని విచారించేందుకు లోక్‌పాల్ లాంటి సంస్థలే శరణ్యం. ఈ దిశగా అడుగులు పడాలి. అప్పుడే దేశం బాగుపడుతుంది.

# పశ్చిమాసియాలో మరింత ఉద్రిక్తత

- **జి7 సదస్సును వీడిన అమెరికా అధ్యక్షుడు**
- **హుటాహుటిన స్వదేశం యూఎస్‌కు ట్రంప్**




**వాషింగ్టన్,జూన్17( వెలుతురు):** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హడావుడిగా స్వేదశం బయలుదేరి వెళ్లారు. కెనడా వేదికగా జరుగుతున్న జీ7 వేదికను వీడి అమెరికాకు తిరుగు ప్రయాణం కావడంతో.. సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. టెహ్రాన్ గగనతలాన్ని పూర్తిగా అధీనంలోకి తీసుకొన్నామని ఇజ్రాయెల్ ప్రకటించిన వేళ.. ఈ పరిణామాలు చోటుచేసుకొన్నాయి. ఆ నగరవాసులు నివాసాలు ఖాళీ చేసి వెళ్లిపోవాలని ట్రంప్ స్వయంగా హెచ్చరికలు జారీ చేయడం దీనికి ఆజ్యం పోసినట్లైంది. ట్రంప్ హడావుడిగా సిట్యుయేషన్ రూమ్‌ను సిద్ధం చేయించి.. వాషింగ్టన్‌కు తిరిగిరావడంతో.. అమెరికా కూడా ఇరాన్ అణుకేంద్రాలను ధ్వంసం చేయడంలో ఇజ్రాయెల్‌తో చేతులు కలపనుందనే ప్రచారం జోరందుకుంది. ఇందుకోసం దాదాపు 20 అడుగుల పొడవుండే జీబీయూ–57 అనే భారీ బంకర్ బస్టర్ బాంబును వాడాల్సి ఉంటుంది. ఇది సుమారు 13,600 కిలోల బరువు ఉంటుంది. దీనిని కేవలం అమెరికాకు తురుపు ముక్క అయిన బి–2 స్పిరిట్ బాంబర్లు మాత్రమే ప్రయోగించగలవు. కొన్ని నెలల క్రితమే ఈ రకానికి చెందిన దాదాపు 5 యుద్ధ విమానాలను పశ్చిమాసియా సమీపంలోని డియాగో గార్సియా బేస్‌కు చేర్చింది. దీనికితోడు రీఫ్యూయలింగ్ ట్యాంకర్లు, ఇతర యుద్ధ విమానాలు, ఆయుధాలను అమెరికా పశ్చిమాసియాకు తరలిస్తోంది. అమెరికా విమాన వాహక నౌక యూఎస్‌ఎస్ నిమిట్జ్ కూడా ఇప్పటికే ఈ దిశగా బయల్దేరింది. ఓ పోర్టు విజిట్‌ను కూడా రద్దు చేసుకొని ఇది పశ్చిమాసియాకు ప్రయాణం కట్టడం గమనార్హం. దీంతోపాటు డెస్ట్రాయర్లు ఇతర సహాయక నౌకలు కూడా వస్తున్నాయి. బ్రిటన్ కూడా తన్న ÷టైర్‌జెట్లను మోహరిస్తోంది. అమెరికా కూడా ఇజ్రాయెల్‌తో కలిసి యుద్ధం చేస్తుందన్న ప్రచారంపై ప్రముఖ వ్యాఖ్యాత టకర్ కార్ల్‌సన్ ట్రంప్‌ను విమర్శించారు. దీనికి అమెరికా అధ్యక్షుడు తనదైనశైలిలో స్పందిస్తూ 'ఇరాన్ వద్ద అణ్వాయుధం ఉండకూడదు అన్న విషయాన్ని ఎవరైనా ఆ టకర్ కార్ల్‌సన్‌కు వివరించండి' అని వెటకారంగా చెప్పడం గమనార్హం. దీంతోపాటు సోషల్ మీడియా పోస్టులో కూడా ఇరాన్‌కు అణ్వాయుధం అందదు అని ట్రంప్ తేల్చిచెప్పారు. దీంతో ఆ దేశ అణు కేంద్రాలపై అమెరికా దాడి జరపొచ్చనే ప్రచారానికి బలం చేకూరుతోంది. మరోవైపు, ఇజ్రాయెల్–ఇరాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం గురించి ఫ్రాన్స్ అధ్యక్షుడు మేక్రాన్ చేసిన వ్యాఖ్యలను ట్రంప్ ఖండించారు. 'నేను జీ7 సదస్సును ఎందుకు వీడుతున్నానో మేక్రాన్ తప్పుగా అర్థం చేసుకున్నారు. నేను వాషింగ్టన్ ఎందుకు వెళు _న్నానో ఆయనకు తెలియదు. కాల్పుల విరమణ ఒప్పందం గురించి కాదు.. అంతకంటే పెద్దదే జరగబోతోంది' అని ట్రంప్ తన ట్రూత్ సోషల్‌లో పోస్ట్ పెట్టారు. ఇకపోతే ఇరాన్‌లోని అణుకేంద్రాలు పెద్దగా దెబ్బతినలేదని అంతర్జాతీయ అణుశక్తి సంస్థ అధిపతి రఫాలే గ్రూసీ వెల్లడించారు. శుక్రవారం చేసిన దాడులు మినహా మిగిలినవి పెద్దగా వీటిపై ప్రభావం చూపలేదనే అభిప్రాయం వ్యక్తంచేశారు. నతాంజ్‌లోని భూగర్భ అణుశుద్ధి కేంద్రంపై పెద్దగా వీటి ప్రభావం లేదని పేర్కొన్నారు. విద్యుత్తు సరఫరా అంతరాయాలు వంటివి చోటుచేసుకొని మొత్తం 15,000 సెంట్రిఫ్యూజ్‌లు దెబ్బతిని ఉండొచ్చన్నారు. అంతేకానీ ఇవి ధ్వంసమై ఉంటాయని తాము అనుకోవటం లేదని వెల్లడించారు.

నతాంజ్, ఫార్డో అణు కేంద్రాలు భూగర్భం లో లోతుగా నిర్మించారు. వీటిని పేల్చేయాలంటే అత్యంత భారీ శ్రేణికి చెందిన జీబీయూ–57 బంకర్ బస్టర్ బాంబులు అవసరం. అవి అమెరికా వద్ద మాత్రమే ఉన్నాయి. ఇరాన్‌లోని ఫార్డో అణుకేంద్రంలో యురేనియంను 60 శాతం శుద్ధి చేయగలరు. ఇది అణుబాంబులు తయారీ చేయడానికి అవసరమైన దానికి చాలా సమీపంలో ఉన్నట్లే లెక్క. 2023లో అంతర్జాతీయ అణుశక్తి సంస్థ ఈ కేంద్రంలో 83.7శాతం శుద్ధి చేసిన యురేనియంను గుర్తించింది. అణుబాంబుకు అవసరమైన 90 శాతానికి ఇది చాలా దగ్గరగా ఉంది. ఫార్డో కేంద్రాన్ని ఓ పర్వతం లోపల సొరంగాలు చేసి నిర్మించారు. ఇక్కడ 3,000 సెంట్రిఫ్యూజులు ఉన్నట్లు అంచనా. దీనిని సాధారణ బాంబులు ధ్వంసం చేయలేవు. ఇరాన్ నుంచి అణుబాంబు తయారీని దూరం చేయాలంటే దీనిని ధ్వంసం చేయడం అమెరికా, ఇజ్రాయెల్‌కు చాలా ముఖ్యం.

# పశ్చిమాసియా యుద్ధ వాతావరణం

- **చమురు ధరలపై తీవ్ర ప్రభావం**
- **మరింతగా పెరగనున్న రూపాయి మారకం**



**న్యూఢిల్లీ,జూన్17( వెలుతురు):** పశ్చిమాసియా ఉద్రిక్తతల కారణంగా చమురు ధరలు పెరిగే ప్రమాదం ఉంది. అందేకాకుండా డాలర్ మారకం కూడా పెరిగే ప్రమాదం ఉంది. అలాంటి సంకేతాలు కూడా అందుతు న్నాయి. ఇరాన్ కనుక పట్టుదలకు పోతే చమురు రవాణాకు తీవ్ర ప్రమాదం ఏర్పడే అవకాశాలు మెండుగా ఉ న్నాయి. ఈ క్రమంలో ఇప్పటికే ఆర్థిక మందగమనం, ద్రవ్యోల్బణం, రూపాయి పతనం ఇప్పుడు దేశాన్ని కుదిపేస్తున్నాయి. వీటి ప్రభావం ధరలపై పడుతోంది. తద్వారా సామాన్యుడు విలవిల్లాడుతున్నాడు. సజావుగా ఉన్నప్పుడే దిద్దుబాటు చర్యలు ఉంటాయా అన్నది అనుమానంగానే ఉండేది. ఇప్పటికే ధరలు అదుపులోకి రావడం లేదు. నిరుద్యోగం తీరడం లేదు. రూపాయి విలువను కాపాడే ప్రయత్నాలు జరగడం లేదు. నేలవిడిచి సాము చేస్తున్న చందంగా కేంద్రం చర్యలు ఉంటున్నాయి. నిజానికి చైనాను చూసి మనం ఎంతో నేర్చుకోవాల్సి ఉంది. అధిక జనాభాను ఉపయోగించుకుని వస్తూత్పత్తిని పెంచుకుని ప్రపంచ మార్కెట్ పెంచుకునే ప్రయత్నాలు చేయడం లేదు. అలాగే గత పదేళ్లుగా మోడీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు ఏనాడూ రూపాయిని నిలబెట్టే ప్రయత్నాలు చేయలేదు. అందుకే డాలర్ ముందు రూపాయి తేలిపోతోంది. రోజురోజుకూ విలువ కోల్పోతూ తన రికార్డును తానే బద్దలుకొడుతోంది. ఇటీవల రూపాయి విలువ డాలర్‌తో పోలిస్తే..రూ. 87కు చేరువలో ఉంది. సమీపకాలంలో రూపాయి విలువ మరింత పతనం కావచ్చునని ఆర్థికవేత్తలు అంచనావేస్తున్నారు. చమురు ధరలు పెరిగితే ఇది మరింత పతనం కావచ్చు. పశ్చిమాసియా ఉద్రిక్తతలు ఇదే సూచిస్తున్నాయి. అయినా ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్ మాత్రం కొత్తంగా ఏయే పన్నులు వేయవచ్చో..వేటిని జిఎస్టీ కిందకు తీసుకుని రావవచ్చో అన్న ఆలోచనలో ఉన్నట్లుగా ఉంది. యూపిఎ పేమెంట్లపై సర్‌ఛార్జ్ విధిస్తారన్న వాదనలు బలంగా ముందుకు వచ్చాయి. కానీ తీవ్ర విమర్శలు రావడంతో..అలాంటిదేమీ లేదని సమాధానం వచ్చింది. 2014లో ఎన్నికల ప్రచారంలో నరేంద్ర మోదీ రూపాయి పతనం గురించి చేసిన వ్యాఖ్యలు అందరూ గుర్తుకు తెచ్చుకోవాల్సిన తరుణమిది. దేశ రక్షణ గురించి గానీ,రూపాయి పతనం గురించి గానీ మన్మోహన్‌సింగ్ ప్రభుత్వానికి పట్టింపు లేదని మోదీ అప్పట్లో ఘాటైన వ్యాఖ్యలు చేశారు. ఆయనతో పాటు, ఆయన ప్రధాని కావాలని కోరుకున్న ప్రముఖులంతా రూపాయి పతనం మీద చేసిన వ్యాఖ్యలు అప్పుడే మరచిపోలేం. ఎందుకంటే రూపాయి పతనం అప్పటి కన్నా వేగంగా పతనం అవుతోంది. అప్పట్లో రూపాయి గురించి గుండెలు బాదుకున్న వారంతా ఇప్పుడు ఎందుకో నోరువిప్పడం లేదు. ఇప్పుడు రూపాయి పతనం ఎంతగా పడిపోతున్నా ఎందుకనో మన మౌనముని మోడీ మాత్రం నోరు విప్పడం లేదు. మన్మోహన్ సింగ్‌ను మౌనముని అంటూ దెప్పి పొడిచిన మోడీ ఇప్పుడు తాన అతిపెద్ద మౌనమునిగా మారారు. రూపాయి విలువ దారుణంగా పడిపోవడంతో ఆర్థిక నిపుణుల్లో ఆందోళన నెలకొంది. రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా దిద్దుబాటు చర్యలేవీ ఫలితాలు ఇవ్వడం లేదు. మార్కెట్లో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. మోదీ ప్రభుత్వానికి ఈ విషయమే పట్టని.. ఫలితంగా పతనంలో రూపాయి కొత్త రికార్డులు సృష్టించడం ప్రారంభమైంది. రూపాయి విలువ తగ్గిపోతోంది కాబట్టి మన జేబులో డబ్బు ఎక్కువగా ఖర్చు చెయ్యాల్సి వస్తోంది. అందువల్ల దిగుమతులపై సుంకాలు విధిస్తే సరిపోతుందన్న భావనలో మోడీ ప్రభుత్వం ఉంది. ఇదొక్కటే సరిపోదు. మనదేశ ఎగుమతులు పెరగాలి. మన మార్కెట్ పెరగాలి. మన వస్తువులు ప్రపంచాన్ని తాకాలి. అప్పుడే రూపాయికి బలం చేకూరుతుంది. మేకిన్ ఇండియా నినాదంగా మారడంతో వస్తూత్పత్తి పడిపోయింది. కార్మికులు పనులు లేకుండా పస్తులు ఉంటున్నారు. అందుకే గత పదేళ్ళలో డాలర్‌తో రూపాయి మారకపు విలువ 25 శాతం పతనమైంది. అప్పట్లో నెలకు రూ.10వేలు సంపాదించేవారు సంసరాన్ని ఈడ్చుకుని వచ్చేవారు. కానీ ఇప్పుడున్న పరిస్థితుల్లో నెలకు దాదాపు రూ.50వేల దాకా సంపాదించాలి. ఆ స్థాయిలో సామాన్యుల వేతనాలు పెరుగుతున్నాయా అంటే లేదు. కాబట్టి రూపాయి పతనం వల్ల నష్టపోతున్నది పేదలు, మధ్య తరగతివారు, సామాన్యులే. పదేళ్ల కిందట ఒక డాలర్ కోసం మనం 63 రూపాయలు చెల్లించాల్సి వచ్చేది. మరి ఇప్పుడు 87 రూపాయలు చెల్లించాల్సి వస్తోంది. దీంతో విదేశాలకు వెళ్లే విద్యార్థులకు చదువులు భారంగా మారాయి. ఇదివరకు కూరగాయలు కొంటే 100 రూపాయలకి సంచినిండేది, ఇప్పుడు 500 రూపాయలు పెట్టినా నిండట్లేదు. ఒక్క కూరగాయలే కాదు, ఇంట్లో వాడే ప్రతీ నిత్యావసరం ధరా పెరుగుతూనే ఉంటుంది. పప్పుల ధరలు 250కి కిలోగా ఉన్నాయి. యుద్ధభయాలు ఇలాగే ఉంటే ధరలు మరింత పెరగడం ఖాయం. రూపాయి పతనం వల్ల పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు బాగా పెరుగుతాయి. మనం విదేశాల నుంచి చమురును ఎక్కువగా కొంటున్నాం, భారీగా చెల్లింపులు జరుపుతున్నాం కనుక విలువ ప్రభావం ఇక్కడ అధికంగా ఉంటుంది. చమురు రవాణా ఆగిపోతే మన అవసరాలకు ఎక్కువ మొత్తం వెచ్చించాల్సి రావచ్చు. కోడిగుడ్డు ఒక రూపాయి నుంచి గత సంవత్సరం 5 రూపాయలు అయ్యింది. ఈ సంవత్సరం 7 రూపాయలు అయ్యింది. కోళ్ల దాణా, కరెంటు ఖర్చు, కూలీ వేతనాలు, నిర్వహణ ఖర్చులు, రవాణా ఖర్చులు ఇలా అన్నీ పెరుగుతూ గుడ్డు ధర కూడా పెరిగింది. ఇలా ఒకదానిపై ఒకటి ఆధారపడుతూ ధరలు పెరుగుతూనే ఉన్నాయి. ఇప్పటికైనా బలమైన అడుగులు పడకపోతే, భారతదేశం మరింతగా నష్టపోవడం ఖాయం. మన ఎగుమతులను, ఉత్పాదకత సామర్థ్యాలను పెంచుకోవాల్సిన అవసరం ఉన్నది. ఉద్యోగ కల్పన, మౌలిక వసతుల కల్పనపై దృష్టి పెట్టాలి. దీంతో ఉత్పత్తి పెరిగి ఎగుమతుల ద్వారా విదేశీ మారక ద్రవ్యం ఆర్జించి రూపాయి స్థిరీకరణ చేయవచ్చు. దేశీయంగా ఎలక్ట్రానిక్స్ సంస్థలు నెలకొల్పి, ఉన్నవాటి సామర్థ్యాన్ని ఉత్పత్తిని పెంచి దేశీయ ఉత్పత్తిని ప్రోత్సహించాలి. దిగుమతుల్లో ప్రముఖపాత్ర వహిస్తున్న ఇంధన అవసరాల కోసం దేశీయ సంస్థల్ని పురికొల్పి, ఎక్కువ ఉత్పత్తిని సాధించాలి. ప్రత్యామ్నాయ ఇంధన వనరుల ఉత్పాదకతను పెంచడం ద్వారా స్వయం సమృద్ధి సాధించాలి. మనకు సహజవనరులతో పాటు, మానవ వనరులు విశేషంగా ఉన్నాయి. వాటిని ఉపయోగించుకుని వస్తూత్పత్తని పెంచుకుంటే తప్ప ముందుకు సాగలేం.

# ట్రంప్ తీరుతో అమెరికాలో అనిశ్చితి

## ఇప్పటికీ తేరుకోలేక పోతున్న భారత విద్యార్థులు



**వాషింగ్టన్,జూన్17( వెలుతురు):** హెచ్1బి వీసాలను ఆసియావాసులు దుర్వినియోగం చేస్తున్నారనీ ఉన్నత చదువుకోసం వచ్చి ఉద్యోగాలను ఎగరేసుకుపోతున్నారనీ ప్రస్తుతం అమెరికాలో చెలరేగిపోతున్న విమర్శల వెనుకా మెజారిటీ శ్వేత జాతీయవాద విపరీత పోకడ వెల్లడవుతోంది. అమెరికన్ల ఉద్యోగాలను కొట్టేస్తున్నారన్న విమర్శ ఆసియావాసులను ప్రస్తుతం సంక్షోభంలోకి నెడుతోంది. దీనికితోడు ఏరివేత కార్యక్రమాలు, ఆంక్షలు మరింత ఆందోళన కలిగిస్తున్నాయి. ఆందోళనలు వస్తున్నా ట్రంప్ లెక్క చేయడం లేదు. లాస్‌ఎంజిల్స్ ఆందోళనలను సైన్యంతో అణిచివేయించారు. చదువు ముగిసిన తర్వాత ఉద్యోగాలు చేసే కాలాన్ని బాగా తగ్గించాలనే డిమాండు ఊపందుకుంటోంది. ఇది జరిగితే బాగా నష్టపోయేది భారతీయులే. లక్షలు ఖర్చుపెట్టి అమెరికాలో చదువుతున్న మొత్తం విదేశీ విద్యార్థుల్లో 25 శాతం పైగా భారతీయులే ఉన్నారు. అభివృద్ధిచెందిన దేశాల్లో పలుచోట్ల జనాకర్షణ, ఉన్మాద నినాదాలతో ఓట్ల రాజకీయాల్లో పైచేయి సాధిస్తున్న నేతల్లో విపరీత జాతీయవాద పోకడలు లేని వాళ్లను వేళ్లమీద లెక్కపెట్టొచ్చు. ట్రంప్ రెండోసారి అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతుల చేపట్టాక ఈ విపరీతం మోతాదు బాగా మించిపోతోంది. వలసదారులకు, శరణార్థులకు సురక్షిత ప్రదేశంగా ఉన్నప్పుడే అమెరికా ఘనత గొప్పగా ఉంటుందని కెన్నడీ ప్రగాఢంగా చెప్పారు. పౌరహక్కుల చట్టమే లేకపోతే ప్రజాస్వామ్యం గురించి, సమన్యాయపాలన గురించి, పౌరసమానత్వం గురించి ప్రపంచానికి నీతులు చెప్పే నైతిక అర్హతే అమెరికాకు ఉండేది కాదు. అవకాశాల సీమగా ఇప్పటికీ అమెరికాను పరిగణిస్తూ ప్రతి ఏటా దాదాపు లక్షల మందికి పైగా ప్రజలు అక్కడికి వెళుతున్నారు. 2021–24 మధ్య సగటున ఏడాదికి 24లక్షల మంది అక్కడికి చేరుకున్నారు. 1965 నుంచి చూస్తే క్రమేపీ లాటిన్ అమెరికా, ఆసియా నుంచి అమెరికాకు వెళ్లే వారి సంఖ్య బాగా పెరిగింది. మొత్తం వలసదారుల్లో 50 శాతం వారే ఉన్నారు. ఇంతగా వెళు తున్న వారందరికీ అక్కడ సమభావనతో సమాజంలో స్వాగతం లభిస్తోందనీ ఇప్పటికీ చెప్పలేం. ఎన్నోరూపాల్లో శ్వేతజాతి ఆధిక్యతా ధోరణులు ఎదురవుతున్నాయి. వలసల చరిత్రలోని విషాదాలనూ రాజకీయాలనూ జాతి ఆధిక్యతా ధోరణులనూ తెలుసుకుంటేనే ఈనాటి ట్రంప్ విధానాల నేపథ్యమూ అర్థం అవుతుంది. అమెరికా ఆధిక్యతకూ శ్వేతవర్గానికీ పెద్దపీట వేయాలనే తర్కానికీ ట్రంప్‌తో మళ్లీ ఊపు వచ్చినా దాని మూలాలు ఇప్పటివి కావు! ఆధిపత్య భావజాలాలపై ఆధారపడిన జాతీయవాదాలు ఎక్కడైనా నిలువరించాల్సిందే.

## కేటీఆర్ గొంతు చించుకుంటే అబద్ధం నిజం కాదు

- టీపీసీసీ రాష్ట్ర నేత డాక్టర్ ప్రసాద్ సాగరపు



**హైదరాబాద్, వెలుతురు జూన్ 17:** గొంతు చించుకుంటున్నంత మాత్రాన అబద్ధం నిజం కాదని టీపీసీసీ రాష్ట్ర నేత డాక్టర్ ప్రసాద్ సాగరపు అన్నారు. కేసీఆర్ కాళేశ్వరం కమిషన్ ముందు హాజరైనంత మాత్రాన రాష్ట్రానికి వచ్చే నష్టం ఏంటని ఆయన ప్రశ్నించారు. కేటీఆర్ ఎందుకు ఇంత రాద్ధాంతం చేస్తున్నారని మండిపడ్డారు. బిఆర్ కే భవన్ పక్కనే ఉన్న ఎమ్మెల్యే కాలనీలో తిష్టవేసి ఎందుకు సామాన్య ప్రజలను రెచ్చగొడుతున్నారని, ఇది మానుకోవాలని హితవు పలికారు. తప్పు చేయకపోతే అంత ఉలుకు ఎందుకు కేటీఆర్ అని సూటిగా ప్రశ్నించారు.

## తెలంగాణ రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ (రెరా) అప్పీలేట్ ట్రిబ్యునల్ చైర్మన్ గా బీసీలు పనికిరారా ??

- **ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేవలం ఒకే సామాజిక వర్గానికి ప్రాధాన్యత కల్పిస్తున్నారని బీసీ నేత జాజుల లింగంగౌడ్ ఆగ్రహం**



**హైదరాబాద్ వెలుతురు జూన్ 17:**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ పదవులు మరియు చైర్మన్ లన్నింటినీ కేవలం ఒకే సామాజిక వర్గానికి ప్రాధాన్యత కల్పిస్తున్నారని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జాజుల మాట్లాడుతూ రెరా చైర్మన్ గా సంతోష్ రెడ్డినీ నియమిస్తూ పురపాలక శాఖ ఉత్తర్వులు జారీ చేయడమే దీనికి నిదర్శనం అన్నారు. ప్రాధాన్యత లేని మంత్రిత్వ శాఖలు,పైసలు ఉండని చైర్మన్ పదవులేమో బీసీలకు కట్టబెట్టి ఆర్థిక ప్రాధాన్యత గల మంత్రిత్వ శాఖలు,కాగితాలకే పరిమితమయ్యే చైర్మన్ పదవులు మాత్రం బీసీలకు అంటగడుతున్నారని అన్నారు. పేరుకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ అనే జపం చేస్తున్నాడు తప్ప వాస్తవంగా బీసీలకు ఒరగబెట్టిందేమీ లేదన్నారు మొత్తం పదవులన్నీ వారి సామాజిక వర్గాలకే కట్టబెడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కడారి వెంకటేశం, అనంతుల సాయి, బండిగారి భరత్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలన్నదే ప్రజా ప్రభుత్వం ఉద్దేశ్యం.

**గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ శ్రీ చిలుక మధుసూదన్ రెడ్డి వెల్లడి**





**అబ్దుల్లాపూర్ మెట్ వెలుతురు జూన్ 17:**
అబ్దుల్లాపూర్ మెట్ మండలం అనాజ్ పూర్ గ్రామంలో ఉన్న ప్రైమరీ పాఠశాల. ఉన్నత పాఠశాల విద్యార్థులకు మంగళవారం రోజున ఉపాధ్యాయుల ఆహ్వానం మేరకు గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ చిలుక మధుసూదన్ రెడ్డి గారు విద్యార్థిని విద్యార్థులకు ఏకరూప దుస్తులు...పాఠ్య పుస్తకాలను అందచేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి సూరిబాబు తో పాటు ప్రభుత్వ ఉపాధ్యాయులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## పంచాయతీ ఎన్నికలు సరే కానీ, 42 శాతం బీసీ రిజర్వేషన్ల సంగతి ఏమిటి



**హైదరాబాద్ వెలుతురు జూన్ 17:**
మంగళవారం రోజున చిక్కడ పల్లిలో, బీసీ కుల సంఘాల రాష్ట్ర కన్వీనర్, బాలగోని బాల్ రాజ్ గౌడ్, గౌడ సమన్వయ కమిటీ, కన్వీనర్, ఐలి వెంకన్న గౌడ్,బీసీ సమాఖ్య, రాష్ట్రఅధ్యక్షులు సుగూరి, దుర్గయ్య గౌడ్, నేతృత్వం లో జరిగిన ఈ సమావేశంలో,నేతలు మాట్లాడుతూ ,తెలంగాణ రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికలు ఈ నెలలో జరుగుతాయని, ముందుగా ఎంపీటీసీ, జెడ్పీ టీసీ ఎన్నికలు,ఉంటాయని , మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అంతకు ముందు మంత్రి సీతక్క గారు,ప్రకటించడం,జరిగింది,, ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి తెలువకుండా చేశారా,తెలిసి లీకులు ఇస్తే బీసీ వర్గాల నుంచి వచ్చే వ్యతిరేకత ఏమిటి అని ,దీనిపైన బీసీ సంఘాల, కులసంగాలు ఏ విదంగా స్పందిస్తాయి అని చేశారో మాకు తెలియదు కానీ,, మేము మాత్రం బీసీ రిజర్వేషన్లను 42 శాతం పెంచి కాంగ్రెస్ పార్టీ తమ చిత్త శుద్ధి నిరూపించు కోవాలనీ ,లేదంటే రాష్ట్ర ప్రభుత్వం బీసీల ఆగ్రహానికి గురి కాక తప్పదని,నేతలు హెచ్చరించారు. ఒక పక్క రాష్ట్ర హైకోర్టు తీర్పు,మరో పక్క రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర కుల గణన ప్రక్రియ పూర్తి చేసి ఈ రాష్ట్రం లో బీసీల జనాభా 56,6 శాతం ఉంద

## ప్రభుత్వం ఏర్పడి నాటి నుండి సర్పంచుల పదవీకాలం రెండు నెలలు ఉన్నది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి తప్పుడు వ్యాఖ్యలు చేయడం తీవ్రంగా ఖండిస్తున్నాం



**హైదరాబాద్ వెలుతురు జూన్ 17:**
సోమవారం రోజున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారు రైతు వేదికల రైతుల సమావేశంలో మాట్లాడుతూ సర్పంచులు అక్కడక్కడ ఆందోళన చేస్తున్నారు మా ప్రభుత్వం ఏర్పడ్డంగా సర్పంచులే లేరు అనడం ముఖ్యమంత్రి హోదాలో ఉండి తప్పుడు వ్యాఖ్యలు చేయడం తీవ్రంగా ఖండిస్తున్నాం తెలంగాణ సర్పంచ్ల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ మాట్లాడుతూ ఎందుకంటే రెండు నెలలు పదవి కాలంలో ఉన్నాం కావాలంటే పంచాయతీరాజ్ అధికారులను తెలుసుకోవాలి రాజకీయంగా ఎన్ని తప్పులు అయినా మాట్లాడవచ్చు కానీ రాష్ట్ర ముఖ్యమంత్రి హోదాలో మాట్లాడడం సరైనది కాదు గత ప్రభుత్వంలో బిల్లులు అంటున్నారే గత ప్రభుత్వంలో ఉన్న అప్పులు ఎలా చెల్లిస్తున్నారు గత ప్రభుత్వంలో చేసిన బడా కాంట్రాక్టర్లకు బిల్లులు ఎలా ఇచ్చారు గత ప్రభుత్వంలో ఉన్న ప్రభుత్వ పథకాలే కొనసాగిస్తాలేరా గత ప్రభుత్వం నిర్మాణం చేసిన భవనాలల్లో పాలనా కొనసాగిస్తాలేరా ఇలా చెప్పుకుంటూ చాలా ఉన్నాయి ప్రభుత్వం ఏర్పడి ఇప్పటికీ 18 నెలలు అవుతున్నది మా బిల్లులు చెల్లించమని ప్రాధేయపడుతున్నాం వేడుకుంటున్నాం అయినా గాని కనికరం చూపకుండా ప్రభుత్వం గ్రామపంచాయతీలకు 153 కోట్లు రిలీజ్ చేస్తున్నామని చెప్పి తప్పుడు ప్రకటనలతో సర్పంచులకు అప్పులు ఇచ్చిన వారితో డబ్బులు చెల్లించాలని వేధింపులు మొదలు పెడుతున్నారు ప్రభుత్వాన్ని బిల్లులు చెల్లించమని అడుగుతే సర్పంచులను అరెస్టు చేయడం జరుగుతుంది . గ్రామాలలో అభివృద్ధి పనులు చేసిన సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించకుండా కక్ష సాధింపు చర్యకు పాల్పడుతూ రాజకీయాలు చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఏ జిల్లాకు పర్యటన చేస్తే జిల్లాకు సంబంధించిన ప్రశ్నించే గొంతికలను అర్ధరాత్రి ఇళ్ల ముందట పోలీసులను పెట్టి అరెస్టు చేపియ్యడం సిగ్గుమాలిన చర్య ఈ ప్రజా పాలనలో అరెస్టులు నిర్బంధాలు నా పరిపాలనంటే గ్రామాలలో అభివృద్ధి పనుల పెండింగ్ బిల్లులు సర్పంచులు బిల్లులు అడుగుతే అర్ధరాత్రి పోలీసులను పెట్టి అరెస్టు చేపియడమేనా మీ పరిపాలన ఏందో ఈ ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రభుత్వం దగ్గర డబ్బులు లేవని చెప్పి శంకుస్థాపనలు చేయడం ఏందో అర్థం కావడం లేదు మా పెండింగ్ బిల్లులు చెల్లించమని 18 నెలలుగా ప్రభుత్వానికి వినతి పత్రాలు ఇస్తూ గాంధీ మార్గంలో మార్గంలో నిరసనలు తెలుపుతూ మొత్తుకున్నా కనికరం లేని రాక్షస పాలన వద్దురా నాయన రేవంత్ రెడ్డి పరిపాలనని ప్రజలు వచ్చే స్థానిక సంస్థ ఎన్నికల్లో ఈ ప్రభుత్వానికి ప్రజలను ప్రజల పక్షాన పోరాడే నాయకులతో మమేకమై మా మాజీ సర్పంచ్ లా సత్తా ఏంటో చూపిస్తాం ఈ ప్రభుత్వం ప్రజల్ని దృష్టి మళ్లించాలంటే ప్రతిపక్ష నేతలకు నోటీసులు ఇవ్వడం తప్పుడు ఆరోపణలతో నేతలను ఇబ్బందుల గురిచేయాలనే కక్షపూరిత రాజకీయాలతో ప్రభుత్వం నడిపిస్తూరని ప్రజలు గ్రహిస్తున్నారు అన్నారు కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రాంపాక నాగయ్య ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి కార్యదర్శి కేశ బోయిన మల్లయ్య బొడ్డు నరసింహ మెడబోయిన గణేష్ మన్నె పద్మా రెడ్డి బీరప్ప అంజయ్య సాగర్ రవీందర్ రావు రవి వినోద్ తదితరులు పాల్గొన్నారు

## ఆషాడ బోనాల ఉత్సవాలతో తెలంగాణ ఖ్యాతి విశ్వవ్యాప్తం కావాలి

- **తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా బోనాల ఉత్సవాల నిర్వహణ**
- **జూన్ 26న గోల్కొండ శ్రీ జగదాంబ మహంకాళి(ఎల్లమ్మ) ఆలయంలో తొలి బోనం ప్రారంభం**
- **భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి**
- **నిరంతరాయంగా విద్యుత్ సరఫరా, త్రాగునీటికి ఇబ్బందులు లేకుండా చూడాలి**
- **షి టీమ్ లు ఏర్పాటు చేసి మహిళలకు ఇబ్బందులు లేకుండా పర్యవేక్షణ చేయాలి**
- **ఉద్యోగులు సేవాభావంతో పని చేయాలి**
- **రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ, జిల్లా ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్**





**హైదరాబాద్ వెలుతురు జూన్ 17:**
ఆషాడ బోనాల ఉత్సవాలతో తెలంగాణ ఖ్యాతి విశ్వవ్యాప్తం కావాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ, జిల్లా ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మంగళవారం గోల్కొండ కోట ఆవరణలో పోలీస్, రెవెన్యూ, ఆర్ అండ్ బి, విద్యుత్, దేవాదాయ, వైద్య ఆరోగ్య, జిహెచ్ఎంసి, అగ్నిమాపక, టూరిజం, సమాచార శాఖ అధికారులతో శ్రీ జగదాంబ మహంకాళి దేవస్థానంలో బోనాల కార్యక్రమం ఏర్పాట్లపై నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బోనాల ఉత్సవాల సందర్భంగా ప్రజలకు,భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రతిష్ట ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు నిరంతర పర్యవేక్షణ, చేయాలని, ఆర్ అండ్ బి భక్తులకు ఇబ్బందిగా కలగకుండా బారీ గేట్స్, టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని, రెప్ప పాటు కూడా కరెంటు పోకుండా నిరంతరం విద్యుత్ శాఖ విద్యుత్ ను సరఫరా చేయాలని, రెవెన్యూ శాఖ ఏర్పాట్లను పర్యవేక్షించాలని, బోనాలు ప్రశాంతంగా జరిగేలా అన్ని శాఖలు సమన్వయంతో సేవాభావంతో పనిచేయాలని సూచించారు. చాలా సంవత్సరాలు గా హైదరాబాద్ షాన్ గా గోల్కొండ నుండి తొలి బోనంజూన్ 26 న ప్రారంభం అవుతుందని ఎలాంటి లోటుపాట్లు లేకుండా భక్తులకు అసౌకర్యం లేకుండా ఈ ఉత్సవాలు జరుపుకోవాలన్నారు. అధికారుల బాధ్యత గా ఉంటూ అమ్మవారికి సేవ చేసుకునే అవకాశం దొరికిందని బాధ్యత గా నిమగ్నమై పని చేయాలన్నారు. గౌరవ ముఖ్యమంత్రి గారు ఇప్పటికే బోనాల ఉత్సవాలకు 20కోట్లు నిధులు కేటాయించారని అన్నారు. ఎం సి హెచ్ ఆర్ డి లో ఇప్పటికే బోనాల ఉత్సవాలపై రివ్యూ చేసుకున్నామని, ప్రముఖ దేవాలయాలకు ప్రముఖులు పట్టు వస్త్రాలు సమర్పిస్తారన్నారు. అమ్మ దయవల్ల తెలంగాణలో సమృద్ధి వర్షాలతో పాడి పంటలతో మంచి వ్యాపారాలతో అంతా మంచి జరగాలని వేడుకొందామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పర్యాటకులు తొలి బోనం గోల్కొండ లో జరిగే ఉత్సవాలు పాల్గొనేలా చేయాలన్నారు. ప్రపంచ సాంకేతికత పెరిగిన ఆషాఢ మాస బోనం నెత్తిమీద పెట్టుకొని వస్తున్నామని, గోల్కొండ బోనాలకు అధికారులు సమన్వయంతో పని చేయాలని మంత్రి తెలిపారు. పోలీస్ లు ఎక్కడ ఇబ్బందులు లేకుండా భద్రత చర్యలు చేపట్టాలని,కోట కింద భక్తుల క్యూ ఎక్కువగా ఉంటుందని బారికేడ్లు ఏర్పాటు చేసి జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. జీహెచ్ఎంసీ శానిటేషన్ సిబ్బంది ఉండేలా చూసుకోవాలి , తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని,నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని,అదనంగా జనరేటర్లు ఏర్పాటు చేయాలన్నారు. హెల్త్ క్యాంప్ లు , అంబులెన్స్ లు ఏర్పాటు,షి టీమ్ లు ఏర్పాటు చేసి మహిళలకు ఇబ్బందులు లేకుండా పర్యవేక్షణ చేయాలన్నారు. అగ్ని ప్రమాదాలు జరగకుండా ఫైర్ విభాగం అప్రమత్తంగా ఉండి, అగ్నిమాపక వాహనాలు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. గోల్కొండ కు ఆర్టిసి హైదరాబాద్ లోని పలు బస్ స్టాప్ ల నుండి ప్రత్యేక బస్సులు ఏర్పాటు





చేయాలని,మహిళలకు ఉచితంగా బస్సులు ఉన్నాయి కాబట్టి భక్తులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉందన్నారు. సమాచార ప్రసార శాఖ లైవ్ టెలికాస్ట్ చేస్తుంది.. సాంస్కృతిక శాఖ తో సమన్వయం చేసుకోవాలని,టూరిజం నుండి హరిత హోటల్ లు ,లేక్స్ టూరిజం స్పాట్స్ పై డిస్ ప్లే చేయాలన్నారు. బోనాల ఉత్సవాలు విజయవంతం చేయడానికి ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిన ప్రజల సహకారం తప్పక ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, శాసనసభ్యులు కౌసర్ మొహియొద్దీన్, మేయర్ గద్వాల విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి,జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి, అదనపు కలెక్టర్ జి ముకుంద రెడ్డి, డిసిపి చంద్రశేఖర్, వివిధ దేవాలయ చైర్మన్లు జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.


## ఘనంగా బరిగేల వారి నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవం...





**వెలుతురు, హైదరాబాద్ జూన్ 17 :**
నల్గొండ జిల్లా, డిండి మండలం బొగ్గులదోన గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బరిగేల శేఖర్ - సువర్ణ దంపతుల కుమార్తె మైథిలి, కుమారుడు చక్రిల నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. డిండి మండలంలోని ఏలకుర్తి జైపాల్ ఫంక్షన్ హాల్ లో జరిగిన ఈ వేడుకకు ఆ గ్రామానికి చెందిన యువ నాయకులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, బంధుమిత్రులు పెద్ద ఎత్తున హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఈ వేడు కలో బరిగేల కుటుంబ సభ్యులు, గ్రామ స్తులు, బంధువులు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ రవి కిరణ్ నీ కలిసి వినతి పత్రాన్ని అందించిన కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్




**హైదరాబాద్ వెలుతురు జూన్ 17:**
మంగళవారం రోజున హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ కమీషనర్ రవి కిరణ్ గారిని కలిసి డివిజన్ లోని విట్టల్ వాడి, నారాయణగూడ, స్ట్రీట్ నెంబర్ 6, స్ట్రీట్ నెంబర్ 8, రామ్ కోటి, బషీర్బాగ్ మొదలైన ప్రాంతాలలో సిసి రోడ్ల పనులను మరియు కుంగిన ఫుట్పాత్ మరియు మాన్ హోల్ పనులను త్వరగా పూర్తి చేయాలని వినతి పత్రాన్ని అందించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ సిటీ జనరల్ సెక్రెటరీ అనీష్, కాంగ్రెస్ నాయకులు సందీప్, శేఖర్, యూత్ కాంగ్రెస్ నాయకులు శ్యామ్ పాల్గొన్నారు

## యూనివర్సిటీ సినిమాను ప్రతి ఒక్క విద్యార్థి, నిరుద్యోగ యువత చూసి ఆదరించాలి

- బీసీ నేత జాజుల లింగంగౌడ్



**హైదరాబాద్ వెలుతురు జూన్ 17:**
యూనివర్సిటీ మూవీ ప్రమోషన్ లో భాగంగా ఉస్మానియా యూనివర్సిటీకి విచ్చేసిన పీపుల్ స్టార్ ఆర్ నారాయణమూర్తి గారితో ఓయూ విద్యార్థి నాయకులు, ప్రజా సంఘాల నాయకులు కలిసినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యూనివర్సిటీ చిత్రాన్ని ప్రతి ఒక్క విద్యార్థి నిరుద్యోగ యువత చూసి ఆదరించాలని అన్నారు. ఆ యొక్క సినిమాలో విద్యని ఏ విధంగా వ్యాపారమయం చేశారో ప్రైవేట్ యూనివర్సిటీలు మరియు ప్రైవేట్ విద్యాసంస్థలు తల్లిదండ్రులను ఏ విధంగా దోచుకుంటున్నాయో ప్రత్యక్షంగా ఆ చిత్రంలో చూపించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో హంస అధ్యక్షుడు నామ సైదులు తెలంగాణ పొలిటికల్ జేఏసీ చైర్మన్ వలిగొండ నరసింహ పాల్గొన్నారు

## మాట ఇచ్చి...హామీ నెరవేర్చి

### నరసమ్మకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ



**మునుగోడు, జూన్ 17 (వెలుతురు):**
మండల కేంద్రానికి చెందిన గంజి నరసమ్మ గతంలో అనారోగ్యం బారిన పడ్డారు విషయాన్ని స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా ఎమ్మెల్యే 50 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేసి ఆపరేషన్ చేయించారు. ఆనాడే నిరుపేద నరసమ్మకు ఇల్లు కూడా ఇస్తానని మాట ఇచ్చారు.ఇచ్చిన మాట ప్రకారం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించి తను ఇచ్చిన హామీ నెరవేర్చారు. సోమవారం స్థానిక కాంగ్రెస్ నాయకులు నరసమ్మ ఇంటి నిర్మాణానికి ముగ్గు పోసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా నరసమ్మ వారి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## పెంచిన బస్ పాస్ చార్జీలు వెంటనే తగ్గించాలి

- **ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్షులు గోపగోని ఉదయ్.**



**మునుగోడు, జూన్ 17 (వెలుతురు):**
పెంచిన బస్ పాస్ చార్జీలను వెంటనే తగ్గించాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య మండల అధ్యక్షులు గోపగోని ఉదయ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అధిక శాతం విద్యార్థులు కళాశాలలు, పాఠశాలకు రావడానికి ఉపయోగించే బస్ పాస్ చార్జీలను పెంచి ఆర్థిక భారం వేయడం అంటే విద్యార్థులను విద్యకి దూరం చేయడమే అన్నారు.మహాలక్ష్మి పథకం మహిళలకు బహుమతి అని గొప్పలు చెప్పుకునే ఈ ప్రభుత్వానికి రాష్ట్రంలోని విద్యార్థులు కనబడడం లేదా అని ప్రశ్నించారు. పెంచిన బస్ పాస్ చార్జీలను తక్షణమే తగ్గించి విద్యార్థులందరికీ ఉచిత బస్ పాస్ సౌకర్యం కల్పించాలని లేని పక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిరసనలు, ర్యాలీలు చేస్తామని హెచ్చరించారు.

## మూడెకరాల రైతులకు తొలుత రైతుభరోసా

*1,551.89 కోట్ల రూపాయలను విడుదల చేశాం: తుమ్మల*

**ఖమ్మం,జూన్ 17( వెలుతురు):**
తెలంగాణ రాష్ట్రంలో మూడు ఎకరాల వరకు భూమి ఉన్న అన్నదాతలకు రైతు భరోసా నిధులను ప్రభుత్వం జమ చేసింది. మంగళవారం 1,551.89 కోట్ల రూపాయలను విడుదల అయ్యాయి. ఈ సందర్భంగా వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ఈ రోజు 3 ఎకరాల వరకు భూమిని కలిగి ఉన్న రైతులందరి ఖాతాలలోకి ఎకరానికి 6 వేల చొప్పున రైతు భరోసా నిధుల జమ చేయడం జరిగిందని వెల్లడించారు. అయితే, అందుకోసం 1551.89 కోట్ల రూపాయలను విడుదల చేశామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. 10.45 లక్షల మంది రైతులకు సంబంధించిన 25.86 లక్షల ఎకరాలకు రైతు భరోసా నిధులు జమ చేశాం అన్నారు. ఎకరాలతో సంబంధం లేకుండా మిగిలిన వారందరికి రైతు భరోసా నిధులు జమ చేస్తామని ప్రకటించారు.

## గొల్ల కురుమ యువతకు గొర్రెల ఫామ్స్ పెట్టుకోవడానికి ప్రభుత్వం ప్రత్యేక రుణాలు ఇవ్వాలి

- **జూన్ 30న జీఎంపిఎస్ రామన్నపేట మండల సదస్సు**
- **జీఎంపిఎస్ జిల్లా కార్యదర్శి ప్రధాన కార్యదర్శి మద్దెపురం రాజు**



**రామన్నపేట వెలుతురు న్యూస్ జూన్ 17**
గొల్ల కురుమ నిరుద్యోగ యువత గొర్రెల ఫామ్స్ పెట్టుకొని ఆర్థికంగా ఎదిగేందుకు ప్రత్యేక రుణాలు మంజూరు చేయాలని గొర్రెలు మేకల పెంపకందార్ల,సంఘం(జీఎంపీఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దెపురం రాజు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. మంగళవారం రామన్నపేట మండల కేంద్రంలో జిఎంపిఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది.ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ స్కీములో నిబంధనలు సులభతరం చేసి గొల్ల,కురుమ యువతకు గొర్రెల ఫామ్స్ ఏర్పాటు చేయాలని,దరఖాస్తులు లబ్ధిదారుల నుండి నేరుగా స్వీకరించాలని, డిమాండ్ చేయాలని డిమాండ్ చేశారు.బ్యాంకు స్యూరిటీ కాకుండా సొసైటీల జమానతుతో సభ్యులకు రుణాలు మంజూరు చేయాలన్నారు. జిల్లా అధ్యక్షుడు దయ్యాల నర్సింహ్మ మాట్లాడుతూ, గత అసెంబ్లీ ఎన్నికల్లో గొల్ల కురుమలకు రెండు లక్షల రూపాయల నగదు బదిలీ చేస్తామని, అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఓడ ఎక్కేదాకా ఓడ మల్లయ్య,ఒడ్డెక్కినంక బోడ మల్లయ్య అన్న రీతిగా వ్యవహరిస్తుందని,విమర్శించారు.ఇప్పటికైనా గొల్ల కురుమ యువతకు గొర్రెల ఫార్మ్స్ ఏర్పాటు కోసం ప్రత్యేక రుణాలు ఇచ్చి ప్రోత్సహించాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు.లేనియెడల గత ప్రభుత్వానికి పట్టిన గతే ఈ ప్రభుత్వానికి పడుతుందని హెచ్చరించారు.గొర్రెల మేకల పెంపకం దారుల సమస్యల పరిష్కారం కోసం జూన్ 30న రామన్నపేటలో నిర్వహిస్తున్న గొర్రెలు మేకల పెంపకందారుల సంఘం మండల సదస్సుకు సంఘం నాయకులు,సభ్యులు,గొల్ల కురుమలు,గొర్ల కాపర్లు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు కల్లూరి నగేష్,నాయకులు గొరిగె సోములు,కంకల శేఖర్,తీర్పాల మల్లేశం,గోగు లింగస్వామి,సాగర్ల శేఖర్ పాల్గొన్నారు.

## నియోజకవర్గంలోని ప్రతి రోడ్డు 5.5 మీటర్ల వెడల్పు ఉండాల్సిందే

- **రోడ్ల నిర్మాణంలో నాణ్యత పై రాజీ పడేది లేదు**
- **రోడ్ల నిర్మాణ పనితీరు పై అధికారులు, కాంట్రాక్టర్లతో సమీక్షలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి**



**మునుగోడు వెలుతురు జూన్ 17:**
మునుగోడు నియోజకవర్గంలో పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి శాఖ ల ఆధ్వర్యంలో నిర్మిస్తున్న రోడ్ల పనుల పురోగతిపై మునుగోడు లోని అధికారిక క్యాంపు కార్యాలయంలో పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి అధికారులు, రోడ్డు నిర్మాణ కాంట్రాక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు గౌరవ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సాగర్ రోడ్డు నుండి ముష్టిపల్లి వరకు, ముష్టిపల్లి నుండి నాంపల్లి వరకు జరుగుతున్న ఆర్ అండ్ బి రోడ్ల పనులు ఎంతవరకు వచ్చాయని కాంట్రాక్టర్లను అడిగి తెలుసుకున్నారు.. రోడ్డు నిర్మాణంలో నాణ్యత పాటించాలని నాణ్యత విషయంలో రాజీ పడేది లేదని స్పష్టం చేశారు.. వీటితోపాటు అంగడిపేట నుండి లెంకలపల్లి వరకు చేపట్టబోయే రోడ్డు పనులకు సంబంధించి టెండర్ ప్రొసీజర్ ఎంతవరకు వచ్చిందని ఆరా తీశారు... నాంపల్లి నుండి ఇడికుడ వరకు, ఇడికుడ నుండి కమ్మగూడెం(తెరట్ పల్లి) వరకు ఉన్న పంచాయతీరాజ్ రోడ్లను ఆర్ అండ్ బి రోడ్లుగా మార్చిన తర్వాత వాటి పనులకు సంబంధించి పురోగతి పై ఆరా తీశారు... వీటితోపాటు నియోజకవర్గంలో %నాావీ(ుఎఎతీఱుం ాాఅఅబఱఎ వీశీునవ్రీ%) కింద ఎన్ని రోడ్లకు ప్రపోజల్స్ పంపించారనే విషయాలపై చర్చించారు... పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా జరుగుతున్న పిఆర్ రోడ్ల పనుల పురోగతిపై అధికారులు, కాంట్రాక్టర్లతో చర్చించారు... ప్రస్తుతం జరుగుతున్న 57 రోడ్ల పనులు ఎంతవరకు వచ్చాయి ఎప్పటి వరకు పూర్తవుతాయని ఆరా తీశారు... ఇవే కాకుండా మరో 34 పి ఆర్ రోడ్ల టెండరింగ్ ప్రక్రియ ఎంతవరకు వచ్చిందని అధికారులను అడిగి తెలుసుకున్నారు... ప్రస్తుతం జరుగుతున్న 89 రోడ్డు పనుల ప్రోగ్రెస్ పై ఫోకస్ పెట్టి ప్రతిరోడ్డు 5.5 మీటర్లు వెడల్పు తో నాణ్యతతో నిర్మించాలన్నారు... నియోజకవర్గం లోని ప్రతి పిఆర్ రోడ్డు 3.75 మీటర్ల నుండి 5.5 మీటర్ల వెడల్పుకి మార్చాలని అధికారులను ఆదేశించారు... నియోజకవర్గంలో ఏ రోడ్డును చూసినా కూడా 5.5 మీటర్ల వెడల్పుతో ఉండాలని సూచించారు.. విడతల వారీగా నియోజకవర్గంలోని అన్ని రోడ్లను నిర్మాణం చేసుకోవాలన్నారు.. మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా నాణ్యతతో కూడిన రోడ్ల నిర్మాణం కోసం, ప్రభుత్వంతో మాట్లాడి నిధులు తెప్పించే బాధ్యత నాదని, నాణ్యత రోడ్ల నిర్మాణం చేయాల్సిన బాధ్యత మీపై ఉందని కాంట్రాక్టర్లకు సూచించారు.. ఈ సమీక్ష సమావేశంలో రోడ్డు నిర్మాణ కాంట్రాక్టర్లతోపాటు, పంచాయతీరాజ్ ఈ ఈ గిరిధర్, ఆర్ అండ్ బి మునుగోడు డి ఈ శరత్ చంద్ర, పి ఆర్ ఎ ఈ సతీష్ తదితరులు పాల్గొన్నారు....

## మండల సమాఖ్య సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి

- సెర్ప్ సీఈఓకు వినతి పత్రం అందజేసిన మండల మహిళా మహా సమైక్య సిబ్బంది.



**అమ్రాబాద్, వెలుతురు న్యూస్ 17:**
మండల మహిళా సమాఖ్య అకౌంటెంట్, ఆపరేటర్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్ ను రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సైదులు కోరారు. నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండల పర్యటనలో భాగంగా వచ్చిన సెర్ప్ సీఈఓ ను మంగళవారం మన్ననూర్ రైతు వేదిక సమావేశంలో కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న తమ హెచ్ఆర్ ఫైల్ ను త్వరగా పూర్తి చేయాలని, కనీస వేతనం అమలు చేసి ఆదుకోవాలని కోరారు. సెర్ఫ్ సీఈఓ స్పందిస్తూ కౌన్సిలింగ్ పూర్తి కాగానే మండల మహిళా సమాఖ్య సిబ్బంది సమస్యలు పరిష్కరిస్తామని ఆమె సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా సమాఖ్య సిబ్బంది డీపీఎం లక్ష్మయ్య, శ్రీనివాసులు, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## సహాయ బీసీ అభివృద్ధి అధికారి ఆంజనేయులు గారికి రాచాల సన్మానం



**వనపర్తి జిల్లా వెలుతురు జూన్ 17:**
వనపర్తి జిల్లా సహాయ బీసీ అభివృద్ధి అధికారిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆంజనేయులు సాగర్ గారిని బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ఘనంగా సన్మానించారు. మంగళవారం కలెక్టరేట్ లోని బీసీ సంక్షేమ శాఖ కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాచాల మాట్లాడుతూ ఆంజనేయులు సాగర్ గత 13 ఏళ్లుగా బీసీ హాస్టల్ వార్డెన్ గా పనిచేస్తున్నారని, విద్యార్థులను కన్నబిడ్డల్లా చూసుకునే వ్యక్తిత్వం గలవారని, ఎంతో మంది పేద విద్యార్థులను చేరదీసి ఉన్నతంగా తీర్చిదిద్దాడన్నారు. ఎంతో నిజాయితీ, నిబద్ధత కలిగిన ఆయన ప్రమోషన్ పొంది సహాయ బీసీ అభివృద్ధి అధికారిగా బాధ్యతలు చేపట్టడం అభినందనీయమని, ఇకపై జిల్లాలోని హాస్టల్ విద్యార్థులకు వసతి, భోజనం తదితర విషయాల్లో ఎలాంటి సమస్య రాకుండా చూసుకుంటాడన్న నమ్మకం తమకుందన్నారు. ప్రభుత్వం బీసీలకు అందిస్తున్న పథకాల విషయంలో అవగాహన కల్పించి వారి అభివృద్ధికి పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి వనపర్తి పట్టణ అధ్యక్షుడు దేవర శివ, శ్రీరంగాపూర్ మండల అధ్యక్షుడు ధర్మేంద్ర సాగర్, ప్రధాన కార్యదర్శి అస్కని రమేష్, నాయకులు దివాకర్ గౌడ్, అరవింద్ కుమార్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయాలి

- గురిజా రామచంద్రం.




**మునుగోడు, జూన్ 17 (వెలుతురు):**
కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గురజా రామచంద్రం డిమాండ్ చేశారు. మంగళవారం మండల పరిధిలోని కొంపల్లి గ్రామంలో సిపిఐ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జెండా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై జెండా ఎగరవేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా రైతు నేస్తం కార్యక్రమాన్ని రైతు వేదికల్లో ఒక్కరోజు ఏర్పాటు చేయడం వల్ల రైతులకు ఒరిగిందేమీ లేదని దుయ్యబట్టారు. ఒక్కరోజు అవగాహనతో సరిపెట్టకుండా వ్యవసాయ అధికారులు గ్రామాల వారిగా రైతులకు సలహాలు సూచనలు చేస్తూ రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించే విధంగా ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారదులుగా పని చేయాలన్నారు.రైతులకు పెట్టుబడి సాయం,రుణమాఫీ సంపూర్ణంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి చాపల శ్రీను,జిల్లా కౌన్సిల్ మెంబర్స్ బి.లాలు, చలపతి,కార్యవర్గ సభ్యులు కైలాస్, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి బండారు శంకర్,కట్ట దశరథ, వెంకటేశ్వరరావు, మొగుదాల యాదయ్య, పులకరం ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## వికసిత భారత్ సంకల్ప సభ




**మునుగోడు, జూన్ 17 (వెలుతురు):**
ప్రధాని నరేంద్ర మోడీ 11 ఏళ్ల సుపరిపాలన పూర్తి కావడాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలో సోమవారం వికసిత భారత్ సంకల్ప సభ భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు పెంబల్ల జానయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షంగౌడ్ పాల్గొని మాట్లాడారు.11 సంవత్సరాలుగా కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని ప్రజలకు వివరించారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పేరుతో కేవలం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు మాత్రమే పథకాన్ని అమలు చేస్తున్నారని పార్టీలకు అతీతంగా అర్హులైన పేద ప్రజలకు ఇండ్లు మంజూరు చేయాలని అన్నారు.ప్రపంచంలో భారతదేశాన్ని అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ దేశంగా నాలుగో స్థానంలో నిలిపిన ఘనత ప్రధాని నరేంద్ర మోడీకే దక్కిందన్నారు.దేశంలో వ్యవసాయ రంగంలో రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంతోపాటు పంట నష్టపోయిన వారికి బీమా ఇవ్వడం జరిగిందన్నారు. ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా రైతును రాజు చేస్తున్న ఘనత ప్రధాని మోడీదేనని అన్నారు.ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు భవనం మధుసూదన్ రెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి మాధగోని నరేందర్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు కర్నాటి లింగయ్య, పందుల నరసింహ,పర్ని అంతిరెడ్డి,అక్కెనపల్లి సతీష్,పందుల యాదయ్య,కొత్త శంకర్, కర్నాటి శేఖర్,బొలుగూరి కృష్ణ,బైకానీ లింగస్వామి, నెలికంటి రమేష్,పోలే వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# వికాసిత్ భారత్ మండల సంకల్ప సభ విజయవంతం

### ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి




**రామన్నపేట వెలుతురు న్యూస్ జూన్ 17**
పట్టణంలో వికాసిత్ భారత్ మండల సంకల్ప సభ బిజెపి మండల అధ్యక్షుడు బండ మధుకర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి,ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి హాజరు కావడం జరిగింది. జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ మోడీ ఒక గొప్ప సంకల్పంతో, భారతదేశాన్ని ఉన్నత శిఖరాలకు తీసుకెళ్తూ అవినీతి రహిత పాలనని కొనసాగిస్తూ, భారత దేశాన్ని అభివృద్ధి చెందిన దేశాల సరసన నిలిపిన ఘనత నరేంద్ర మోడీ దే అని చెప్పడం జరిగింది. అలాగే రాష్ట్రంలో,కొనసాగుతున్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకపోగా ప్రజలని మభ్య మభ్యపెడుతూ, పబ్బం గడుపుతూ కాలయాపన చేస్తుంది. తప్పితే ప్రజలకు చేసింది. ఏమీ లేదు. ఎలక్షన్లలో ఇచ్చిన హామీలు ఒక్కటి నెరవేర్చక పోవడమే కాక ఎంతసేపు వారి కమిషన్ల కోసం ఆరాటం పడడమే వాళ్లకు అలవాటైపోయింది. స్థానిక ఎలక్షన్లకు గడువు ముగిసిపోయికూడా జనాలలోకి వెళ్తే ఎక్కడ చీకొడతారో చీదరించుకుంటారు అని స్థానిక ఎలక్షన్లని జరపకుండా ఈ ప్రభుత్వం కాలయాపన చేస్తున్నది. భారతీయ జనతా పార్టీ రాబోయే రోజులలో రచ్చబండ కార్యక్రమాలు నిర్వహిస్తూ, ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నటువంటి మోసాన్ని ప్రజలకు వివరిస్తూ, ప్రజలలోకి వెళ్లి పోరాటం చేస్తూ ఈ ప్రభుత్వ వైఫల్యాన్ని ప్రజలకి వివరిస్తామని, తెలియజేయడం జరిగింది. అలాగే వచ్చే స్థానిక ఎలక్షన్లలో బిజెపి గెలుపే ధ్యేయంగా పనిచేస్తామని మోడీ చేస్తున్నటువంటి అభివృద్ధిని జనాలలోకి తీసుకువెళ్తామని, చెప్పడం జరిగింది అలాగే స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం ధర్మారెడ్డి, పెళ్లి ఫిలాయి కాలువలని రిపేర్ చేసి వ్యవసాయం భూములకు నీరు అందిస్తామని, గత ఎలక్షన్లలో హామీ ఇవ్వడం జరిగింది. కానీ ఎలాంటి పనులకు నోచుకోకపోవడం కాలువలకు నీరు అందియ్యకపోవడం రైతులని మోసం చేస్తూ, పబ్బం గడిపే పనులు తప్ప ఒక్కటి కూడా అభివృద్ధి చేసిన దాఖలాలు లేవు. అని రామన్నపేట ఏరియా ఆసుపత్రి 100 పడకల ఆసుపత్రిగా మారుస్తూ, అత్యాధునిక వసతులు కల్పిస్తామని ప్రజలకు అందుబాటులో ఎల్లవేళలా డాక్టర్స్ ని ఉంచుతామని చెప్పడం జరిగింది. గతంలో టిఆర్ఎస్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, ప్రస్తుత ఎమ్మెల్యే వీరేశం ఇద్దరు కూడా నీవు ఒక ఐదేళ్లు నేనొక ఐదేళ్లు నకిరేకల్ ప్రజలని ఇలాగే మోసం చేస్తూ పాలన చేద్దాం తప్పితే ప్రజల కోసం మనకి అవసరం లేదు. అనే రీతిలో వీళ్ల పాలన ఉన్నది. తప్పితే వీళ్ల వల్ల వల్ల ఒరిగింది. ఏమీ లేదు అని రాబోయే రోజులలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడం తథ్యం వచ్చిన వెంటనే ఈ హామీలను నెరవేరుస్తామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో నకిరేకల్ ఇంచార్జ్ నకరికంటి మొగులయ్య. జిల్లా కార్యదర్శి తాటిపాముల శ్రీకృష్ణ, స్టేట్ కౌన్సిల్ నెంబర్ వనం అంజయ్య బిజెపి సీనియర్ నాయకులు మాదూరి ప్రభాకర్, సుభాష్ కట్ట యాదయ్య, యువ మోర్చా జిల్లా కార్యదర్శి అక్కినేని పెళ్లి సైదులు, పందెం పద్మా రెడ్డి, రాపోలు స్వామి, మండల ప్రధాన కార్యదర్శి జంగిలి సత్యనారాయణ, బెజ్జంకి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 19 న స్పోర్ట్స్ స్కూల్ ఎంపికలు.

- **మండల విద్యాధికారి శ్రీ పర్వతి సత్యనారాయణ.**

**తూప్రాన్ జూన్ 17 వెలుతురు న్యూస్ :**
ఈ నెల 19 న టి.జి.ఆర్.డబ్ల్యూ.యస్. తూప్రాన్ క్రీడా మైదానం నందు తెలంగాణ ప్రభుత్వ క్రీడా పాఠశాల, (స్పోర్ట్స్ స్కూల్) లో చేరుటకు విద్యార్థులకు ఎంపిక పోటీలు నిర్వహించడం జరుగుతుందని మండల విద్యాధికారి శ్రీ పర్వతి సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు ఈనెల 18 లోగా మండల వనరుల కేంద్రం, తూప్రాన్ నందు పేర్లు నమోదు చేరుకోవాలని తెలిపారు. ప్రస్తుతం 4వ తరగతి చదువుతూ 8 సంవత్సరాల లోపు వయసు కలిగి ఉండాలని తెలిపారు. 01.09 2016 నుండి 31.08.2017 లోపు జన్మించి ఉండాలని, క్రీడా పాఠశాల ఎంపికకు హాజరు కాబోయే విద్యార్థులు ప్రస్తుత పాఠశాల నుండి బోనాఫైడ్ సర్టిఫికెట్, స్టడీ సర్టిఫికేట్, యం.ఆర్.ఓ/ పంచాయతీ/ మున్సిపాలిటీ నుండి జారీచేసిన జనన నమోదు ధృవీకరణ పత్రం, 3వ తరగతి మార్కుల మెమో, ఆధార్ కార్డు, రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు వెంట తీసుకురావాలని తెలిపారు. క్రీడాకారులకు ఎత్తు, బరువు, 30 మీటర్ల ఫ్లయింగ్ స్టార్ట్, స్టాండింగ్ బోర్డు జంప్, 6 ఐ 10 మీటర్స్ షటిల్ రన్, వర్టికల్ జంప్, ఫ్లెక్సిబిలిటి టెస్ట్, 1కిలో మెడిసిన్ బాల్ పుట్, 800 మీటర్ల పరుగు నిర్వహించి ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. మండల స్థాయిలో ప్రతిభ చూపిన విద్యార్థులు జిల్లాస్థాయిలో జరిగే ఎంపికలలో పాల్గొనాల్సి ఉంటుందని మండల విద్యాధికారి శ్రీ పర్వతి సత్యనారాయణ తెలిపారు.

## ఫిట్నెస్ లేని స్కూల్ బస్సులను సీజ్ చేసిన పోలీస్ శాఖ రవాణా శాఖ అధికారులు.




**తూప్రాన్, జూన్, 17. వెలుతురు న్యూస్ :**
మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రవాణా శాఖ, పోలీస్ శాఖ సంయుక్తంగా పలు స్కూళ్ల లో తనిఖీలు చేసి ఫిట్నెస్ లేకుండా సరైన పత్రాలు లేని ఆరు స్కూల్ బస్సులు సీజ్ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శివానందం తెలిపారు. వివరాల్లోకి వెళితే ప్రస్తుతం స్కూళ్లు ప్రారంభం కావడంతో చిన్నారి విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రవాణా శాఖ ఏ ఎంవిఐ శ్రీనివాస్ రావు తో కలిసి మంగళవారం ఉదయం తూప్రాన్ లోని అభ్యాస స్కూల్ లో ఒక బస్సు, ఐడియల్ లో ఒక బస్సు, అక్షర స్కూల్లో ఒక బస్సు, ఒలంపియా ఇంటర్ నేషనల్ స్కూల్ లో 4 బస్సులను తనిఖీ చేసి సరైన పత్రాలు లేని అలాగే ఫిట్నెస్ లేని బస్సులను సీజ్ చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ ఐ శివానందం తెలిపారు.

## మల్కాపూర్ ఆదర్శ గ్రామంలో వైభవంగా గ్రామ దేవతల ఉత్సవాలు.



**తూప్రాన్ జూన్ 17 వెలుతురు న్యూస్ :-**
మెదక్ జిల్లా తూప్రాన్ మండలం మల్కాపూర్ ఆదర్శ గ్రామంలో నాలుగు రోజులపాటు కొనసాగనున్న గ్రామదేవతల జాతర ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా బొడ్రాయికి జలాభిషేకం, అమ్మవార్లకు బోనాల సమర్పణ, ఊరడమ్మకు, మహంకాలమ్మకు పోతరాజుల గావు రంగాలు, శివసత్తుల పూనకాల మధ్య ఉత్సవాలు అట్టహాసంగా కొనసాగుతున్నాయి. మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో అమ్మవార్లకు బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ మహదేవీ నవీన్, తాజా మాజీ ఉప సర్పంచ్ ఆంజనేయులు గౌడ్, ఎంపీటీసీ పంజాల వెంకటమ్మ,మాజీ సర్పంచులు జిన్నస్వామి, మామిల్ల నరసింహులు, పుష్పలత భూపాల్, గ్రామ పెద్దలు పిట్ల చంద్రం, పాప నరసింహులు, జిన్న వెంకటేష్, జింక శేఖర్, జిన్నా బాలయ్య జిన్న రమేష్, జిన్న కృష్ణ,కాస సత్యం, శ్రీధర్, అశోక్, తిరుపతి, గ్రామస్తులు మహిళలు పాల్గొన్నారు.

## ప్రైవేట్ స్కూల్లో అధిక ఫీజులు తగ్గించాలి

- **ఎస్.ఎఫ్.ఐ మెదక్ జిల్లా తూప్రాన్ డివిజన్ కార్యదర్శి ఆంజనేయులు డిమాండ్.**




**తూప్రాన్, జూన్, 17 వెలుతురు న్యూస్ :**
మెదక్ జిల్లా తూప్రాన్ మండల కేంద్రంలో ఉన్నటువంటి ఐడియల్, అక్షర స్కూల్, శ్రీ చైతన్య స్కూల్ యాజమాన్యం అక్రమంగా పాఠ్యపుస్తకాలు యూనిఫామ్ అమ్ముతున్నారని అలాగే ఏలాంటి పర్మిషన్ లేకుండా పుస్తకాలను యూనిఫాములకు పది నుంచి 15000 వరకు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. శ్రీ చైతన్య స్కూల్, అక్షర స్కూల్, ఇతర ప్రైవేట్ స్కూల్స్ పేరుతో మాత్రమే పాఠ్య పుస్తకాలను యూనిఫాం లను పాఠశాలలోనే ఆమ్ముతూ 10 నుంచి 15,000 వసూలు చేస్తున్నారు అని అన్నారు. అలాగే స్కూల్ బ్యాగ్స్ ఇతర పుస్తకాలను స్కూల్లో పెట్టుకొని విక్రయిస్తున్నారు. ఇందుకు మొత్తంగా పాఠశాలలో లక్షల రూపాయలు వసూలు చేస్తున్న స్కూళ్లు పై చర్యలు తీసుకుంటూ సీజ్ చేయాలని ఎస్.ఎఫ్.ఐ మెదక్ జిల్లా కమిటీ డిమాండ్ చేశారు. ప్రైవేట్ స్కూళ్లు వ్యవహారం పై జిల్లా కలెక్టర్ కు, జిల్లా విద్యా శాఖ అధికారికి సైతం చర్య తీసుకోవాలని వినతి పత్రం అందజేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి-బనకచర్లపై కీలక నిర్ణయం

- **నేడు ఎంపిలతో ప్రభుత్వం సమావేశం**
- **మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడి**

**హైదరాబాద్,జూన్ 17( వెలుతురు):**
గోదావరి–బనకచర్ల లింక్‌ప్రాజెక్టు విషయంలో వపక్షాల నుంచి విమర్శలు వస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తదుపరి అనుసరించాల్సిన కార్యాచరణ కోసం తెలంగాణ ఎంపీలతో రాష్ట్ర ప్రభుత్వం సమావేశం ఏర్పాటు చేసింది. బుధవారం సాయంత్రం 4 గంటలకు సమావేశం నిర్వహించనున్నట్లు నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారని, రాష్ట్రానికి చెందిన కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌ను గౌరవ అతిథులుగా ఆహ్వానించినట్లు చెప్పారు. కాంగ్రెస్‌తోపాటు భాజపా, భారాస, మజ్లిస్ పార్టీలకు చెందిన లోక్‌సభ, రాజ్యసభ ఎంపీలకు లేఖలు రాయడంతోపాటు స్వయంగా ఫోన్ చేసిన ఆహ్వానించామని తెలిపారు. 'ట్రైబ్యునల్, చట్టాలకు విరుద్ధంగా ఏపీ ప్రభుత్వం చేపట్టిన గోదావరి–బనకచర్ల ప్రాజెక్టుపై కేంద్ర ప్రభుత్వానికి అభ్యంతరాలు తెలిపాం. సీఎం రేవంత్‌రెడ్డి, నేను లేఖలు రాశాం. జల శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌ను కూడా కలిశాం. ఏపీ ప్రతిపాదిస్తున్న ఈ ప్రాజెక్టు తెలంగాణ ప్రజల నీటి హక్కులపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. ప్రస్తుతం కేంద్ర జల సంఘం వద్ద ఉన్న గోదావరి–బనకచర్ల ప్రీఫీజిబిలిటీ నివేదికను తిరస్కరించాలని కోరాం. ఈ అంశాలను దృష్టిలో ఉంచుకొని తదుపరి కార్యాచరణ తీసుకోవడానికి గురువారం ఎంపీలతో సమావేశమై అందరి అభిప్రాయాలు తీసుకోవాలని నిర్ణయించాం'అని ఉత్తమ్ తెలిపారు.

# ప్రైవేట్ పాఠశాల వద్దు - ప్రభుత్వ పాఠశాలలు ముద్దు.

- **ఉచితం కాదు నాణ్యమైన విలువలతో కూడిన విద్య.**
- **తన కొడుకును గవర్నమెంట్ స్కూల్ లో చేర్పించిన గవర్నమెంట్ టీచర్.**
- **అభినందించిన ఎంఈఓ పర్వతి సత్యనారాయణ.**



**తూప్రాన్, జూన్, 17. (వెలుతురు):**
ప్రైవేట్ పాఠశాల వద్దు – ప్రభుత్వ పాఠశాలలు ముద్దు అంటూ తన కొడుకును గవర్నమెంట్ స్కూల్ లో కొప్పులపల్లి గవర్నమెంట్ హిందీ పండిత్ మహేష్ గౌడ్ తన కుమారుడు అభిషేక్ గౌడ్ ను 8వ తరగతిలో చేర్పించాడు. ఈ విషయంలో స్పందించిన తూప్రాన్ ఎం.ఈ.ఓ పర్వతి సత్యనారాయణ ప్రభుత్వ పాఠశాల హిందీ పండిత్ మహేశ్ గౌడ్ ను అభినందించారు. ఈ సందర్భంగా ఎం.ఈ.ఓ మాట్లాడుతూ మారుతున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించేందుకు ఈ విద్యా సంవత్సరం నుండి తూప్రాన్ బాలుర ఉన్నత పాఠశాలలో అన్ని రకాల ఏ1 కంప్యూటర్ కోర్సులను ప్రారంభించినట్లు తెలిపారు. అన్ని విధాల మౌలిక సదుపాయాలు కల్పించినట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు అనగానే ఉచితం కాదు నాణ్యమైన విలువలతో కూడిన విద్య అందించే విద్యాలయాలను ఈ సందర్భంగా ఆయన గట్టిగా నొక్కి వాక్కానించారు. తూప్రాన్ మండలంలో ప్రైవేట్ పాఠశాలలో చదివిస్తున్న విద్యార్థుల తల్లి దండ్రులు గమనించి అద్భుతమైన ఫలితాలతోపాటు భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడానికి ఇదే మంచి తరుణం అని అందుకే కనివిని ఎరుగని విధంగా తమ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని పిలుపునిచ్చారు. విద్య లో సమూల మార్పు తీసుకురావడానికి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తూప్రాన్ మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో పని చేస్తున్న ప్రతిభావంతులైన ప్రభుత్వ ఉపాధ్యాయులు అంకితభావంతో లక్ష్య సాధన కోసం విశేష కృషి చేస్తున్నారని కితాబిచ్చారు. అందుకే ఆలస్యం చేయకుండా నాణ్యమైన విద్య, వ్యక్తిగత శ్రద్ధ, అంకితభావం, ఆహ్లాదకరమైన పచ్చని వాతావరణం, విశాలమైన తరగతి గదులు, శిక్షణ పొందిన నిష్ణాతులైన, నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులు, వాష్ రుములు, టాయిలెట్లు, మినరల్ వాటర్, భోజనం, ప్రత్యేక తరగతులు అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించి విద్యార్థుల బాగోగులు చూస్తూ ఉన్నతంగా తీర్చిదిద్దాలనే సంకల్పం తో పనిచేస్తున్న ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని ఎం.ఈ.ఓ పర్వతి సత్యనారాయణ కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీహెచ్ ఎస్ బాలుర పాఠశాల హెడ్మాస్టర్ సత్యనారాయణ, కొప్పులపల్లి హిందీ పండిత్ మహేశ్ గౌడ్, విద్యార్థి అభిషేక్ గౌడ్, డాటాఎంట్రీఆపరేటర్ స్వామి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లపై బిల్లు ఆమోదానికి కేంద్రంపై ఒత్తిడి తీవ్ర తరం

### కీలక ప్రకటన చేసిన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

- **జూలై 17న రాష్ట్ర వ్యాప్తంగా రైల్ రోకో కార్యక్రమానికి పిలుపునిచ్చిన ఎమ్మెల్సీ కవిత.**
- **అన్ని బీసీ సంఘాల నాయకులను కలుపుకొని రైల్ రోకో చేస్తాం.**
- **ఢిల్లీ పాలకులకు తెలంగాణ బీసీల పౌరుషాన్ని చాటుతాం.**
- **ఢిల్లీ పాలనలకు సెగ తాకేలా రైల్ రోకో ఉంటుంది.**
- **42 శాతం రిజర్వేషన్లు కల్పించకుండా ఎన్నికలు నిర్వహించనివ్వబోవం.**
- **బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు సీనియరు హైకోర్టు న్యాయవాదులు కొట్యల యదగిరి ఏర్పటు చేసిన**
- **తెలంగాణ జాగృతి, యూపీఎఫ్ ఆధ్వర్యంలో ఉమ్మడి మెదక్ జిల్ల బీసీ రౌండ్ టేబుల్ సమావేశం.**




**మెదక్ జూన్ 17 వెలుతురు న్యూస్ :**
సీనియర్ నాయకులు హైకోర్టు న్యాయవాది కొట్టాల యాదగిరి సమక్షంలో , తెలంగాణ జాగృతి యూపీఎఫ్ ఆధ్వర్యంలో ఉమ్మడి మెదక్ జిల్లా బీసీ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ కవిత, బీసీ సంఘం ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు. మెదక్ జిల్లా కేంద్రంలో బీసీ రౌండ్ టేబుల్ సమావేశంలో ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ జులై 17న రాష్ట్రవ్యాప్తంగా రైలు రోకో కార్యక్రమాన్ని బీసీ విద్యార్థులు, మహిళలు ఈ ఉద్యమంలో పెద్ద ఎత్తున కలిసిరావాలి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనకు తెలంగాణ జాగృతి పోరాటం చేస్తోంది తెలంగాణ జాగృతి, యూపీఎఫ్ ఒత్తిడితోనూ అసెంబ్లీలో ప్రభుత్వం మూడు బీసీ బిల్లులు పెట్టింది వార్డు మెంబర్, సర్పంచ్ లు కాని అనేక కులాలు బీసీల్లో ఉన్నాయి. అసెంబ్లీ గడప తొక్కని అనేక కులాలు ఉన్నాయి. రాజకీయ అవకాశాల్లో బీసీ మహిళల పరిస్థితి మరింత దారుణంగా ఉంది. మహిళా రిజర్వేషన్లలో బీసీలకు ఉప కోటా ఉండాలి ఇది రాజకీయ వేదిక కాదు... ఇది మానవ హక్కులు, సామాజిక హక్కులు వేదిక సమాజంలో 56 శాతం జనాభాకు సంబంధించి హక్కులు కోరుతుంటే అవి మానవ హక్కులు కావా ? ఇప్పుడు మాట్లాడాల్సిన సందర్భం వచ్చింది... కాబట్టి అందరూ కలిసికట్టుగా హక్కుల కోసం పోరాటం చేయాలి సరైన సమయంలో జాగృతి మాట్లాడింది కాబట్టి అసెంబ్లీలో మూడు బిల్లులు వచ్చాయి. అదే స్ఫూర్తితో బీసీ బిల్లులను కేంద్రం ఆమోదించేలా పోరాటం చేయాల్సిన అవసరం ఉంది. ఢిల్లీకి బిల్లు పంపించి కాంగ్రెస్ ప్రభుత్వం చేతులుదులుపుకుంది మెదక్ బీజేపీ ఎంపీ రఘునందన్ రావు బీసీ బిల్లు గురించి ఒక్క రోజు కూడా మాట్లాడలేదు రఘునందన్ రావు బీసీల కోసం ఎందుకు మాట్లాడడం లేదు ? కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం బీసీ బిల్లును ఎందుకు ఆమోదించడం లేదని ప్రతీ ఒక్కరు రఘునందన్ రావును ప్రశ్నించాలి అని కులగణన వివరాలను కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామ పంచాయతీల వారీగా ప్రకటించాలి రౌండ్ టేబుల్ సమావేశానికి రానివ్వకుండా బీసీ నాయకులను మెదక్ లో కొంత మంది బెదిరించే ప్రయత్నం చేశారు దిన్ని బట్టే వాళ్లు భయపడుతున్నారని అర్థమవుతోంది. ఈ కార్యక్రమంలో యువజన జాగృతి రాష్ట్ర అధ్యక్షులు సంపత్ గౌడ్, జాగృతి నాయకులు హరి శంకర్ ,రాహుల్ రెడ్డి, నరేష్, బిసిసంక్షేమ సంఘంనాయకులు , మాజీ సర్పంచులు ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

## ఈ భూమే మా ఆధారం కందకాలు తీయొద్దు..

### జెసిబిని,ఫారెస్ట్ అధికారులను అడ్డుకున్న మహిళా రైతులు..





**ఇనుగుర్తి, వెలుతురు జూన్ 17:**
ఏండ్లుగా సాగు చేసుకుంటున్నాం.. ఈ భూమి మా ఆధారం.. ఫారెస్ట్ అధికారులు జెసిబి యంత్రాలతో కందకాలు తీయవద్దంటూ జెసిబి తో పాటు ఫారెస్ట్ అధికారులను అడ్డుకున్న ఘటన మానుకోట జిల్లా ఇనుగుర్తి మండలం పాత తండా లో మంగళవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. ఇనుగుర్తి సెక్షన్ సౌత్ బీట్ పరిధిలోని కంపార్ట్మెంట్ నెం.1149లో ఫారెస్ట్ భూమిని ఆక్రమించకుండా ఫారెస్ట్, అటవీ అభివృద్ధి సంస్థ అధికారులు సంయుక్త ఆధ్వర్యంలో జెసిబి సహాయంతో కందకాలు తవ్వించే పని ప్రారంభించారు. దీంతో సంబంధిత గిరిజన మహిళ పురుష రైతులు తాము చాలా సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న పోడు భూమికి కందకాలు తీయడమేంటని అడ్డుకున్నారు. జెసిబి కి అడ్డుగా పడుకుని ట్రెంచ్ తీయవద్దన్నారు. మా పొట్ట కొట్టొద్దని వేడుకున్నారు. దీంతో పోలీసులు ఘటన స్థలానికి చేరుకున్నారు.హక్కు పత్రాలు ఉంటే వారం రోజుల్లో చూపించాలని చెప్పారు.దీంతో తాత్కాలికంగా ట్రెంచ్ పనులు ఆపివేశారు. కాగా ఫారెస్ట్ డివిజనల్ మేనేజర్ మాధవి మాట్లాడుతూ.. గతంలో ఇదే సమస్యపై పలుమార్లు నోటీసులు ఇచ్చామని,హక్కు పత్రాలు చూపించాలని కోరినప్పటికీ పట్టించుకోలేదని చివరికి నకిలీ పత్రాలు చూపించారన్నారు.

## సిఎం రేవంత్ రెడ్డిని కలిసిన మంత్రి వివేక్

- **కుటుంబ సమేతంగా మర్యాదపూర్వకంగా భేటీ**



**హైదరాబాద్,జూన్ 17( వెలుతురు):**
జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మంత్రి వివేక్ వెంకటస్వామి కుటుంబ సమేతంగా మర్యాదపూర్వకంగా కలిశారు. సీఎం రేవంత్ రెడ్డి దంపతులకు వివేక్ వెంకటస్వామి దంపతులు శాలువా కప్పి సత్కరించారు. సీఎంకు పుష్పగుచ్ఛం అందజేసి కేబినెట్‌లో అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎంతో మంత్రి వివేక్ వెంకటస్వామి ముచ్చటించారు. సీఎం కూడా కాకా వెంకట స్వామితో తనకు ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణతో పలు విషయాలను సీఎం రేవంత్ రెడ్డి పంచుకున్నారు. రాష్ట్ర ఎకానమీకి అత్యంత కీలకమైన మైనింగ్ శాఖ బాధ్యతలను మంత్రి వివేక్ వెంకటస్వామికి సీఎం రేవంత్ రెడ్డి కేటాయించిన సంగతి తెలిసిందే. గనుల ద్వారా రాష్ట్ర ఆదాయాన్ని పెంచడంతో పాటు కార్మికుల సంక్షేమం, ఉపాధి, శిక్షణ కార్యక్రమాల నిర్వహణ లాంటి కీలక బాధ్యతలు ఆయనకు అప్పగించారు. వివేక్‌కు ఉన్న అనుభవం, రాజకీయ నేపథ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ శాఖలను కేటాయించారు.

# ఆకుతోట బర్త్ డే వేళ.. వెల్లివిరిసిన సేవా కార్యక్రమాలు.

### పేదలకు నగదు,స్టూడెంట్స్ కు స్టేషనరి,షూ పంపిణీ

**నెల్లికుదురు, వెలుతురు జూన్ 17:**
సమాజ సేవకులు,దయార్ద్ర హృదయులు కాంగ్రెస్ మండల యువనేత ఆకుతోట సతీష్ జన్మదిన వేడుకలు పురస్కరించుకుని మంగళవారం కండల కేంద్రం నెల్లికుదురుతో పాటు వివిధ గ్రామాల్లో సేవా కార్యక్రమాలు వెల్లి విరిషయి. పార్టీ నాయకులు, అభిమానుల ఆధ్వర్యంలో నెల్లికుదురులో కేక్ కట్ చేసి,మిఠాయిలు పంచి ఘనంగా నిర్వహించారు.అనంతరం పలు గ్రామాలలోని పాఠశాలల్లో 300 మంది బాల బాలికలకు నోట్ బుక్స్,స్టేషనరీ 100మందికి షూలు పంపిణీ చేశారు.సొంతూరు రామన్నగూడెం లోని పేదలకు ఆర్థిక సహాయం చేశారు.పేద విద్యార్థికి నగదు అందజేసి,ఉన్నత చదువుకు సహకరిస్తానని సతీష్ ప్రకటించారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు కార్యకర్తలు సతీష్ కలకాలం ఆరోగ్యంగా ఉంటూ,ప్రజాసేవ కోసం ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు.ఆకుతోట మాట్లాడుతూ.. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతానని,తన బర్డే వేడుకలు జరిపిన,హాజరైన వారితోపాటు మండల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో జిల్లా,మండల,వివిధ గ్రామాల నాయకులు కాసం లక్ష్మారెడ్డి, జెల్లవెంకటేష్, దేవేందర్రెడ్డి, మద్దిరాజేష్, యాలాద్రి, ఎల్లారెడ్డి, సతీష్, వీరేందర్, లింగమూర్తి, మౌనేందర్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.





# సెల్‌ఫోన్, ల్యాప్‌టాప్ అందించండి

- ఫార్ములా కేసులో కెటిఆర్‌కు ఎసిబి ఆదేశం




**హైదరాబాద్,జూన్ 17( వెలుతురు):**
ఫార్ములా ఈ కార్ రేసు కేసులో ఎసిబి దూకుడు పెంచింది. ఈ కేసుకు సంబంధించి కెటిఆర్ సెల్‌ఫోన్, ల్యాప్‌టాప్ లను స్వాధీనం చేసుకునేందుకు సిద్ధమైంది. సోమవారం ఫార్ములా ఈ కేసులో ఎసిబి విచారణకు కెటిఆర్ హాజరైన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా ఎసిబి అధికారులు వేసిన పలు ప్రశ్నలకు కెటిఆర్ సమాధానాలు ఇచ్చారు. అనంతరం ఆయన వాగ్మూలాన్ని రికార్డు చేశారు. ఈ విచారణ అనంతరం కెటిఆర్ వాడిన సెల్‌ఫోన్, మ్యాక్‌బుక్, ట్యాబ్‌లో కీలక సమాచారం ఉందని ఎసిబి అధికారులు భావిస్తున్నట్లు సమాచారం. ఈ ఎలక్ట్రానిక్ పరికరాల నుంచే కెటిఆర్, అధికారులకు ఆదేశాలు ఇచ్చారని అనుమానిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో కెటిఆర్ సెల్‌ఫోన్, ల్యాప్‌టాప్ లను పరిశీలించేందుకు ఎసిబి నిర్ణయించింది. కెటిఆర్ ఇచ్చిన స్టేట్‌మెంట్ ఆధారంగా డాక్యుమెంట్లను రెడీ చేస్తున్న ఎసిబి అధికారులు.. రేపటిలోగా సెల్‌ఫోన్, ల్యాప్‌టాప్ అప్పగించాలని కెటిఆర్‌కు ఆదేశాలు జారీ చేశారు. ఈ క్రమంలో న్యాయ సలహా ప్రకారం నడుచుకుంటానని కెటిఆర్ పేర్కొన్నారు.

# భార్య కూతుళ్లకు నిత్య వేధింపులు

- తట్టుకోలేక రోకలిబండతో తండ్రినూ కూతురు దాడి
- తండ్రి హతమవ్వడంతో పోలీసుల కేసు నమోదు

**నిజామాబాద్,జూన్ 17( వెలుతురు):**
తల్లి, అక్కను మానసికంగా, శారీరకంగా వేధిస్తున్నాడని ఓ యువతి.. కన్న తండ్రిని హత్య చేసింది. నిత్యం నరకం చూపడాన్ని సహించలేక ఈ ఘాతుకానికి ఒడిగట్టింది. ఈ ఘటన నిజామాబాద్ జిల్లా నవిపేట్ మండలం ధర్మారంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన నర్సయ్య (54)కు ఇద్దరు కుమార్తెలు. పెద్ద కుమార్తె పెళ్లి అయి విడాకులు తీసుకుని పుట్టింట్లోనే ఉంటోంది. ఈ క్రమంలో నర్సయ్య.. తన భార్య, పెద్ద కుమార్తెతో తరచూ గొడవ పెట్టుకోవడమే కాకుండా శారీరకంగా హింసించేవాడు. మంగళవారం కూడా నర్సయ్య గొడవ పడటంతో తల్లికుమార్తెలిద్దరూ ఇంట్లో నుంచి వెళ్లిపోయారు. ఇంటికి వచ్చిన చిన్న కుమార్తెతో నర్సయ్య అసభ్యంగా ప్రవర్తించాడు. దీంతో విసిగిపోయిన ఆమె రోకలి బండతో తండ్రి తలపై మోది హత్య చేసింది. సమీప బంధువు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. ఆమెను అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు.

# ఒకేరోజు ఏడు ఎయిర్ ఇండియా విమానాల రద్దు

- సాంకేతిక కారణాలతో రద్దు చేసినట్లు వెల్లడి



**న్యూఢిల్లీ,జూన్ 17( వెలుతురు):**
అహ్మదాబాద్ ఎయిర్ ఇండియా దుర్ఘటన తర్వాత, మంగళవారం ఏకంగా 7 విమానాలను రద్దు చేశారు. రద్దు చేసిన విమానాల్లో 6 బోయింగ్ 787-8 డ్రీమ్‌లైన్ విమానాలు ఉన్నాయి. ఇటీవల, అహ్మదాబాద్ లో ప్రమాదానికి గురైంది ఈ రకం విమానమే. ముందుగా, సాంకేతిక లోపాల కారణంగా అహ్మదాబాద్ -లండన్, ఢిల్లీ-పారిస్ విమానాలను మంగళవారం రద్దు చేశారు. దీని తర్వాత, లండన్-అమృత్‌సర్, బెంగళూర్-లండన్ విమానాలు కూడా రద్దయ్యాయి. మా ప్రయాణీకులకు కలిగిన అసౌకర్యానికి మేము చింతిస్తున్నాము మరియు వీలైనంత త్వరగా వారిని వారి గమ్యస్థానానికి చేర్చడానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నాము. మేము హోటల్ వసతిని అందిస్తున్నాము. ప్రయాణీకులు రద్దు చేసుకుంటే ఉచిత రీషెడ్యూలింగ్‌పై పూర్తి వాపసులను కూడా అందిస్తున్నాము‘ అని ఎయిర్ ఇండియా ఒక ప్రకటనలో తెలిపింది. గత వారం అహ్మదాబాద్ నుంచి లండన్ వెళ్తున్న ఎయిరిండియా విమానం టేకాఫ్ అయిన కొన్ని క్షణాలకే కుప్పకూలింది. ఈ ప్రమాదంలో విమానంలో 242 మందిలో ఒకరు మినహా అందరూ ప్రాణాలు కోల్పోయారు. విమానం డాక్టర్స్ హాస్టల్‌పై కుప్పకూలడంతో నేలపై చుట్టుపక్కల ఉన్న 33 మంది వరకు మరణించారు.

# జూబ్లీహిల్స్‌కు ఇప్పుడే ఉపఎన్నిక ఉండకపోవచ్చు

- సీఈఓ సుదర్శన్ రెడ్డి వెల్లడి




**హైదరాబాద్,జూన్ 17( వెలుతురు):**
హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు ఇప్పట్లో నోటిఫికేషన్ ఉండకపోవచ్చని, రెండు, మూడు రాష్ట్రాల్లో ఖాళీ అయిన అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికల నోటిఫికేషన్ ఇప్పటికే వచ్చిందని సీఈఓ సుదర్శన్ రెడ్డి తెలిపారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నోటిఫికేషన్ ఇప్పుడే ఉండకపోవచ్చని తెలిపారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానం ఖాళీ అయినట్లు అసెంబ్లీ తమకు గెజిట్ పంపించిందని గుర్తుచేశారు. ఆ గెజిట్ తాము యథాతథంగా కేంద్ర ఎన్నికల సంఘానికి పంపించామని అన్నారు. జూబ్లీహిల్స్‌లో డిసెంబర్ వరకు కొత్త ఎమ్మెల్యే ఎన్నిక జరగాలని సీఈవో సుదర్శన్ రెడ్డి తెలిపారు. కేంద్ర ఎన్నికల సంఘం చాలా సంస్కరణలను తీసుకువస్తోందని తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి తెలిపారు. బూత్ లెవెల్ ఏజెంట్స్, ఈఆర్ఓలతో ఇంటరాక్ట్ కార్యక్రమాలు చేపడుతోందని అన్నారు. వీరికి ట్రైనింగ్ కార్యక్రమాలు నిర్వహిస్తోందని వివరించారు. పోలింగ్ స్టేషన్‌లలో మినిమం ఓటర్ల సంఖ్యను 1200కు కుదించిందని గుర్తుచేశారు. పోలింగ్ కేంద్రం వద్ద ఆంక్షలను 200 మీటర్ల నుంచి కిలో మీటర్ వరకు పెంచిందని వెల్లడించారు సీఈఓ సుదర్శన్ రెడ్డి. పోలింగ్ కేంద్రానికి కిలోమీటర్ వరకు పార్టీలు ప్రచారం చేయడానికి వీలు లేదని సీఈఓ సుదర్శన్ రెడ్డి అన్నారు. పోలింగ్ సెంటర్స్ వద్ద ఇక నుంచి మొబైల్ ఫోన్స్ కోసం డిపాజిట్ ఫెసిలిటీని ఏర్పాటు చేసిందని తెలిపారు. ఈనెల(జూన్) 26, 27 తేదీల్లో తెలంగాణ రాష్ట్ర ఃఒం, ఃఒక్షలకు ఢిల్లీలో కేంద్ర ఎన్నికల సంఘం ట్రైనింగ్ ఇస్తోందని చెప్పారు. నేషనల్ లెవెల్ లీగల్ కాన్ఫరెన్స్ కోసం ముగ్గురు న్యాయవాదులకు శిక్షణ ఇస్తోందని అన్నారు. రూరల్‌లో 87శాతం, అర్బన్‌లో 67శాతం ఓటర్, ఆధార్ కార్డ్ లింక్ జరిగిందని సీఈఓ సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు.

# పేదల విద్యాభివృద్ధికి రిలయబుల్ ట్రస్ట్ సహకారం



















**కుకునూరుపల్లి వెలుతురు (సిద్దిపేట జిల్లా) జూన్ 17:**
నిరుపేద అనాథ పిల్లల విద్యాభివృద్ధికి వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకు రిలయబుల్ ట్రస్టు చేస్తున్న సేవ అభినందనీయమని రాష్ట్ర ఫుడ్ కమిషన్ మెంబర్ వి. ఆనంద్ తెలిపారు. సిద్దిపేట జిల్లా కుకునూరుపల్లి మండలం ఎల్లాయిపల్లి లోని విజయలక్ష్మి మెమోరియల్ స్టోన్ బ్రిడ్జి స్కూల్ లో ఆశ్రయం పొందుతున్న 250 మంది విద్యార్థుల పోషణకు , విద్యాభ్యాసానికి రిలయబుల్ ట్రస్ట్ ద్వారా సమకూర్చిన రూ. ఆరు లక్షల విలువైన నిత్యవసర సరుకులు, పాఠ్య పుస్తకాలు, రాత పుస్తకాలు ఆట వస్తువులు, ఫ్యాన్లు దుస్తులు కుర్చీలు కార్పెట్లు తువాళ్లు తదితర వస్తువులను ఆయన చేతుల మీదుగా మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, అన్నదానం, విద్యాదానం ఎంతో గొప్ప వని అన్నారు. అన్నానికి అక్షరాస్యతకు దూరంగా ఉన్న నిరుపేదలను గుర్తించి వారి అభివృద్ధికి రిలయబుల్ ట్రస్టు సహాయం అందిస్తున్నందుకు అభినందించారు. మండల విద్యాధికారి సత్తయ్య మాట్లాడుతూ, విద్యార్థుల సంక్షేమానికి, పాఠశాలల అభివృద్ధికి రిలయబుల్ ట్రస్ట్ సహకారం అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. రిలయబుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ తుపాకుల రవి మాట్లాడుతూ, అవసరంలో , బాధలో ఉన్నవారిని ఆదుకుంటే వారికి సేవ చేస్తే దేవుడు ఎంతో సంతోషిస్తాడని, వారిపై కరుణ చూపిస్తాడని అన్నారు. తాను మరికొందరు మిత్రులు కలిసి రిలయబుల్ ట్రస్టు స్థాపించామని చెప్పారు. తాము సంపాదించిన దాంట్లో కొంత డబ్బును సేవా కార్యక్రమాలకు వినియోగిస్తున్నామని వెల్లడించారు. కరోనా కల్లోల సమయంలో వేల మందికి ఆహార పొట్లాలు, నిత్యావసర సరుకులు పంపిణీ చేశామని చెప్పారు. ములుగు ప్రాంతంలో వరద బాధితులకు మంత్రి సీతక్కతో కలిసి సహాయ కార్యక్రమాలు చేపట్టామన్నారు. హైదరాబాదులో కుష్టు రోగులకు, యాదాద్రి భువనగిరి జిల్లాలో అనాధ, మానసిక వికలాంగులకు, కండర క్షీణత బాధితులకు నిత్యవసర సరుకులు అందించామని, ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు నోట్ బుక్స్ పుస్తకాలు ఆట వస్తువులు పెన్నులు బ్యాగులు పంపిణీ చేసి పేద పిల్లలు చదువుకునేలా ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. దాతల సహకారాన్ని వినియోగించుకొని ఉన్నత స్థానానికి ఎదగాలని, ఈ సహాయాన్ని గుర్తుంచుకొని భవిష్యత్తులో మీరు సైతం పదిమందికి సహాయపడాలని కోరారు. కార్యక్రమంలో స్టోన్ బ్రిడ్జ్ స్కూల్ వ్యవస్థాపకుడు కలెబ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసి చెంచు గిరిజనుల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు తయారు చేయాలి

## అత్యంత పేద కుటుంబాల గుర్తింపు



చెంచు గిరిజన మహిళా సంఘాల సభ్యులతో సెర్ప్ సంస్థ డైరెక్టర్ దివ్య దేవరాజన్, బృందం

**వెలుతురు న్యూస్, అమ్రాబాద్ జూన్ 17:**
చెంచు గిరిజనుల జీవన శైలిపై పరిశీలన, చేయాలని మహిళా సమైక్య సంఘాలతో సమావేశం, నిర్వహించారు. అణగారిన వర్గాల, పేదల అభ్యున్నతి కోసం పనిచేయాలని సంకల్పించుకోని, నిజమైన పేదవారినే గుర్తించాలని బంగ్లాదేశ్ ప్రపంచ అభివృద్ధి సంస్థ, పేదరిక నిర్మూలన సాధికారత మిషన్ సభ్యులు పి ఉషారాణి, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ అన్నారు. బంగ్లాదేశ్ ప్రపంచ అభివృద్ధి సంస్థ, పేదరిక నిర్మూలన సాధికారత మిషన్ (%దీ=ూజ-ఖూచీ=వీ%) సభ్యులు, కేంద్ర ప్రభుత్వ అధికారులు, తెలంగాణ రాష్ట్ర గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ కలిసి అమ్రాబాద్, పదర మండలాల్లో అత్యంత పేదరికంతో బాధపడుతున్న కుటుంబాల పరిస్థితిని పరిశీలించారు. నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం పదర, అమ్రాబాద్ మండలాల పరిధిలోని 15 గ్రామాల్లో చేపట్టిన అత్యంత పేదరికాన్ని అనుభవిస్తున్న 440 కుటుంబాల గుర్తింపు ప్రక్రియను క్షేత్రస్థాయిలో మంగళవారం సందర్శించి పరిశీలించిన కేంద్ర ప్రభుత్వ అధికారులు, బంగ్లాదేశ్ ప్రపంచ అభివృద్ధి సంస్థ, పేదరిక నిర్మూలన సాధికారిత మిషన్ సభ్యులు మంగళవారం నాగర్ కర్నూల్ జిల్లాలో నిరుపేద కుటుంబాల గుర్తింపు ప్రక్రియను పరిశీలించారు. అమ్రాబాద్ మండలం మన్ననూరు గ్రామపంచాయతీ పరిధిలోని మల్లాపూర్ పెంట, వెంకటేశ్వర్ల బావి (చౌట్టగూడెం ) అమ్రాబాద్ , పదరా మండలాల మహిళా సమైక్య సభ్యులతో గ్రామీణ అభివృద్ధి భారత మంత్రిత్వ శాఖ జైన్ జాయింట్ డైరెక్టర్ స్మృతి చరణ్, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, తెలంగాణ రాష్ట్ర గ్రామీణ నిరుపేద నిర్మూలన సంస్థ డైరెక్టర్ దివ్య దేవరాజన్, లతో కలిసి కేంద్ర ప్రభుత్వ అధికారులు, సంస్థ సభ్యులు మన్ననూరు రైతు వేదికలో సమావేశమయ్యారు. నిరుపేదల సంక్షేమమే ధ్యేయంగా, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి పేద ప్రజల కు అందేలా అన్ని శాఖల అధికారులు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. గత ఆరు మాసాలుగా పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టి అమ్రాబాద్, పదర మండలాల్లోని 15 గ్రామాల్లో సమైక్య మహిళా సంఘాల ఆధ్వర్యంలో గుర్తించిన 440 అత్యంత పేదరికంతో జీవిస్తున్న ప్రజల ఆర్థిక అభ్యున్నతికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఇప్పటివరకు ఆధార్ కార్డు, రేషన్ కార్డులు, లేని పేదలకు వెంటనే మంజూరు చేయాలని,



సమావేశంలో పాల్గొన్న బంగ్లాదేశ్ ప్రపంచ అభివృద్ధి సంస్థ సభ్యులు

అధికారులే ప్రత్యేకంగా నమోదు ప్రక్రియను చేపట్టి వారికి వెంటనే అందజేయాలని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ.... జిల్లా యంత్రాంగం నుండి జిల్లాలో గుర్తించిన నిరుపేదలకు అన్ని సంక్షేమ పథకాలను అమలు చేసి రానున్న రెండు సంవత్సరాల్లోనే వారి అభ్యున్నతికి జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందని తెలిపారు. నేడు పర్యటించిన మల్లాపూర్ పెంట చౌట్టగూడెంల్లో గుర్తించిన సమస్యలను తక్షణమే పరిష్కరించేలా డిఆర్డిఏ, జిల్లా పౌరసరఫరాల శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. రేషన్ కార్డు లేని కుటుంబాల వివరాలను సేకరించి నూతన రేషన్ కార్డుల నమోదు ప్రక్రియను మీ సేవలో కూడా రెవిన్యూ , పౌరసరఫరాల అధికారులే నమోదు చేసి వెంటనే మంజూరు చేయించాలని కలెక్టర్ ఆదేశించారు. చెంచు గిరిజనుల గ్రామాలలోని కుటుంబాల సభ్యులకు గ్రామీణ ఉపాధి హామీ పథకం జాబ్ కార్డులను వెంటనే మంజూరు చేయాలని, పిడి డిఆర్డిఏ చిన్న ఓబులేసు కలెక్టర్ ఆదేశించారు. ప్రపంచ అభివృద్ధి సంస్థ, పేదరిక నిర్మూలన సభ్యులు పి ఉషారాణి మాట్లాడుతూ.... నిరుపేదల అభ్యున్నతికి ప్రభుత్వ శాఖల అధికారులు మహిళా సంఘాల సభ్యులు కృషిచేసి రానున్న 2 సంవత్సరాల్లో పేదల జీవితాల్లో అభ్యున్నతి సాధించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆమె సూచించారు. జిల్లాలో జిల్లా యంత్రాంగం తీసుకున్న చర్యలపై ఆమె సంతృప్తిని వ్యక్తం చేశారు. అంతకుముందు మల్లాపూర్ పెంట, చౌట్టగూడెంలను సందర్శించి అడవిలో జీవిస్తున్న చెంచుల జీవనస్థితిగతులు ఆర్థిక వనరులు, అడవిలో దొరికే ఉత్పత్తుల వినియోగం తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గ పరిధిలోని అమ్రాబాద్ మండలం మన్ననూరు గ్రామంలోని రైతు వేదికలో అమ్రాబాద్, పదర మండలాల మహిళా సమైక్య సంఘాల ప్రతినిధులతో రాష్ట్ర గ్రామీణా పేదరిక నిర్మూలన సంస్థ డైరెక్టర్ దివ్య దేవరాజన్, నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ లతో కలిసి కేంద్ర ప్రభుత్వం బృందం మహిళల జీవనోపాదులు, ఆర్థిక అంశాలపై సమావేశం నిర్వహించారు. చెంచుల అభ్యున్నతికి ప్రణాళికలు రూపొందించటం, అటవీ ఉత్పత్తులపై ఆధారపడి జీవనం సాగించే వారికి ఏ రకంగా ఆర్థికంగా వెసులుబాటు ఉంటుందనేది సర్వే అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. చెంచుల అవసరాలను గుర్తించటం, ఉపాధి అవకాశాలను కల్పించడంతో పాటు, వివిధ అంశాలపై సమావేశంలో సమీక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దేవ సహాయం, పిడి డిఆర్డిఏ చిన్న ఓబులేసు, డిప్యూటీ సిఈఓ గోపాల్ నాయక్, అమ్రాబాద్ మండల ప్రత్యేక అధికారి డాక్టర్ రజిని, వివిధ శాఖల జిల్లా అధికారులు మహిళా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



చెంచు గిరిజన మహిళా సంఘం అధ్యక్షురాలు తొ మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్

# వంచనల చరిత్రతో నిండిన కాంగ్రెస్ – రాజ్యాంగ రక్షణ పేరుతో కొత్త మాయాజాలం?

**భారత రాజ్యాంగం కేవలం న్యాయపరమైన పుస్తకం కాదు - అది సామాజిక న్యాయానికి ప్రాతినిధ్యం వహించే ధృవపత్రం. దళితులు, గిరిజనులు, బీసీలు, మైనారిటీలు వంటి వర్గాలకు సమాన అవకాశాలు కల్పించడంలో ఇది ఆధారస్తంభం. అలాంటి రాజ్యాంగాన్ని రక్షించాల్సిన బాధ్యత అధికారంలో ఉన్నవారిపైనే అత్యధికంగా ఉంటుంది, ఎందుకంటే వారు తీసుకునే నిర్ణయాలే ప్రజల జీవితాలను ప్రభావితం చేస్తాయి.కాంగ్రెస్ పార్టీ దాదాపు 50 సంవత్సరాలకుపైగా దేశాన్ని పాలించింది. అయితే ఈ సమయంలో రాజ్యాంగ ఆత్మను ఎంతవరకు నిజంగా నిలబెట్టిందనే ప్రశ్నకు సమాధానం మిశ్రమంగా ఉంటుంది. కొన్ని కీలక నిర్ణయాలు (పొక్సో చట్టం, విద్యా హక్కు, మిడ్డే మీల్ పథకాలు మొదలైనవి) రాజ్యాంగ ఆత్మను గౌరవించాయి. కానీ సామాజిక సమానత్వం, వర్గాల మేల్కొలిపే విధానాలు, బలహీన వర్గాల రాజకీయ శక్తివంతతకు వచ్చిన ఆటంకాలు కూడా ఉన్నాయి. ఇప్పుడు రాహుల్ గాంధీ 'సేవా, సత్యాగ్రహ్, రాజ్యాంగ రక్షణ' వంటి నినాదాలతో ముందుకు రావడం ప్రజల్లో కొత్తగా రాజ్యాంగ చైతన్యాన్ని రేకెత్తించుతోంది. కానీ ఇది ఒక పార్టీకి ఉన్న నిబద్ధతను తెలియజేయడమో, లేక గతంలో ఆ పార్టీ చేసిన విఫలతలపై మైలేజ్ పొందడమో అన్నది ప్రజలవే నిర్ణయం.**

### నెహ్రూ యుగం (1947-1964):

భారతదేశానికి 1947లో స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత, దేశాన్ని ఒక సమతా సమాజంగా తీర్చిదిద్దాలన్న ఆశయంతో రాజ్యాంగాన్ని రూపొందించారు. డా. బి.ఆర్. అంబేద్కర్ నేతృత్వంలో రూపొందిన ఈ రాజ్యాంగంలో అన్ని తరగతుల వ్యక్తులకు సమాన హక్కులు, అవకాశాలు కల్పించాలని స్పష్టంగా పేర్కొనబడింది. అయితే, ఈ ఆదర్శాల్ని సాధించడంలో తొలి ప్రభుత్వం, ముఖ్యంగా తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ పాలనకు సంబంధించిన నిర్ణయాలు ప్రశ్నార్థకంగా నిలుస్తున్నాయి ు ముఖ్యంగా వెనుకబడిన తరగతులైన బీసీల (Backward Classes) గుర్తింపు, అభివృద్ధి విషయంలో.
నెహ్రూ ప్రభుత్వ పాలన ప్రారంభదశలోనే దేశంలో పేదలు, అణగారినవారు, శోషితులు అన్నీ ఒకటే అన్న దృక్పథం చాలా బలంగా వినిపించేది. ఈ తత్వశాస్త్రం వల్లే బీసీలు అనేక దశాబ్దాలుగా ఎదుర్కొంటున్న సమస్యలు ప్రత్యేకతతో గుర్తించబడలేదన్న అభిప్రాయం బలపడింది. బీసీల సమస్యను వర్గీకరించి, వారికి ప్రత్యేక న్యాయం కల్పించాల్సిన అవసరం ఉందని అనేక సామాజిక ఉద్యమాలు స్పష్టంగా తెలుపుతున్నప్పటికీ, మొదటి ప్రభుత్వం ఈ అంశంపై నిర్లిప్తంగా వ్యవహరించిందనే విమర్శలు ఉన్నాయి.ఆర్టికల్ 340 ప్రకారం ఏర్పడిన కమిషన్,బీసీల సామాజిక, ఆర్థిక, విద్యాపరమైన పరిస్థితులను అధ్యయనం చేసి తగిన సిఫార్సులు చేయడానికి భారత రాజ్యాంగం ఆర్టికల్ 340ను ప్రవేశపెట్టింది. దీనికి అనుగుణంగా 1953లో నెహ్రూ ప్రభుత్వం కాకా కలేల్కర్ (Kaka Kalelkar) కమిషన్‌ను ఏర్పాటు చేసింది. ఈ కమిషన్ 1955లో తన నివేదికను సమర్పించింది. నివేదికలో బీసీల వెనుకబాటుదనాన్ని నిర్ధారిస్తూ, విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు, ఆర్థికంగా బలపడేందుకు అవసరమైన చర్యలు వంటి అనేక సిఫార్సులు చేయబడినప్పటికీ, నెహ్రూ ప్రభుత్వం ఈ నివేదికను గౌరవించలేదు. కమిషన్ నివేదికను పట్టించుకోకపోవడంలో దాగిన రాజకీయ ఆసక్తి కాకా కాలేల్కర్ కమిషన్ చేసిన ప్రధాన సిఫార్సులలో రిజర్వేషన్ అంశం రాజకీయంగా సున్నితమైనదిగా భావించబడింది. బీసీలను అధికారికంగా గుర్తించడం ద్వారా పరిపాలనా వ్యూహాలు మారతాయన్న భయంతో లేదా అప్పటి రాజకీయ సమీకరణాలకు అనుకూలంగా ఉండదన్న ఆలోచనతో నెహ్రూ ప్రభుత్వం ఆ నివేదికను పక్కన పెట్టినట్లు అనేక విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. కమిషన్ నివేదికను పార్లమెంట్‌లో కూడా చర్చించకుండా పెట్టెలో ఉంచి చేసి వేయడం, నెహ్రూ పాలనలో బీసీల సమస్యకు ఎంతగానో విలువ ఇచ్చారన్న ప్రశ్నను కలిగిస్తోంది.నెహ్రూ పాలనలో "సామాజిక న్యాయం" అనే భావన ఒక దృక్పథంగా మాత్రమే మిగిలిపోయింది. అనుకూల శబ్దాలు వినిపించినప్పటికీ, వాటిని అమలు చేసే విధానం లోపించిందని చెప్పవచ్చు. బీసీలు సమాజంలో ఎదుర్కొంటున్న వివక్షను అధికారికంగా గుర్తించి, వారికి ప్రత్యేక హక్కులు కల్పించడం ద్వారా న్యాయం చేయాల్సిన అవసరం ఉన్నప్పటికీ, అది అమలు కాలేదు.డా. అంబేద్కర్ సూచించినట్టే, ప్రతి ఒక్క వర్గాన్ని ప్రత్యేకంగా విశ్లేషించి, వారి అవసరాలనుసారంగా విధానాలు రూపొందించాల్సిన అవసరం ఉంది. కానీ నెహ్రూ ప్రభుత్వంలో అధికంగా ఉండే బ్రాహ్మణ, ఉన్నతవర్ణ నాయకత్వం దీనికి అడ్డుపడినట్లు అనిపించే సందర్భాలు ఉన్నాయి. ఈ కారణంగానే బీసీల రాజకీయ ప్రాతినిధ్యం, పరిపాలనా రంగాల్లో ప్రవేశం, విద్యా రంగంలో ప్రోత్సాహం వంటి అంశాల్లో విస్తృతంగా వెనుకబాటుతనం కొనసాగింది. నెహ్రూ పాలనలో దేశం అనేక దశల్లో రాజ్యాంగ పునరాలోచన చేయాల్సిన పరిస్థితులు ఏర్పడినా, బీసీలకు సంబంధించిన అంశాల్లో పునరుద్ధరణ చేయాల్సిన అవసరం అసలు పరిశీలనకే రాలేదు. ప్రత్యేకించి రాష్ట్రాల్లో బీసీలకు విద్య, ఉపాధి అవకాశాలు కల్పించడంలో, రిజర్వేషన్ల అమలులో స్పష్టత ఉండాల్సిన అవసరం ఉందనిపించినా, కేంద్ర ప్రభుత్వం ఆ బాధ్యతను రాష్ట్రాలపైనే మోపింది. ఇది బీసీల అభివృద్ధి విషయంలో సమన్వయ లోపాన్ని పెంచింది.నెహ్రూ ప్రభుత్వంలో బీసీల పట్ల స్పష్టతలేని వైఖరి దేశ రాజకీయాల్లో దీర్ఘకాల ప్రభావం చూపింది. నేటికీ అనేక రాష్ట్రాల్లో బీసీలు తమ హక్కుల కోసం ఉద్యమాలు చేస్తున్నారు. వారికి రావాల్సిన న్యాయం ఆలస్యం అవుతోంది. నెహ్రూ పాలనలో బీసీలను గుర్తించకపోవడం వలన వారిని గణనీయమైన సామాజిక, ఆర్థిక నష్టానికి గురిచేసింది. ఈ నిర్లక్ష్యం కారణంగా బీసీలు రాజకీయంగా, విద్యా పరంగా, ఆర్థికంగా కూడా పోటీకి వెనుకబడిపోయారు.
నెహ్రూ సారధ్యంలోని తొలి కేంద్ర ప్రభుత్వం భారతదేశ భవిష్యత్‌కి బలమైన మౌలికాలు వేసింది అనడం తప్పు కాదు. కానీ, బీసీల అభివృద్ధి, గుర్తింపు విషయంలో తీసుకున్న అప్రతిభావంతమైన వైఖరి, ఆ సమాజంపై ప్రభావం చూపిన విధానం ప్రశ్నించదగ్గది. ఆర్టికల్ 340 ప్రకారం ఏర్పాటైన కమిషన్ నివేదికలను పట్టించుకోకపోవడం, సామాజిక న్యాయంపై కార్యరూప దృష్టి చూపకపోవడం, రాజ్యాంగ పునరుద్ధరణను నిర్లక్ష్యం చేయడం వంటివి బీసీల శాశ్వత వెనుకబాటుకు కారణాలుగా నిలిచాయి. ఈ నేపథ్యంలో నెహ్రూ పాలనను సమగ్రంగా విశ్లేషించినప్పుడు, బీసీల పట్ల ప్రభుత్వం తీసుకున్న వైఖరిపై విమర్శలు తప్పవు. సామాజిక న్యాయాన్ని నిజంగా అమలు చేయాలంటే, అప్పటి తప్పులను అర్థం చేసుకొని, నేటి పాలకులు సరైన మార్గంలో నడవాల్సిన అవసరం ఎంతో ఉంది.

### ఇక ఇందిరా గాంధీ పాలన (1966-1977, 1980-1984):

బీసీలకు నిరాశను మిగిల్చిన వ్యవస్థాత్మక వైఫల్యం. భారతదేశ రాజకీయ చరిత్రలో ఇందిరా గాంధీ పేరు చిరస్థాయిగా నిలిచిపోయింది. ఆమె ప్రధాని పీఠాన్ని అధిరోహించిన తొలి మహిళగా మాత్రమే కాకుండా, అత్యంత ప్రభావవంతమైన నాయకురాలిగా దేశ రాజకీయాన్ని ఆధిపత్యంగా నడిపించిన నాయకురాలు. కానీ ఆమె పాలనపై చారిత్రక దృష్టితో పరిశీలించినపుడు, ప్రజాస్వామ్య విలువలపై జరిగిన దెబ్బలు, వెనుకబడిన తరగతుల పట్ల ఆమె తీసుకున్న వైఖరి, ముఖ్యంగా బీసీల పట్ల చూపిన అప్రమత్తత లేని ధోరణి తీవ్రమైన విమర్శలకు గురవుతోంది. 1975లో అప్పటి అల్లర్లు, న్యాయస్థానాల తీర్పులు, రాజకీయ ఒత్తిళ్ల మధ్య ఇందిరా గాంధీ అత్యవసర పరిస్థితిని ప్రకటించారు.

#### ఇది స్వతంత్ర భారత చరిత్రలోనే అత్యంత చీకటి అధ్యాయంగా చరిత్రకెక్కింది. అత్యవసర పరిస్థితిలో:

పౌరహక్కులు రద్దయ్యాయి. మీడియాపై ఆంక్షలు విధించబడ్డాయి. రాజకీయ నాయకుల అరెస్టులు పెరిగాయి.న్యాయవ్యవస్థ స్వతంత్రతకూ అవరోధాలొచ్చాయి.ఈ చర్యల ద్వారా ఆమె రాజ్యాంగ పరమైన విలువల్ని తానే తృణప్రాయంగా తీసుకున్నట్లు ప్రపంచానికి తెలిసింది. ఇది కేవలం రాజకీయ శక్తిని పరిరక్షించుకోవడానికి తీసుకున్న నిర్ణయం అని అప్పటి విమర్శకులే కాకుండా ఇప్పటి చరిత్రకారులు కూడా అంటున్నారు.బీసీలు అంటే దేశంలో అత్యధిక జనాభా ఉన్న సామాజిక వర్గం. వారిని అభివృద్ధి పథంలోకి తీసుకురావడానికి ప్రభుత్వం లక్ష్యపూర్వకంగా విధానాలు రూపొందించాల్సి ఉంది. కానీ ఇందిరా గాంధీ పాలనలో బీసీల సమస్యల పట్ల,ఎలాంటి దీర్ఘకాలిక ఆలోచనలు చేయలేదు,ఆర్థిక, విద్యా, రాజకీయ ప్రాతినిధ్యాల అభివృద్ధికి పాలసీలలో ఖచ్చితత్వం లేకపోయింది, బీసీ ఉద్యమాలు వచ్చినపుడే స్పందించేది కానీ శాశ్వత పరిష్కారాలు తీసుకురాలేదు ఒక ఉదాహరణగా మండల్ కమిషన్ ఉంది. 1950 తర్వాత బీసీల గురించి సమగ్రంగా అధ్యయనం చేసి రిజర్వేషన్లు ఇవ్వాలనే భావనకు ఊపొచ్చిన కాలం ఇందిరా పాలన తర్వాత మొదలైంది. 1979లో జనతా పార్టీ ప్రభుత్వం మండల్ కమిషన్‌ను నియమించగా, ఇందిరా గాంధీ దాన్ని ప్రోత్సహించలేదు. అంటే ఆమె పాలనలో బీసీలకు మద్దతు లభించకపోవడం స్పష్టంగా కనిపిస్తుంది."గరీబీ హటావో" నినాదం – బీసీల సమస్యలకు సరైన పరిష్కారమా?
1971లో జరిగిన ఎన్నికల్లో ఆమె ప్రధానంగా "గరీబీ హటావో" నినాదాన్ని ఉపయోగించారు. ఇది దేశవ్యాప్తంగా ప్రజలలో విశ్వాసాన్ని కలిగించింది. అయితే ఇది ప్రామాణిక విధానాల రూపంలో మారలేదు. పేదలకన్నా అధికార వ్యవస్థలోని మధ్యవరగానికి, దళారులకు ఎక్కువగా లభించాయి వ్యవస్థగత మార్పులు లేకపోవడం వల్ల బీసీలు తాలూకు సమస్యలు ప్రాథమికంగా పరిష్కరించబడలేదు.ప్రభుత్వ సహాయాలకు నిజంగా అర్హులైన బీసీలు చాలా చోట్ల నిరాశ చెందారు,ఈ నినాదం ఒక రాజకీయ నరకట్‌గా ఉపయోగపడినా, సామాజిక న్యాయ పరంగా మాత్రం అనుకున్న ఫలితాలు ఇవ్వలేకపోయింది.
రాజకీయ ప్రాతినిధ్యం – పునాది కట్టలేని ప్రయత్నాలు, బీసీల రాజకీయ భాగస్వామ్యం పెరగాలంటే పార్టీల్లో, ప్రభుత్వాల్లో వారికి నాయకత్వ స్థాయిలో అవకాశం కల్పించాలి. ఇందిరా గాంధీ పాలనలో,బీసీ నాయకులకు టికెట్లు ఇవ్వడం జరిగింది కానీ వారు స్థానికంగా బలమైన నేతలుగా ఎదగలేకపోయారు,నాయకుల ఎంపికలో సామాజిక న్యాయాన్ని కాకుండా పార్టీ అవసరాల్ని మించిన ప్రాముఖ్యత ఇచ్చారు.పైగా బీసీ సంక్షేమానికి సంబంధించి వారిని నిర్ణాయక స్థాయికి తీసుకురాలేకపోయారు,ఇది బీసీల సమగ్ర రాజకీయ ఎదుగుదలకు అడ్డు వచ్చింది.ఆర్థిక, విద్యా రంగాల్లో బీసీలకు అవకాశాల లోపంఇందిరా పాలనలో ఉన్న ముఖ్యమైన లక్షణాల్లో ఒకటి – ప్రభుత్వ రంగ విస్తరణ. కానీ ఈ అవకాశాలు సమానంగా అందుబాటులోకి రాలేదు,బ్యాంకింగ్ రంగం విస్తరించడంలో బీసీలకు అవసరమైన రుణ సౌకర్యాలు పొందటంలో అవరోధాలు, ప్రాథమిక విద్య, ఉన్నత విద్య రంగాల్లో బీసీల కోసం ప్రత్యేక విధానాల రూపకల్పన జరగలేదు,బీసీ వర్గాలకు కార్పొరేషన్లు, ఫైనాన్సింగ్ ఏజెన్సీలు ఏర్పాటు చేయడంలో చురుకైన పద్ధతి కనిపించలేదు.
ఇందిరా గాంధీ పాలనపై చరిత్ర చెబుతుంది – ఆమె ధైర్యంగా నిర్ణయాలు తీసుకున్నది నిజమే. కానీ ఆ నిర్ణయాలు ప్రజాస్వామ్య విలువలకు, రాజ్యాంగ సూత్రాలకు అనుగుణంగా ఉండలేవు. బీసీల సమస్యలను పునాది స్థాయిలో పట్టించుకునే విధానాన్ని ఆమె తీసుకురాలేదు. ఆమె పాలన బీసీ ఉద్యమాలను ప్రేరేపించలేదే గాని, స్థిర పరిష్కారాలు మాత్రం తీసుకురాలేదు.ఇందిరా గాంధీ పాలనను పరిశీలించినపుడు బీసీల పట్ల ఆమె ప్రగతిశీలత కన్నా రాజకీయ అవసరాలు ప్రధానంగా నిలిచినట్టు తెలుస్తోంది. ప్రజాస్వామ్యానికి తానే న్యాయం చేయలేకపోయిన నాయకురాలిగా ఆమె గుర్తింపు పొందడం గమనించదగ్గ విషయం. బీసీలకు ఆకాంక్షల్ని మిగిల్చిన ఈ పాలన, ఒక తప్పుడు అవకాశాన్ని చేజార్చిన ఘట్టంగా చెప్పవచ్చు.

### బీసీ సమస్యల పట్ల రాజీవ్ గాంధీ ప్రభుత్వంనిర్లక్ష్యం(1984-1989)

రాజీవ్ గాంధీ పాలనలో మరో ముఖ్యమైన విమర్శ – వెనుకబడిన తరగతుల సమస్యల పట్ల అనాసక్తత. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 340 ప్రకారం బీసీలకు సామాజిక, విద్యా, ఆర్థికంగా అభివృద్ధి కల్పించే విధంగా సిఫారసులు చేయడానికి కమీషన్లు ఏర్పాటు చేయాలి. 1980లోనే మండల్ కమిషన్ తన నివేదికను సమర్పించినా, 1984–89 మధ్య కాలంలో రాజీవ్ గాంధీ ప్రభుత్వం దానిని అమలు చేయడంలో విఫలమైంది.మండల్ కమిషన్ నివేదికను పట్టించుకోకుండా, దాన్ని shelf పై పెట్టడమే కాకుండా, బీసీ హక్కుల కోసం దేశవ్యాప్తంగా ఉన్న ఉద్యమాలకు సహకారం అందించకపోవడం వల్ల, సామాజిక న్యాయం కోసం పోరాడుతున్న వెనుకబడిన తరగతుల ఆశలు విరమించాయి. ఈ సందర్భంలో రాజకీయంగా ప్రభావితమైన బ్రాహ్మణీయ రాజకీయ బలగాలకు అనుకూలంగా వ్యవహరించారనే విమర్శలు వచ్చాయి.

### సామాజిక న్యాయంపై ప్రభావం

బీసీలకు అన్యాయం – దేశంలోని సామాజిక న్యాయ తత్వానికి గాయాలు కలిగించాయి. ఒకవైపు ముస్లిం మహిళల హక్కులను తాకట్టు పెట్టారు, మరోవైపు బీసీల అభ్యున్నతికి సరైన దిశలో అడుగులు వేయలేదు. ఈ రెండింటి ప్రభావం వలన రాజీవ్ గాంధీ పాలన మైనారిటీలను తీరైన విధంగా రక్షించలేకపోయిన పాలనగా నిలిచింది.
రాజీవ్ గాంధీ పాలనకు ఆధునికతను చాటిన పరిపాలనా లక్షణాలు ఉన్నా, కొన్ని కీలక విషయంలో ఆయన తీసుకున్న నిర్ణయాలు భారత మౌలిక విలువలైన సమానత్వం, సెక్యులరిజం, సామాజిక న్యాయాలపై రాజీగా నిలిచాయి. ఇది కేవలం ఓ రాజకీయ వ్యూహంగా కాక, ప్రజాస్వామ్య నైతికతపై ఎదురుదెబ్బగా మారింది. ఈ అనుభవాలు భారత రాజకీయాల భావితరాలకు గుణపాఠంగా నిలుస్తాయి.

### పి.వి. నరసింహారావు (1991-1996):

పి.వి. నరసింహారావు ప్రధానమంత్రిగా ఉన్న కాలం (1991–1996) భారత దేశ ఆర్థిక రంగంలో విప్లవాత్మక మార్పులకు నాంది పలికిన సమయం. విదేశీ పెట్టుబడులకు గేట్ ఓపెన్ చేయడం, లైసెన్స్ రాజ్‌ను తుడిచిపెట్టివేయడం, స్వేచ్ఛా మార్కెట్ విధానాలకు మొదటి అడుగులు వేయడం వంటివి దేశ ఆర్థిక దిశను మార్చాయి. మాన్మోహన్ సింగ్ ఆర్థిక మంత్రిగా నరసింహారావు ప్రభుత్వం తీసుకున్న లిబరలైజేషన్ చర్యలు భారత ఆర్థిక వ్యవస్థకు కొత్త కాంతి చూపించిన మాట సత్యమే.అయితే ఈ కొత్త అవకాశాలు సామాన్యులకు, పేదవారికి, ముఖ్యంగా వెనుకబడిన తరగతులకు అందలేకపోయాయి. నూతన ఆర్థిక విధానాలు పట్టణ కేంద్రిత అభివృద్ధిని ప్రోత్సహించాయి. మల్టీనేషనల్ కంపెనీలు వచ్చినా, ఐటీ రంగం వేగంగా పెరిగినా, ఆ అవకాశాలు ప్రధానంగా పట్టణ మధ్యతరగతి మరియు ఉన్నతవర్గాల మధ్యనే కేంద్రీకృతమయ్యాయి. గ్రామీణ ప్రజలు, వ్యవసాయాధారిత కుటుంబాలు, శారీరక శ్రమపై ఆధారపడ్డ వర్గాలకు ఆ అవకాశాల తాలూకా వాసన కూడా అందలేదు.విపరీతంగా, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ, కార్మిక చట్టాల్లో మార్పులు, ఆహార భద్రత విధానాల్లో కోతలు వంటి నిర్ణయాలు పేదవర్గాలపై ప్రతికూల ప్రభావం చూపాయి. వేలాది మంది ప్రభుత్వ ఉద్యోగులు నిరుద్యోగులయ్యారు. కార్మిక వర్గం భద్రత లేని పరిస్థితుల్లోకి నెట్టబడింది.ఇదే సమయంలో, సామాజిక న్యాయాన్ని విస్తృతం చేసే క్రమంలో జరిగిన మాండల్ కమిషన్ ప్రక్రియ సరిగా అమలవ్వలేదు. విశ్వనాథ ప్రసాద్ సింగ్ ప్రభుత్వం 1990లో ఓబీసీ రిజర్వేషన్లను ప్రకటించిన తర్వాత దేశవ్యాప్తంగా ఉద్యమాలు, అల్లర్లు చెలరేగాయి. దానిని కొనసాగిస్తూ గౌరవప్రదంగా అమలు చేయాల్సిన బాధ్యత నరసింహారావు ప్రభుత్వానిదైనా, అది ఆలస్యంగా, తటస్థంగా, నిరుత్సాహంగా అమలు చేసింది. ఫలితంగా బీసీలకు న్యాయం జరగలేదన్న భావన బలపడింది. ఈ అసంతృప్తి సమాజంలో కొత్త బీసీ ఉద్యమాలకు దారితీసింది. విద్య, ఉద్యోగాల్లో సమాన అవకాశాల కోసం బీసీ సంఘాలు, యువత వీధుల్లోకి వచ్చాయి. తమ హక్కులు దక్కించుకోవడంలో కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని వారు ప్రశ్నించారు. రాష్ట్రాల వారీగా బలంగా ఉన్న బీసీ ఉద్యమాలు కొత్త రాజకీయ భావజాలాలకు బీజం వేశారు. ఆ తరానికి ప్రేరణగా మారిన నాయకులు, సామాజిక ఉద్యమకారులు జనాల్లో చైతన్యం రగిలించగలిగారు. ఇక సామాజిక న్యాయం కోసం 340వ ఆర్టికల్ ప్రకారం బీసీలను గుర్తించేందుకు అప్పటిదాకా సరైన చర్యలు తీసుకోకపోవడమూ ఒక కీలక అంశం. ఇది కూడా నరసింహారావు ప్రభుత్వానికి ఎదురుదెబ్బగా మారింది. బీసీలకు తమ హక్కుల కోసం ఐక్యత అవసరమని తెలిసిన తరుణమది.అదేకాలంలో బాబరి మసీదు విధ్వంసం, మతపరమైన ఉద్రిక్తతలు, దేశవ్యాప్తంగా చోటుచేసుకున్న మతకలహాలు నరసింహారావు ప్రభుత్వ సామాజిక సమగ్రతపై నిలదీసే ప్రశ్నగా మారాయి. మైనారిటీల భద్రత, వెనుకబడినవారికి న్యాయం అనే అంశాల్లో ప్రభుత్వం కనబరిచిన అసమర్థత సామాజిక అసమానతలకు బలం చేకూర్చింది.మొత్తానికి, ఆర్థిక లిబరలైజేషన్ వల్ల దేశానికి కొత్త అవకాశాలు వచ్చినా, అవి సామాన్యులకు అందించడంలో, మాండల్ సిఫార్సులను అమలు చేయడంలో, సామాజిక న్యాయాన్ని స్థాపించడంలో నరసింహారావు ప్రభుత్వం విఫలమైందనడంలో సందేహం లేదు. అదే సమయంలో, బీసీ ఉద్యమాలు ఉద్ధృతంగా ముదిరేందుకు ఇది మూలకారణంగా నిలిచిందని చెప్పాలి.

### మన్మోహన్ సింగ్ పాలన (2004-2014):

2004 నుంచి 2014 వరకు జరిగిన డాక్టర్ మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రిత్వ కాలాన్ని భారత రాజకీయాల్లో ఓ కీలక దశగా పేర్కొనవచ్చు. దేశం వృద్ధి మార్గంలో సాగినా, సామాజిక న్యాయం, ముఖ్యంగా వెనుకబడిన వర్గాలకు, బీసీలకు తగిన ప్రాధాన్యం లభించిందా? అన్న ప్రశ్న ఇప్పటికీ సమాధానం కోరుతుంది.మన్మోహన్ సింగ్ పాలనలో విద్యా రంగంలో కొన్ని శుభ పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఉదాహరణకు, సర్వశిక్ష అభియాన్, రైట్ టు ఎడ్యుకేషన్ యాక్ట్ (RTE) వంటివి అన్ని వర్గాల పిల్లలకు విద్యను చేరువచేసే దిశగా ముందడుగు. ఈ కార్యక్రమాల్లో బీసీలకు హక్కుగా అక్షరాస్యతను పెంపొందించేందుకు మౌలిక సదుపాయాలు కల్పించబడ్డాయి. కొంత మేరకు బీసీ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, హాస్టల్‌లు అందుబాటులోకి వచ్చాయి. ఉద్యోగాల్లోనూ కొన్ని చర్యలు తీసుకున్నారు. పబ్లిక్ సెక్టార్ బ్యాంకుల్లో ఉద్యోగాల భర్తీ, రిజర్వేషన్ వ్యవస్థ అమలుకు పాలనా స్థాయిలో సహకారం అందింది. నేషనల్ బ్యాక్‌వర్డ్ క్లాసెస్ ఫైనాన్స్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (NBCFDC) వంటి సంస్థల ద్వారా బీసీ వర్గాల ఆర్థిక అభివృద్ధికి నిధులు ఇవ్వడం, స్వయం ఉపాధి కోసం రుణాలు మంజూరు చేయడం వంటివి జరగడం జరిగింది.అయితే, ఇవన్నీ పరిమిత స్థాయిలో మాత్రమే. బీసీల శాసనోద్దేశ న్యాయం (legislative justice) విషయంలో మాత్రం మన్మోహన్ సింగ్ పాలనలో పెద్దగా పురోగతి లేదు. బీసీ వర్గాల రాజకీయ శక్తీకరణకు అవసరమైన కీలక నిర్ణయాలు తీసుకోలేదు. ఉదాహరణకు, రాజకీయ రిజర్వేషన్లు బీసీలకు పార్లమెంట్, అసెంబ్లీ స్థాయిలో కల్పించాలన్న డిమాండ్ విషయంలో కాంగ్రెస్ పార్టీ నిర్లక్ష్యంగా వ్యవహరించింది. మండల కమిషన్ సిఫారసుల్లో ఇంకా అమలులోకి రాని అంశాలపై చురుగ్గా చర్యలు తీసుకోలేదు.తదుపరి ముఖ్యమైన అంశం, బీసీ కమ్యూనిటీ కోసం వెలడింపులతో కూడిన ప్రత్యేక విధానాలు చేపట్టలేదు. ఎస్సీలకు "ప్రత్యేకమైన అభివృద్ధి చర్యలు" చేపట్టినట్లు, బీసీలకు ఆ స్థాయిలో స్పష్టమైన పాలసీ ఫ్రేమ్‌వర్క్ లేదు. సచివాలయ స్థాయిలో బీసీ సంక్షేమానికి ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయడం వంటి నిర్ణయాలు కాంగ్రెస్ పాలనలో లేవు.ఈ నేపథ్యంలో, అభివృద్ధి వాగ్దానాలు బీసీలకు ప్రయోజనం చేకూర్చినట్లు కనిపించినా, అవి సామాజిక న్యాయం అనే గమ్యాన్ని చేరువ చేయలేదు. బీసీల రాజకీయ సాధికారత, సంఘటన, విద్య, ఉపాధిలో సమగ్ర ప్రణాళిక లేకపోవడం వల్ల వారి సమస్యలు పక్కకు నెట్టబడ్డాయి. ప్రభుత్వంపై ఆధారపడే బీసీ వర్గాలు మళ్లీ అదే అసంతృప్తితో తిరిగిపోయారు.
సారాంశంగా చెప్పాలంటే, మన్మోహన్ సింగ్ పాలన బీసీలకు కొంత ఉపశమనాన్ని కలిగించినా, దీర్ఘకాలిక సామాజిక న్యాయం కోసం అవసరమైన శాసన, పాలనా చర్యలు తీసుకోలేకపోయింది. ఇది కాంగ్రెస్ పార్టీ పాలనలో బీసీ సమస్యల పట్ల ఉన్న అలసత్వాన్ని చూపిస్తుంది. భవిష్యత్ పాలకులు దీన్ని పాఠంగా తీసుకుని, బీసీల సామాజిక న్యాయాన్ని ధృఢంగా ఆచరణలో పెట్టే విధానాలు రూపొందించాల్సిన అవసరం ఉంది.బీసీలకు విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్ లభించడంలో చిన్నచిన్న మార్పులు తప్ప పెద్ద స్థాయిలో శాసన పరిష్కారాలు లేవు."ఇండియా షైనింగ్" అన్నా, సామాజికంగా వెనుకబడిన వర్గాల దౌర్బల్యాలు అలాగే కొనసాగాయి.
రాజ్యాంగం గురించి కాంగ్రెస్ కొత్త ప్రేమ – ఎందుకు ఇప్పుడు?
ప్రస్తుత రాజకీయ వాతావరణంలో కాంగ్రెస్ పార్టీకి రాజ్యాంగం పట్ల ఉన్న ఆకస్మిక ప్రేమ చర్చనీయాంశంగా మారింది.

#### ముఖ్యంగా రాహుల్ గాంధీ నేతృత్వంలో వారు చేస్తున్న నినాదాలు ఇవే:

"భారత రాజ్యాంగాన్ని బీజేపీ ధ్వంసం చేస్తోంది"
"బీసీలకు న్యాయం కావాలి"
"ఇండియా బ్లాక్ సామాజిక న్యాయం కోసం పనిచేస్తోంది"bఈ సందేశాలు నైతికంగా సరికొత్తగా కనిపించినా, రాజకీయంగా చాలా కీలకమైన ప్రాసంగికత కలిగి ఉన్నాయి.

### బీజేపీకి వ్యతిరేకంగా ఉమ్మడి వేదిక:

బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే రాజ్యాంగమే మార్చేస్తుందన్న ఆందోళన ప్రజల్లో కొందరిలో ఉంది. దీనిని కాంగ్రెస్ తన రాజకీయ అస్త్రంగా మలుచుకుంటోంది.గత దశాబ్దాల్లో బీజేపీ పాలనలో విభిన్న రంగాల్లో మార్పులు, రాజ్యాంగ పద్ధతులకు భిన్నమైన పాలనా శైలి (అదికారాల కేంద్రీకరణ, స్వతంత్ర సంస్థల పైన ఒత్తిడి వంటివి) ప్రజల్లో ఆందోళన కలిగించాయి. ఈ సందర్భంలో రాజ్యాంగ పరిరక్షకులుగా కాంగ్రెస్ స్వయం ప్రకటించుకుంది. గతంలో బీసీలను అధికంగా ఆదరించని పార్టీగా కనిపించిన కాంగ్రెస్, ఇప్పుడు "బీసీలకు న్యాయం కావాలి" అంటూ నినాదాలు చేస్తోంది. బీజేపీపై నమ్మకం కోల్పోతున్న ఓటర్లను ఆకర్షించడానికి ఈ సూత్రం వినియోగిస్తోంది.విపక్షాల ఐక్యత కోసం ఏర్పడిన 'ఇండియా' బ్లాక్‌లో కాంగ్రెస్ కీలక పాత్ర పోషిస్తోంది. ఈ కూటమి సామాజిక న్యాయం, సంక్షేమం, రాజ్యాంగ పరిరక్షణ వంటి అంశాలను నినాదాలుగా ఎంచుకోవడంలో కాంగ్రెస్ ముందుండి నేతృత్వం వహిస్తోంది. పూర్వం మాండలిక, వర్గ వివక్షలపై కాంగ్రెస్ పార్టీ మౌనంగా ఉండిన సందర్భాలపై విమర్శలు ఉన్నాయి. ఇప్పుడు అదే పార్టీ రాజ్యాంగ, సామాజిక న్యాయ అంశాలపై బలంగా మాట్లాడడం ఒక విధంగా పునరుపయోగ ప్రయత్నంగా కూడ చూడవచ్చు.కాంగ్రెస్ పార్టీకి రాజ్యాంగం పట్ల ఆకస్మిక ప్రేమ అనేది రాజకీయ అవసరాల దృష్ట్యా వచ్చిన మలుపు. ఇది నిజమైన మార్పు సంకేతమా లేక రాజకీయ వ్యూహమా అన్నది ప్రజలే నిర్ణయించాలి. కానీ కనీసం ఇప్పుడు అయినా రాజ్యాంగం, బీసీల హక్కులు, సామాజిక న్యాయం వంటి అంశాలు చర్చకు వస్తున్నాయంటే, ప్రజాస్వామ్యంలో అది ఒక పాజిటివ్ పరిణామమే.
కానీ ప్రజల ప్రశ్నలు,మీరు అధికారంలో ఉన్నప్పుడు ఈ రాజ్యాంగం గుర్తుకురాలేదా?50 ఏళ్ల పాలనలో బీసీలకు ఎంత మంది ముఖ్యమంత్రులుగా అవకాశం ఇచ్చారు? సుప్రీం కోర్టు స్పష్టంగా చెప్పినా బీసీ రిజర్వేషన్ అమలు ఎందుకు పూర్తిగా జరగలేదు?గ్రూప్ A, B, C, D ఉద్యోగాల్లో బీసీల భాగస్వామ్యం ఎందుకు తక్కువగా ఇచ్చారని ప్రజలు మేధావులు ప్రశ్నిస్తున్నారు. రాహుల్ గాంధీ ంౡ యువరాజు రాజకీయాల్లో రాజ్యాంగ విన్యాసంరాహుల్ గాంధీని యువరాజుగా ప్రాజెక్ట్ చేసి, ఆయనను దేశ భవిష్యత్తుగాప్రజలకునమ్మించేప్రయత్నంజరుగుతోంది.కానీ...రాజకీయాల్లో ఆయన్ను ప్రజలు ఎన్నెన్నో ఎన్నికల్లో తిరస్కరించారు.యాత్రలు, బహిరంగ సభలు చేసినా, పార్టీ మౌలిక సమస్యలపై మౌనమే.
బీసీల రాజకీయం పట్ల ఆయనకున్న అవగాహన కేవలం ఒక ప్రచార ఉపకరణం స్థాయిలోనే ఉంది. సామాజిక న్యాయంపై కాంగ్రెస్ డబుల్ స్టాండర్డ్, కేంద్రంలో బీసీ సంఘాల బలాన్ని తగ్గించే విధంగా పదవులు, పదవుల వెనుక చతురీ.10 ఏళ్ల యుపీఏ పాలనలో బీసీల కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటవలసిన అవసరం ఉన్నా జరగలేదు.
రాష్ట్రాల్లో బీసీలకు చట్టసభల్లో ప్రాతినిధ్యం పెంచాలన్న నినాదం లేదు. భారత రాజ్యాంగ న్ని ముందు పెట్టుకున్న రాజ్యాంగాన్ని మించినది లేదంటూ చెప్పే విధానాలను చూస్తుంటే అధికారంలో ఉన్నప్పుడు మాత్రం రాజ్యాంగం గుర్తుకు రాదు రాజకీయ నాయకులు విన్యాసాలను ప్రజలు గమనిస్తాయన్నారు .రాజ్యాంగ స్ఫూర్తితోనే ప్రజా చైతన్యం అవుతున్నారనేది నగ్న సత్యం.

**ఒక పార్టీ రాజ్యాంగాన్ని కాపాడాలి అంటే ముందుగా తాము అధికారంలో ఉన్నప్పుడు అది ఎలా పాటించారో చెప్పాలి. రాజ్యాంగాన్ని గౌరవించడం అంటే ప్రజల హక్కులను గౌరవించడం. రాజ్యాంగాన్ని నిండుగా అర్థం చేసుకుని, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలకు న్యాయం చేయాలంటే... ఆ చర్యలు జాతికి కనిపించాలి. మాటలు కాదు, నాటకాలు కాదు – ఆచరణే అసలైన చిహ్నం అనేది గుర్తుఏరగాలి.**



మన్నారం నాగరాజు

# ఉరకలేస్తున్న భారత క్రీడా రంగం అంతర్జాతీయ కేంద్రంగా నిలవడమే లక్ష్యం

**2047 నాటికి వికసిత భారత్‌గా ఎదగాలన్న సంకల్పంతో మన ప్రస్థానం మొదలైంది. క్రీడా రంగంలో దేశ పురోగమనం ఈ లక్ష్యాన్ని సాకారం చేసే ప్రభావవంతమైన శక్తుల్లో ఒకటి. గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ దార్శనిక నాయకత్వంలో భారత క్రీడా రంగం అంతర్జాతీయ వేదికల మీద నవోత్తేజంతో వెలుగొందుతోంది. దీంతో క్షేత్రస్థాయి నుంచి అంతర్జాతీయ వేదికల వరకు క్రీడల పట్ల దేశ దృక్పథంలో విశేషమైన మార్పులొచ్చాయి. అంతర్జాతీయ స్థాయిలో చేయూత, ఆధునిక సదుపాయాలను కల్పించడంతోపాటు ప్రతిభకు, కృషికి ఫలితం దక్కేలా పారదర్శకమైన వ్యవస్థ ఉన్నదన్న భరోసా కలిగింది.**

ఇటీవల భారత అథ్లెట్లు అంతర్జాతీయ వేదికలపై వరుసగా అసాధారణమైన ప్రదర్శనలతో మరోసారి దేశం గర్వించేలా చేశారు. దక్షిణ కొరియాలోని గుమిలో జరిగిన ఆసియా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్–2025 కావచ్చు, మంగోలియాలోని ఉలాన్‌బతార్‌లో జరిగిన ప్రపంచ రెజ్లింగ్ ర్యాంకింగ్ సిరీస్–4 కావచ్చు. మన క్రీడాకారులు పోటీకి తగ్గట్టు సాహసోపేతంగా రాణించి దేశానికి కీర్తిని తెచ్చారు. ఆసియా అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో భారత బృందం అద్భుత ప్రదర్శన కనబరిచి 24 పతకాలను సొంతం చేసుకోవడంతోపాటు పలు జాతీయ రికార్డులను బద్దలుకొట్టింది.

మరోవైపు మంగోలియా నుంచి రికార్డు స్థాయిలో 21 పతకాలను వెంటతెస్తూ మన మహిళా రెజ్లర్లు చరిత్రలో సువర్ణాధ్యాయాన్ని లిఖించారు. ర్యాంకింగ్ సిరీస్ ఈవెంట్‌లో ఇదే వారి అత్యుత్తమ ప్రదర్శన. ఈ విజయాలు రాత్రికిరాత్రే వచ్చినవి కాదు. మొదటి 23 ఎడిషన్లలో (స్వాతంత్ర్యానికి పూర్వం సహా) భారత్ 26 ఒలింపిక్ పతకాలను మాత్రమే గెలిచింది. కానీ గత మూడు ఎడిషన్లలోనే (2016, 2020, 2024) భారత్ 15 పతకాలను సొంతం చేసుకుంది.

పారాలింపిక్స్‌లో దేశం మరింత విశేషమైన పురోగతి సాధించింది. 1968 నుంచి 2012 వరకు 8 పతకాలను మాత్రమే సాధించిన భారత్, ఇప్పుడు గత మూడు ఎడిషన్లలో 52 పతకాలను గెలుచుకుంది. ముఖ్యంగా గతేడాది పారిస్‌లో జరిగిన పారాలింపిక్స్‌లో రికార్డు స్థాయిలో 29 పతకాలు సాధించింది.

ఈ విజయాలు యాదృచ్ఛికం కాదు. గత 11 ఏళ్లలో క్రీడా ప్రదర్శనను ప్రోత్సహించేలా అభివృద్ధి చేసిన వ్యవస్థల ఫలితమే ఈ విజయాలు. క్రీడాకారులు ఏ నేపథ్యానికి చెందిన వారయినా.. వారందరికీ అంతర్జాతీయ స్థాయి శిక్షణ, అవసరమైన మౌలిక సదుపాయాలను అందుబాటులోకి తేవాలని, ఆర్థికంగా చేయూతనివ్వాలని, క్రీడాకారులే కేంద్రంగా కార్యక్రమాల నిర్వహణ ఉండాలని, పురోగతి సాధించేలా పారదర్శకమైన వ్యవస్థను ఏర్పాటు చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టంగా సంకల్పించి, నిర్దిష్టమైన అంశాలపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. 2014 నుంచి మోదీ ప్రభుత్వం విప్లవాత్మకమైన సంస్కరణలతో బలమైన పునాదులు వేసింది. అవి భారతీయ క్రీడల రూపురేఖలను మార్చాయి.

టార్గెట్ ఒలింపిక్ పోడియం పథకం (టాప్స్) ఈ సంస్కరణలకు కేంద్ర బిందువు. అగ్రశ్రేణి క్రీడాకారుల్ని గుర్తించి, ప్రోత్సహించడానికి 2014లో దీనిని ప్రారంభించారు. 75 మందితో ప్రారంభమైన ఈ కార్యక్రమం.. ఇప్పుడు లాస్ ఏంజిల్స్‌లో జరిగే 2028 పోటీల కోసం 213 మంది క్రీడాకారులకు చేయూతనిచ్చే స్థాయికి ఎదిగింది. వీరిలో 52 మంది పారా అథ్లెట్లు కాగా, 112 మంది యువ అథ్లెట్లు సామర్థ్యాలకు మెరుగులు దిద్దుకుంటున్నారు. ఎంతో కాలంగా తగిన గుర్తింపు దక్కని విభాగాల్లో అథ్లెట్లకు చేయూతనిచ్చేలా కొత్త పథకాలను కూడా ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఈ ఏడాది ప్రవేశపెట్టిన టార్గెట్ ఆసియన్ గేమ్స్ గ్రూప్ (టీఏజీజీ) ద్వారా– కత్తిసాము, సైక్లింగ్, గుర్రపు స్వారీ, నౌకాయానం, పడవ పందేలు, జూడో, తైక్వాండో, టెన్నిస్, టేబుల్ టెన్నిస్, వుషు వంటి 10 విభాగాల్లో 40 మంది పతకాల ఆశావహులకు చేయూతనిస్తున్నారు.

ఈ పురోగతిని ముందుకు తీసుకెళ్లడమన్నది లక్ష్యం మాత్రమే కాదు, ఇది గణనీయమైన ఆర్థిక నిబద్ధత కూడా. యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖ బడ్జెట్ గత దశాబ్ద కాలంలో మూడు రెట్లు పెరిగింది. 2013–14లో అది రూ. 1,219 కోట్లు ఉండగా, 2025–26 నాటికి రూ. 3,794 కోట్లకు చేరింది. క్షేత్రస్థాయిలో మౌలిక సదుపాయాల అభివృద్ధితోపాటు ఏడాది పొడుగునా పోటీలను ప్రోత్సహించడం కోసం 2017లో ప్రారంభించిన ఖేలో ఇండియా పథకం బడ్జెట్ ఈ ఏడాది రూ. 1,000 కోట్లకు పెరిగింది. ఈ పెట్టుబడులు ప్రతిభను ప్రోత్సహించడంతోపాటు యువ అథ్లెట్లలో ప్రభావవంతమైన, ఆరోగ్యకరమైన పోటీని నెలకొల్పుతున్నాయి.


జాతీయ క్రీడా సమాఖ్యలకు కూడా మునుపెన్నడూ లేని విధంగా ప్రభుత్వం చేయూతనిచ్చింది. అంతర్జాతీయ టోర్నమెంట్లు, జాతీయ ఛాంపియన్‌షిప్‌లకు ఆతిథ్యమిచ్చేందుకు ఆర్థికసాయం దాదాపు రెట్టింపైంది. శిక్షకులకు అందించే సాయం కూడా 50 శాతం పెరిగింది. అత్యున్నత స్థాయి శిక్షణ అవసరాలకు అనుగుణంగా అథ్లెట్ల ఆహార భత్యాలను ప్రభుత్వం పెంచింది.

ఈ నిర్దిష్ట చర్యలన్నీ పతకాల సాధన దిశగా దేశ సామర్థ్యాన్ని విస్తృతపరచడంతోపాటు వివిధ రకాల క్రీడల్లో అథ్లెట్లు విశేషంగా రాణించేలా దోహదపడుతున్నాయి.

పారదర్శకతకు పెద్దపీట వేయడం అత్యంత ప్రభావవంతమైన సంస్కరణల్లో ఒకటి. ఇప్పుడు అన్ని ఫెడరేషన్లూ ఎంపిక ప్రక్రియను వీడియో రికార్డ్ చేయాల్సి ఉంది. అంతేకాకుండా ప్రధాన ఈవెంట్ల కోసం ఎంపిక ప్రమాణాలను రెండేళ్ల ముందే ప్రచురించాలి. ఇది నిష్పాక్షికతకు భరోసానిస్తూ, అథ్లెట్లలో నమ్మకాన్ని పెంపొందిస్తుంది. ప్రతిభావంతులకు అవకాశం లభించేలా చేస్తుంది. ఇటీవలి క్రీడా విధాన రూపకల్పనలోనూ అథ్లెట్లే కేంద్రంగా సంస్కరణలను ప్రభుత్వం కీలకంగా పరిగణించింది. క్రీడా ధ్రువీకరణ పత్రాలను ఇప్పుడు డిజిలాకర్ ద్వారా జారీ చేయడంతోపాటు నేషనల్ స్పోర్ట్స్ రిపాజిటరీ సిస్టమ్‌తో అనుసంధానిస్తున్నారు. ఇది అవకతవకలకు తావులేకుండా అథ్లెట్లకు ధ్రువీకరణ పత్రాలను అందిస్తుంది. జాతీయ క్రీడా విధానం–2024 ముసాయిదాతోపాటు, ప్రస్తుతం తుది దశలో ఉన్న జాతీయ క్రీడా నిర్వహణ బిల్లు కూడా క్రీడలను బలోపేతం చేయడంతోపాటు.. అథ్లెట్ల సంక్షేమాన్నే విధాన రూపకల్పనకు కేంద్రంగా చేయడం లక్ష్యంగా పెట్టుకున్నాయి. సరికొత్త వైద్య పరీక్షలు, కఠినమైన శిక్షల ద్వారా వయస్సు విషయంలో మోసాలను అరికడుతున్నారు. అనుమతి ప్రక్రియలను, పారదర్శకతను మెరుగుపరచడం కోసం అన్ని సమాఖ్యలూ ఇంటెగ్రిటీ ఆఫీసర్లను కూడా నియమించుకోవాల్సి ఉంది.

వివిధ ఒలింపిక్స్ విభాగాల్లో జరిగే క్రీడలు మాత్రమే కాక, ఖేలో ఇండియా ఆటల పోటీల్లో మన సంప్రదాయ క్రీడాలయిన మల్లఖంబ్, కళరిపయట్టు, యోగాసనాలు, గట్కా, థాంగ్–టా వంటి వాటికి కూడా స్థానం కల్పించి, ప్రోత్సాహాన్ని అందిస్తున్నారు. కబడ్డీ, ఖోఖో వంటి దేశీయ ఆటలు ఇప్పుడు అంతర్జాతీయ గుర్తింపును తెచ్చుకుంటూ, ఘనమైన మన క్రీడా వారసత్వాన్ని ప్రపంచానికి పరిచయం చేస్తున్నాయి.

క్రీడల్లో స్త్రీపురుష సమానత్వం కల్పించేందుకు చక్కటి కృషి జరుగుతోంది. అస్మిత లీగ్( మహిళలు క్రియాశీలకంగా మారేందుకు ప్రోత్సాహం, తద్వారా క్రీడల్లో వారు ప్రతిభ కనపరిచేందుకు ప్రేరణనిచ్చే సంస్థ) కార్యకలాపాల వల్ల సంస్థ విస్తృతి, ప్రభావాలు పెరిగి, 2021–22 లో 840గా ఉన్న క్రీడాకారిణుల సంఖ్య, 2024–25 నాటికి 60,000కు చేరుకుంది. క్రీడాకారిణులు 26 విభాగాల్లో తమ ప్రతిభను చాటారు. మహిళలకు ఖేలో ఇండియా వేదికలో స్థానం కల్పించడం ద్వారా అస్మిత లీగ్ వారికి పోటీ, శిక్షణ తదితర అవకాశాలను అందుబాటులోకి తెస్తోంది.



డాక్టర్ మాన్సుఖ్ మాండవీయ

గత పదకొండేళ్లలో దేశంలోని క్రీడా ప్రాథమిక సౌకర్యాలు అనూహ్య రీతిలో పెరిగాయి. 2014లో 38 స్పోర్ట్స్ ప్రాజెక్టులు మాత్రమే ఉండగా, ప్రస్తుతం 350 క్రీడా సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా 23 నేషనల్ సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ కేంద్రాలను నిర్వహిస్తూ ఖేలో ఇండియా, టాప్స్ కార్యక్రమాల కింద ఉత్తమ ప్రతిభ కనపరిచిన క్రీడాకారులకు అత్యుత్తమ స్థాయి శిక్షణను అందిస్తోంది. రాష్ట్రాల స్థాయిలో 33 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో 34 సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్, 757 జిల్లాల్లో 1,048 ఖేలో ఇండియా కేంద్రాలను కూడా నెలకొల్పారు. దాంతో ఆయా కేంద్రాలు క్షేత్ర స్థాయిలో ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి, వారిని సాన పెట్టే అవకాశం కలుగుతోంది.

ఖేలో ఇండియా క్రీడలు జాతీయ ఉద్యమంగా రూపుదాల్చాయి. యువ, విశ్వవిద్యాలయ, పారా, శీతాకాల, బీచ్ గేమ్స్ వంటి విభిన్న ఇతివృత్తాలతో ఇప్పటివరకూ పూర్తయిన 19 సంచికల్లో 56,000కు పైగా క్రీడాకారులు ఈ ఆటల పండుగలో భాగమయ్యారు. మరీ ముఖ్యంగా ఖేలో ఇండియా పారా గేమ్స్ గొప్ప ప్రభావాన్ని చూపాయి. ఈ పోటీల్లో పాలుపంచుకున్న క్రీడాకారులు అనతి కాలంలో పారాలింపిక్స్ పోటీల్లో ప్రపంచస్థాయి అథ్లెట్లతో పోటీ పడి, అనేక పతకాలను గెలుచుకున్నారు.

2030లో జరిగే కామన్వెల్త్ గేమ్స్, 2036లో జరిగే ఒలింపిక్ గేమ్స్ నిర్వహణ అవకాశాలని దక్కించుకోవాలని మన దేశం ఆశిస్తోంది. ఈ దిశగా ఖేలో ఇండియా కింద మరిన్ని పోటీ విభాగాలని ప్రారంభించబోతున్నారు. స్కూల్ గేమ్స్, ట్రైబల్ గేమ్స్, నార్త్ ఈస్ట్ గేమ్స్, వాటర్ గేమ్స్, మార్షల్ ఆర్ట్స్ గేమ్స్, స్వదేశీ గేమ్స్ వంటి విభాగాల్లో వరుసగా పాఠశాలల స్థాయి క్రీడలు, గిరిజన క్రీడలు, జల క్రీడలు, యుద్ధనైపుణ్య క్రీడలు, దేశీయ క్రీడల్లో ఏడాది పొడుగునా పోటీలను నిర్వహించి, ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తిస్తారు. ముఖ్యంగా, త్వరలో ప్రారంభమయ్యే ఖేలో ఇండియా స్కూల్ గేమ్స్ ద్వారా పిన్న వయసు క్రీడాకారులను గుర్తించి, తగిన శిక్షణను అందించడం ద్వారా ఆటల రంగంలోకి తాజా టాలెంట్ ను ప్రవేశపెట్టే వీలు కలుగుతుందని ఆశిస్తున్నారు.

క్రీడలకు పెరుగుతున్న ప్రాముఖ్యంతో పాటు ఫిట్ నెస్ లేదా శారీరక దారుఢ్యానికి ప్రాముఖ్యం పెరుగుతోంది – 2024 డిసెంబర్ లో ప్రారంభించిన ఫిట్ ఇండియా సండేస్–ఆన్–సైకిల్ ఉద్యమానికి ప్రజల నుంచి మంచి స్పందన వచ్చింది. కేవలం 150 మందితో ప్రారంభమైన ఈ కార్యక్రమం, నేడు 10,000 ప్రాంతాల్లో 3.5 లక్షల మంది భాగస్వామ్యాన్ని చవి చూస్తోంది. తిరంగా ర్యాలీ పేరిట ఈ జూన్ 1న జరిగిన కార్యక్రమాన్ని మన రక్షణ బలగాలకు నివాళిగా, ప్రపంచ సైకిల్ దినోత్సవానికి గుర్తుగా నిర్వహించారు. జమ్మూ కాశ్మీర్ లోని మారుమూల జిల్లాల ప్రజలు సహా 5000 ప్రాంతాల్లోని 75,000 మంది ఈ ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

ఫిట్ నెస్ మంత్రాన్ని అందరికీ చేరవేసేందుకు ప్రతి వారం నిర్వహించే ఈ పోటీల్లో డాక్టర్లు, ప్రభుత్వోద్యోగులు, టీచర్లు, వంటి విభిన్న రంగాలకు చెందిన వారు పాల్గొంటున్నారు. ప్రధానమంత్రి ఆశయానికి అనుగుణంగా ఫిట్ ఇండియా ఉద్యమం దేశంలోని ప్రతి కుటుంబానికీ శారీరక ఆరోగ్యం ప్రాముఖ్యాన్ని తెలియజేస్తోంది.

2036లో మనం నిర్వహించ తలపెడుతున్న ఒలింపిక్స్ నాటికల్లా మన దేశం క్రీడలలో ప్రపంచ టాప్–10 జాబితాలో చోటు దక్కించుకోవాలని, 2047లో జరుపుకోబోయే 100 ఏళ్ళ స్వాతంత్ర్య సంబరాల నాటికి టాప్–5 లో మన స్థానాన్ని సుస్థిరం చేసుకోవాలన్నది మన ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ దార్శనిక స్వప్నం. శ్రీ మోదీ ఆశయాన్ని సాకారం చేసేందుకు ఇప్పటికే అనేక చర్యలు తీసుకున్నప్పటికీ, చెయ్యవలసినదెంతో మిగిలి ఉంది. కాగా, దేశంలో క్రీడాభివృద్ధి కోసం బలమైన పునాదులు నిర్మించేందుకు అవసరమైన కీలక సంస్కరణలను ప్రభుత్వం ఇప్పటికే ప్రవేశపెట్టింది. దేశం నేడు చూస్తున్న క్రీడావిప్లవంలో దార్శనికత, పట్టుదల, సమ్మిళిత అభివృద్ధి ముఖ్యాంశాలు. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో, యువత కీలక భాగస్వాములుగా జరుగుతున్న ఈ పరివర్తన, భారత్ ను ఆవిర్భవిస్తున్న క్రీడా సామ్రాట్టుగా తీర్చిదిద్దుతోంది. పతకాల పంట నుంచి దృక్పథాల్లో మార్పు వరకూ, ఈ పరివర్తన స్పష్టంగా కనిపిస్తోంది – వికసిత్ భారత్ వైపు వేగవంతమైన పయనానికి క్రీడాస్ఫూర్తి చోదక శక్తిగా పనిచేస్తోంది.

## తెలంగాణలో తప్పలు తడకగా కులగణన

- గొప్ప ఘనకార్యం చేసామని చాటింపు
- ప్రభుత్వంపై మండిపడ్డ బిజెపి ఎమ్మెల్యే ధన్‌పాల్



**హైదరాబాద్,జూన్ 17(వెలుతురు):** తెలంగాణలో కులగణన తప్పుల తడకగా సాగిందని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే దన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు.. సర్వే చేసే వారు మా ఇంటికే రాలేదు. బీసీల జనాభా ఎలా తగ్గింది? బీసీల్లో మైనార్టీలను చేర్చడాన్ని భాజపా వ్యతిరేకించిందన్నారు. దీనిని గోరంతలు కొండంతలు చేసి మాట్లాడుతున్నారని మండిపడ్డారు.కాంగ్రెస్ అబద్ధపు హామీలతో ప్రభుత్వంలోకి వచ్చింది. కాంగ్రెస్‌లో జరిగిన అభివృద్ధి కన్నా రెండింతల అభివృద్ధి మోదీ 11 ఏళ్ల పాలనలో జరిగిందని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే దన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. భాజపా కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. 40 ఏళ్ల కల.. పసుపు బోర్డు నిజామాబాద్‌కు వచ్చిందని, జనగణనతోపాటు కులగణన చేపట్టాలని మోదీ నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. 'ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించకపోవడంతో విద్యార్థులకు కాలేజీలు సర్టిఫికెట్లు ఇవ్వట్లేదు. ప్రభుత్వ పనులు చేయడానికి కాంట్రాక్టర్లు ముందుకు రావట్లేదు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌లు అమలు చేశాకే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఎమ్మెల్యే సూర్యనారాయణ డిమాండ్ చేశారు.గత ప్రభుత్వం అందరికీ డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇస్తామని హామీ ఇచ్చి..ఎన్నికల సమయంలో నిబంధనలకు విరుద్ధంగా కొందరికి ఇళ్లు కేటాయించిందని భాజపా రాష్ట్ర అధికార ప్రతినిధి వీరేందర్ గౌడ్ విమర్శించారు. 'తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలో 2,700 ఇళ్లు కట్టారు. ఆ ఇళ్లను స్థానికులకు కాకుండా దాదాపు 2,500 ఇళ్లను హైదరాబాద్ పార్లమెంట్ పరిధిలోని ఒకే మతానికి చెందిన వారికి ఇచ్చారు. ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా హైకోర్టులో కేసు వేస్తే.. న్యాయస్థానం కీలక తీర్పు ఇచ్చింది. ఇళ్ల కేటాయింపు ఇల్లీగల్ అని పేర్కొంది. ఈ తీర్పు అన్ని ప్రాంతాల్లో కేటాయించిన వారికి వర్తిస్తుంది. స్థానికులకే ఇళ్లు కేటాయించాలని వీరేందర్‌రెడ్డి అన్నారు.

## అమరావతి నిర్మాణంలో కీలక అడుగు

**అమరావతి,జూన్ 17( వెలుతురు):**
ఏపీ రాజధాని అమరావతి నిర్మాణంలో కీలక అడుగు పడింది. 2018 నుంచి పెండింగులో ఉన్న రెండు ప్రాజెక్టులకు కేంద్రం ఆమోదం తెలిపింది. రూ.2,787 కోట్లతో నిర్మించే ప్రాజెక్టులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అందులో రూ.1,329 కోట్లతో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు క్వార్టర్స్ నిర్మాణం, రూ. 1,458 కోట్లతో కామన్ సెంట్రల్ సెక్రటేరియట్ నిర్మాణాలు ఉన్నాయి. ఈ ప్రాజెక్టులను సీపీడబ్ల్యూడీ నిర్మిస్తుందని కేంద్ర ఆర్థికశాఖ కార్యాలయం మెమోరాండం విడుదల చేసింది. ఈ మేరకు కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ఎక్స్ వేదికగా వివరాలను వెల్లడించారు.

## ఆపరేషన్ సిందూర్‌తో టెర్రరిస్టుల అణచివేత

- పాక్ దుర్నీతిని ప్రపంచదేశాలకు వివరించాం
- భారత్ చర్యలను సమర్థించిన పలు దేశాలు
- దౌత్యపరమైన విజయం సాధించామన్న ఎంపి మాధుర్

**అంబేద్కర్ కోనసీమ,జూన్ 17( వెలుతురు):**
ఆపరేషన్ సిందూర్‌ని ప్రారంభించి టెర్రరిజం అణచివేతకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుందని అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్ బాలయోగి తెలిపారు. కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ నేతృత్వంలో గయానా, పనామా, కొలంబియా, బ్రెజిల్, యునైటెడ్ దేశాలను సందర్శించారు. ఈ బృందంలో ఎంపీ హరీష్ బాలయోగి కూడా ఉన్నారు. ఢిల్లీకి తిరిగి వచ్చిన తర్వాత మీడియాతో ఆయన మాట్లాడారు. ఐదు దేశాలతో దౌత్యపరమైన చర్చలు జరిపినట్లు వెల్లడించారు. టెర్రరిజానికి వ్యతిరేకంగా పోరాడేందుకు ఐదు దేశాలు ఇండియాకు మద్దతిచ్చాయని అన్నారు. ఈ సందర్భంగా ఆ దేశాల ప్రతినిధులకు ఎంపీ గంటి హరీష్ మాధుర్ ధన్యవాదాలు తెలిపారు. మే 24వ తేదీ నుంచి జూన్ 5వ తేదీ వరకు వివిధ దేశాల్లో తాము పర్యటించామని ఎంపీ గంటి హరీష్ మాధుర్ వెల్లడించారు. యునైటెడ్ నేషన్స్ పర్యటన అనంతరం ఇండియాకు చేరుకున్నామని తెలిపారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పోరాడదామని ఆయా దేశాలకు తాము వివరించామని అన్నారు. పాకిస్థాన్ మిలటరీ బేస్ క్యాంప్‌నకు ఇబ్బంది లేకుండా టెర్రరిస్టులను మాత్రమే లక్ష్యంగా చేసుకుని భారత బలగాలు దాడులు చేశాయని తెలిపారు. అన్ని రాజకీయ పార్టీల నేతలతో కలిసి ఈ పర్యటన చేశామని చెప్పారు. న్యూయార్క్ 9/11 టెర్రరిస్ట్ దాడులను జ్ఞాపకం చేసుకుని, టెర్రరిజాన్ని అంతం చేయాలనే విషయాన్ని ఆయా దేశాల ముందుకు తీసుకెళ్లే ప్రయత్నం చేశామని అన్నారు. తాము పర్యటించిన ప్రతి దేశంలో భారతదేశానికి మద్దతు లభించిందని ఎంపీ గంటి హరీష్ మాధుర్ గుర్తుచేశారు. ౖ÷ర్రరిజానికి వ్యతిరేకంగా



పోరాడేందుకు ఐదు దేశాల ప్రతినిధులకు భారతదేశం అండగా ఉంటుందని చెప్పామని ఎంపీ గంటి హరీష్ మాధుర్ అన్నారు. యుద్ధం పరిష్కారం కాదు కానీ టెర్రరిజం అంతం చేసే ప్రణాళికలకు అందరూ సహకరిస్తున్నారని అన్నారు. భార్య బిడ్డల ముందు పహల్గామ్‌లో భారత పర్యాటకులను పాకిస్థాన్ ఉగ్రవాదులు చంపడం నీచమైన చర్య అని... దీనినే ప్రపంచ దేశాలకు తెలియజేశామని చెప్పారు. ఇండియాతో కలసి రావటానికి ప్రపంచ దేశాలు మొగ్గు చూపాయని పేర్కొన్నారు. పాకిస్థాన్ చేస్తున్న తప్పుడు ఆరోపణలను సమర్థవంతంగా తిప్పికొట్టామని ఎంపీ గంటి హరీష్ మాధుర్ అన్నారు. పాకిస్థాన్ చేస్తున్న కుట్రలను ప్రపంచ దేశాలకు తెలియజేశామని... వాస్తవాలను అందరూ గ్రహించారని చెప్పారు. ఆపరేషన్ సిందూర్‌లో సామాన్యులకు, పౌరులకు ఎలాంటి హాని జరగలేదని గుర్తుచేశారు. పక్క ప్రణాళికతో ఉగ్రవాద స్థావరాలపై దాడులు చేశామని పేర్కొన్నారు. ఈ అవకాశం తనకు కల్పించిన ప్రధానమంత్రి నరేంద్రమోదీ, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఎంపీ గంటి హరీష్ మాధుర్ బాలయోగి కృతజ్ఞతలు తెలిపారు.

## తాటతీస్తానన్న పవన్ ఎక్కడున్నాడు

### కుప్పం ఘటనపై వైకాపా ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి

**విశాఖపట్టణం,జూన్ 17( వెలుతురు):**
రాష్ట్రంలో మహిళలపై దారుణాలు జరుగుతుంటే తాట తీస్తా.. తోలు తీస్తానన్న పవన్ కల్యాణ్ ఏమయ్యారని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ వరుదు కల్యాణి ప్రశ్నించారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళకు రక్షణ లేకుండా పోయిందని ఆరోపించారు. సీఎం చంద్రబాబు ప్రాతినిధ్యం వహిస్తున్న చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గంలో టీడీపీ కార్యకర్త ఓ మహిళను నడిరోడ్డుపై అసభ్య పదజాలంతో దూషించడమే కాకుండా రోడ్డుపై ఈడ్చుకెళ్లి.. చెట్టుకు తాళ్లతో కట్టేసి చిత్రహింసలకు గురి చేశాడు. ఆ ఘటనపై వరుదు కల్యాణి మీడియాతో మాట్లాడారు. మహిళలు, బాలికలపై వరుస అఘాయిత్యాలు జరుగుతున్నాయి. విశాఖలో టీడీడీపీ కార్యకర్త మహిళను వివస్త్ర చేసి దాడి చేసినా పట్టించుకోలేదు.సత్యసాయి జిల్లాలో బాలికపై లైంగికదాడికి పాల్పడింది టీడీపీ వాళ్లే. నిందితులు అధికార టీడీపీకి చెందిన వాళ్లే కావడంతో ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదు. రాష్ట్రంలో భయంకరమైన సంఘటనలు జరుగుతున్నాయి. మహిళలపై ఎవరైనా చేయివేస్తే తాట తీస్తానన్న పవన్ ఎక్కడున్నారు?మహిళల భద్రతను గాలికొదిలేశారు. హోంమంత్రి అనిత ఏం చేస్తున్నారు?. రెడ్‌బుక్ రాజ్యాంగానికి ఇచ్చిన ప్రాధాన్యత మహిళల భద్రతకు ఇవ్వడం లేదని వ్యాఖ్యానించారు.

## అక్రమంగా అమ్ముతున్న డిఫెన్స్ మద్యం పట్టివేత

### - మాజీ ఆర్మీ ఉద్యోగి అరెస్ట్



**హైదరాబాద్,జూన్ 17( వెలుతురు):**
హైదరాబాద్ నగరంలో డిఫెన్స్ మద్యం పట్టుబడింది. మల్కాజిగిరిలో 37 బాటిళ్లు, మేడ్చల్ లో 24 బాటిళ్ల మద్యంను అధికారులు సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఎక్స్ ఆర్మీ పర్సన్ ను అరెస్ట్ చేశారు. ఎక్స్ ఆర్మీకి చెందినటువంటి ఇద్దరూ వ్యక్తులు రెండు చోట్ల మద్యం అమ్మకాలు జరుపుతున్నారు అనే సమాచారం మేరకు మల్కాజిగిరి ఏఈఎస్ ముకుంద రెడ్డి బృందం రెండుచోట్ల దాడి చేసి 37 డిఫెన్స్ మద్యం బాటిల్లను సీజ్ చేశారు. పట్టుబడినటువంటి మద్యం బాటిళ్లు కర్ణాటక చెందినవిగా గుర్తించారు. డిఫెన్స్ క్యాంటీన్ లో నెలవారీగా వచ్చే కోటాను కొంతమంది వద్ద బాటిల్లను కొనుగోలు చేసి ఎక్స్ సర్వీస్ మెన్ పురుషోత్తం యాప్రాల్ లో, ముప్పరపు సిద్దయ్య ఆర్మీ పర్సనల్ కౌకూర్ లో అమ్మకాలు జరుపుతుండగా పట్టుకున్నట్లు ఏ ఎస్ బి ముకుంద రెడ్డి తెలిపారు. పట్టుకున్న మద్యం విలువ రూ. 75 వేలుగా ఉంటుందని అంచనా వేశారు. మద్యం బాటిల్స్ పట్టుకున్న వారిలో ఏఈఎస్ ముకుంద రెడ్డితో పాటు సీఐ భరత భూషణ్ డిటిఎఫ్ ఎక్సైజ్ ఎస్సై శ్రీనివాస్ రెడ్డిలు సిబ్బంది ఉన్నారు. మద్యం బాటిల్ పట్టుకున్నటువంటి సిబ్బందిని ఎక్సైజ్ సూపరిండెంట్ నవీన్ అభినందించారు. మేడ్చల్ ఈఎస్ పరిధిలో హర్యానాతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి వచ్చేటువంటి లేబర్ వారు తీసుకొచ్చుకునేటువంటి మద్యం బాటిల్లను మేడ్చల్ సిఐ నవనీత ఏఈ ఎస్ మాధవయ్య డిటిఎఫ్ నర్సిరెడ్డిలు సిబ్బంది కలిసి వాహనాలు, బస్సులు నిలిపే ప్రాంతాల్లో తనిఖీలు చేసి 24 మద్యం బాటిల్లను సీజ్ చేసినట్లు మేడ్చల్ ఎక్సైజ్ సిఐ నవనీత తెలిపారు. పట్టుకున్న మద్యం బాటిల్లో విలువ రూ. 48 వేలుగా ఉంటుందని అంచనా వేశారు. మద్యం బాటిల్లను పట్టుకున్నటువంటి సిబ్బందిని సిఐని ఎక్సైజ్ సూపర్ రేటెండెంట్ ఎస్.కె ఫయాజుద్దీన్ అభినందించారు.

https://epaper.velthuru.com

వెలుతురు

cinema

# కర్నాటకలో థగ్ లైఫ్ విడుదలకు లైన్ క్లీయర్

## అడ్డుకోవడం సరికాదంటూ సుప్రీం ఆదేశం

'థగ్ లైఫ్' చిత్ర బృందానికి సుప్రీంకోర్టులో ఊరట లభించింది. కమల్‌హాసన్ నటించిన ఈ సినిమా కర్ణాటకలోనూ విడుదల చేయాలని అత్యున్నత న్యాయస్థానం ఆదేశించింది. కన్నడ భాషపై కమల్ చేసిన వ్యాఖ్యల వివాదం నేపథ్యంలో ఈ సినిమాను కర్ణాటకలో నిషేధించిన సంగతి తెలిసిందే. దీనిపై చిత్రబృందం సుప్రీంకోర్టును ఆశ్రయించగా.. ఈ మేరకు సుప్రీం ఆదేశాలు జారీ చేసింది. కమల్‌హాసన్ చేసిన వ్యాఖ్యల వల్ల ఆ సినిమాను నిలిపివేయాలంటూ బెదిరించిన సంఘాలను సుప్రీం హెచ్చరించింది. అలాంటి బెదిరింపులు చట్టబద్ధం కాదన్న అత్యున్నత న్యాయస్థానం.. థియేటర్‌లలో ఏది ప్రదర్శించాలో నిర్ణయించే అధికారం ఆ సంఘాలకు లేదని స్పష్టంచేసింది. ఎవరైనా ఒక ప్రకటన చేసినప్పుడు దాన్ని మరో కామెంట్‌తో ప్రతిఘటించే స్వేచ్ఛ ఉంది కానీ.. థియేటర్‌లు తగలబెడతామని బెదిరించే అధికారం ఎవరికీ ఉండదని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. కర్ణాటక ప్రజలు కమల్‌హాసన్‌తో విభేదించే స్వేచ్ఛను కలిగిఉన్నారని.. అదే సమయంలో ప్రాథమిక హక్కులను కూడా కాపాడాలని కోర్టు పేర్కొంది. ఒక సినిమాకు సెన్సార్ బోర్డు సర్టిఫికెట్ ఇచ్చిన తర్వాత దాన్ని విడుదల చేయాల్సిందేనని సుప్రీం ఆదేశించింది. దాన్ని చూడాలా, వద్దా అనే అధికారం పూర్తిగా ప్రజలకు ఉంటుందని.. బెదిరింపుల ఆధారంగా సినిమాను ఆపకూడదని స్పష్టంచేసింది. చిత్ర నిర్మాతలు దాఖలు చేసిన పిటిషన్‌ను కర్ణాటక హైకోర్టు నుంచి తనకు బదిలీ చేసుకున్న సుప్రీంకోర్టు.. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం స్పందనను తెలియ జేయాలని ఆదేశించింది. ఈ విషయంలో నటుడు క్షమాపణలు చెప్పాల్సిందేనంటూ హైకోర్టు ఇచ్చిన తీర్పును కూడా అత్యున్నత న్యాయస్థానం ప్రశ్నించింది.




### విజయ్‌సేతుపతి, పూరి సినిమా

# టీమ్‌లో చేరిన సంయుక్త

విజయ్ సేతుపతి హీరోగా దర్శకుడు పూరి జగన్నాథ్ ఓ సినిమా రూపొందిస్తున్నారు. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌లో నటి సంయుక్త జాయిన్ అయినట్లు తెలుపుతూ టీమ్ ఎక్స్‌లో పోస్ట్ పెట్టింది. ఆమె నడకలో హుందాతనం.. కళ్లల్లో ఆగ్రహం.. అంటూ సంయుక్తకు స్వాగతం పలుకుతూ ఆమెతో దిగిన ఫొటోను పంచుకున్నారు. ఇందులో ఆమె పాత్ర కీలకంగా ఉండనున్నట్లు వెల్లడించారు. ఇప్పటికే ఈ సినిమాలో సీనియర్ నటి టబు భాగమైన విషయం తెలిసిందే. ఇక ఈ చిత్రానికి 'బెగ్గర్' అనే టైటిల్‌ను పరిశీలిస్తున్నట్లు మొన్నటివరకూ వార్తలు వచ్చాయి. తాజాగా 'భిక్షాందేహి' అనే టైటిల్‌ను ఖరారు చేసినట్లు ప్రచారం జరుగుతోంది. దీనిపై అధికారిక ప్రకటన కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు. దర్శకుడిగా విజయాన్ని అందుకునేందుకు గత కొంతకాలంగా ఎదురుచూస్తున్నారు పూరి జగన్నాథ్. ఆయన గత చిత్రాలు 'లైగర్', 'డబుల్ ఇస్మార్ట్' బాక్సాఫీస్ వద్ద ఆశించిన ఫలితాన్ని అందుకోలేకపోయాయి. దీంతో హిట్ అందుకోవడమే లక్ష్యంగా విజయ్ సేతుపతితో కొత్త ప్రాజెక్ట్ ప్రకటించారు. ప్రస్తుతం దీనికి సంబంధించిన పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఇక సంయుక్త వరుస ప్రాజెక్ట్‌లతో అలరించేందుకు సిద్ధమవుతున్నారు. బాలకృష్ణ హీరోగా బోయపాటి శీను దర్శకత్వంలో రానున్న 'అఖండ 2'లోనూ ఆమె భాగమయ్యారు. ఇటీవలే చిత్రబృందం ఈ విషయాన్ని అధికారికంగా వెల్లడించింది. ఇందులోనూ ఆమెది నటనకు ప్రాధాన్యమున్న పాత్రని తెలుస్తోంది.



# ఢీ సీక్వెల్‌కు నేను రేడీ అంటున్న మంచు విష్ణు

తన డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప'తో ప్రేక్షకుల ముందుకు రానున్నారు మంచు విష్ణు. జూన్ 27న ఈ సినిమా విడుదల కానుంది. దీని ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో విష్ణు తన హిట్ సినిమా 'ఢీ' సీక్వెల్ గురించి మాట్లాడారు. 'ఢీ' సినిమా సీక్వెల్ గురించి మాట్లాడుతూ.. 'ఆ సినిమా దర్శకుడు, నేను కలిసి సీక్వెల్ కోసం ప్రయత్నిస్తున్నాం. నేను ఆ చిత్రాన్ని ఎంతో ప్రేమతో చేశాను. ఏదో ఒకరోజు దర్శకుడు దాని సీక్వెల్ స్క్రిప్ట్‌తో నన్ను కలవాలని కోరుకుంటున్నాను. అదంతా రచయిత చేతుల్లోనే ఉంటుంది. స్క్రిప్ట్ సిద్ధమైన మరుసటి రోజే దాని షూటింగ్‌ను ప్రారంభిస్తాను' అని మంచు విష్ణు తెలిపారు. శ్రీను వైట్ల దర్శకత్వంలో విష్ణు, జెనీలియా జంటగా నటించిన యాక్షన్ కామెడీ ఫిల్మ్ 'ఢీ'. శ్రీహరి, జయప్రకాశ్‌రెడ్డి, బ్రహ్మానందం కీలక పాత్రలు పోషించారు. 2007లో వచ్చిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకోవడమే కాకుండా, మంచు విష్ణు కెరీర్‌లో బెస్ట్ ఫిల్మ్‌లో ఒకటిగా నిలిచింది. అలాగే తన మనసులో ఉన్న మరో కథను కూడా బయటపెట్టారు. ప్రస్తుతం తాను 'కన్నప్ప' ప్రచారంలో బిజీగా ఉన్నట్లు చెప్పిన విష్ణు.. వేరే సినిమాలు ప్లాన్ చేయడం లేదని వెల్లడించారు. అయితే, 1947 నేపథ్యంలో సాగే పీరియాడిక్ సినిమా చేయాలని తనకు ఎప్పటినుంచో ఆలోచన ఉందన్నారు. ఆ ఆలోచనను నిజం చేయడం కోసం ఎదురుచూస్తున్నట్లు తెలిపారు. గతేడాది విడుదలై హిట్‌ను సొంతం చేసుకున్న ఫహద్ ఫాజిల్ 'ఆవేశం' సినిమా తెలుగు రీమేక్ చేయాలని అనుకున్నట్లు మంచు విష్ణు చెప్పారు. అయితే, అప్పటికే ఆ సినిమా రైట్స్ మరొకరు సొంతం చేసుకున్నారని అన్నారు.






# కుబేరతో అలరించనున్న ధనుష్..రష్మిక

ఎన్నో వైవిధ్యమైన పాత్రలు చేస్తూ అందరి ప్రశంసలు పొందుతున్నారు నటుడు ధనుష్. సినీ నేపథ్యం లేకుండా ఇండస్ట్రీకి వచ్చి హాలీవుడ్ హీరోల ప్రశంసలు అందుకుంటున్నారు. ఆయన ప్రధానపాత్రలో నటించిన 'కుబేర' జూన్ 20న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రీరిలీజ్ ఈవెంట్‌లో ధనుష్ మ్యాష్అప్ వీడియోను ప్రదర్శించారు. అది చూసిన అభిమానులు గూస్‌బంప్స్ వచ్చేలా ఉందంటూ అభిప్రాయపడుతున్నారు. తాను హాలీవుడ్ సినిమాలో నటిస్తానని చెబితే ప్రజలు నవ్వేవారని ధనుష్ ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. ఇకపోతే ఇదే సినిమాలో రష్మిక నటించారు. నేషనల్ క్రష్‌గా గుర్తింపు తెచ్చుకొని వరుస సినిమాలతో అలరిస్తున్నారు రష్మిక. 'కుబేర'తో జూన్ 20 నుంచి సందడి చేయడానికి సిద్ధమయ్యారు. ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో ఆమె మ్యాష్అప్ వీడియో ప్రస్తుతం అందరినీ ఆకట్టు కుంటోంది. ఇందులో ఆమెపై ఇండస్ట్రీలో అగ్ర హీరోలు ప్రశంసలు కురిపించడం చూపించారు.. అలాగే తాను కెరీర్ ప్రారంభంలో ఓ ఆడిషన్ ఇస్తే రిజెక్ట్ చేశారంటూ రష్మిక ఓ ఇంటర్వ్యూలో పంచుకున్న వీడియోను ప్లే చేశారు.

# రెట్రో సీరిస్ వర్షన్ విడుదలకు యోచన

తమిళ సూపర్ స్టార్ సూర్య నటించిన సూపర్ హిట్ చిత్రం రెట్రో. కార్తీక్ సుబ్బరాజు దర్శకత్వం వహించిన ఈ రొమాంటిక్ యాక్షన్ డ్రామాలో పూజా హెగ్డే హీరోయిన్‌గా నటించగా, శ్రియ ప్రత్యేక గీతంలో కనిపించారు. 65 కోట్ల బ్జడెట్‌తో రూపొందిన ఈ సినిమాను సూర్య, జ్యోతిక నిర్మించారు. మే 1న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం తెలుగులో మిశ్రమ స్పందనలను అందుకోగా.. తమిళంలో మాత్రం సూపర్‌హిట్‌గా నిలిచింది. ప్రస్తుతం ఈ చిత్రం ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ అవుతుంది. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమాకు సంబంధించిన ఆసక్తికర విషయాన్ని పంచుకున్నాడు దర్శకుడు కార్తీక్ సుబ్బరాజు. నాలుగు నెలల్లో 'రెట్రో' సిరీస్ వెర్షన్ విడుదల చేయాలని తాను ఆలోచిస్తున్నట్లు సుబ్బరాజు ప్రకటించారు. ఈ ఎక్స్‌టెండెడ్ వెర్షన్‌లో కేవలం తొలగించిన సన్నివేశాలు మాత్రమే కాకుండా, అనేక భావోద్వేగపూరిత సన్నివేశాలు మరింత వివరంగా ఉండేలా ప్లాన్ వేస్తున్నానని ఆయన తెలిపారు. అయితే, ఈ విషయంలో నెట్‌ఫ్లిక్స్ సుముఖంగా లేదని, అందుకే వారితో చర్చలు జరుపుతున్నానని సుబ్బరాజు పేర్కొన్నారు. 'రెట్రో'ను కొన్ని ఎపిసోడ్‌లుగా తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నానని, ఒక్కో ఎపిసోడ్ సుమారు 40 నిమిషాలు ఉండేలా చూస్తున్నానని చెప్పారు. హాస్యం, ప్రేమ, యాక్షన్ వంటి అంశాలను ఒక్కో ఎపిసోడ్‌లో హైలైట్ చేయాలనేది తన ఆలోచన అని సుబ్బరాజు వెల్లడించారు.



# వెలుతురు

రాష్ట్రీయం । జాతీయం

https://epaper.velthuru.com

బుధవారం 18 జూన్ 2025


# స్థానిక ఎన్నికలపై ఫీవర్

## - పలకరింపులతో హల్‌చల్




**నిజామాబాద్,జూన్17( వెలుతురు):**

బీసీ గణనకు సంబంధించి కమిషన్ల రిపోర్టులు ఆధారంగానే రిజర్వేషన్లు పెంచి లోకల్ బాడీ ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. బహుశా జూలైలో స్థానిక ఎన్నికలు జరిగే ఛాన్స్ ఉందంటూ వార్తలు వస్తున్నాయి. 42శాతం బిసి రిజర్వేషన్లు ప్రకటించాలని బిఆర్ఎస్ డిమాండ్ చేస్తోంది. ఇవిప్రకటించి చిత్తశుద్ధి చాటుకోవాలని మాజీమంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. రిజర్వేషన్లు ప్రకటించకుండా స్థానిక ఎన్నికలకు వెళితే ఊరుకోమని ఎమ్మెల్సీ కవిత హెచ్చరించారు. ఇకపోతే ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని బిఆర్ఎస్ భావిస్తోంది. స్థానిక ఎన్నికల్లో ఫుట్‌బాల్ ఆడుతామని కెటిఆర్ ప్రకటించారు. తుది ఓటర్ల జాబితాను అధికారులు ఇటీవల ప్రకటించారు. తాజాగా జిల్లాలో 14,35,214 మంది ఓటర్లుండగా పురుషులకన్నా 80,875 మంది మహిళా ఓటర్లు ఎక్కువ ఉన్నట్టు లెక్క తేలింది. మహిళల తర్వాత యువ ఓటర్లే కీలకం కానున్నారు. కొత్తగా ఓటు హక్కు పొందినవారు 26 వేల వరకు ఉన్నారు. మొత్తం ఓటర్లలో యువతీయువకులే దాదాపు సగం వరకు ఉన్నారు. కొత్త జాబితా ప్రకారం 18 నుంచి 39 ఏండ్ల మధ్య వయస్సున్న ఓటర్ల సంఖ్య 6, 96,014. దీంతో రానున్న లోకల్ బాడీ ఎన్నికల్లో మహిళలు, యువతే కీలకం కానున్నారు. దీంతో యువతలో కూడా సర్పంచ్ పదవులపై ఆశ కనిపిస్తోంది. పంచాయితీలతో పాటు వాటి పరిధిలోని 5,022 వార్డులకు ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు ఇప్పటికే ఏర్పాట్లు చేశారు. బ్యాలెట్ బాక్స్ లతో పాటు పేపర్ బ్యాలెట్ రెడీ చేశారు. జిల్లాలో 31 మండలాలున్నాయి. పంచాయతీ ఎన్నికల తర్వాత ఈ మండలాల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికలన్నింటి లోనూ యువత, మహిళలే నిర్ణేతలు కానున్నారు. వారు ఎవరివైపు మొగ్గు చూపితే వాళ్లే అందలమెక్కే చాన్స్ఉందని అంటున్నారు. గత ఏడాది ఫిబ్రవరిలోనే సర్పంచ్‌ల పదవీ కాలం ముగిసింది. జులైలో ఎంపీటీసీ, జడ్పీటీసీలు కూడా మాజీలయ్యారు.మున్సిపల్ కార్పొరేషన్లు, కౌన్సిళ్ల టర్మ్ పూర్తికానుంది. దీంతో రూరల్, అర్బన్ లోకల్ బాడీలకు వరుసగా ఎన్నికలు జరగనున్నాయి. కొత్తగా 15 గ్రామ పంచాయ తీలు ఏర్పడడంతో జిల్లాలో పంచాయితీల సంఖ్య 545 పెరిగింది. ఈ క్రమంలో జిల్లాలో అప్పుడే స్థానిక హడావిడి మొదలయ్యింది. ముఖ్యంగా పంచాయితీ సర్పంచ్ పదవులకు పోటీ చేసే వారంతా ఇప్పటి నుంచే గ్రామాల్లో కరచాలనాలు మొదలు పెట్టారు. పలకరింపులు చేస్తున్నారు. బాగున్నావా అని ఆత్మీయంగా చూస్తున్నారు. పెళ్లిళ్లు, పేరంటాల సందర్భంగా గ్రామాల్లో ఇదే సందడి కనిపించింది. వాడు సర్పంచ్‌కు పోటీ చేస్తున్నాడనే కామెంట్స్ కూడా బాగానే వినిపించాయి. ఇకపోతే జిల్లాలో మహిళా ఓటర్లు అధిక సంఖ్యలో ఉన్నారు. జిల్లా పరిధిలో ఐదు అసెంబ్లీ నియోజక వర్గాలతో పాటు బాన్సువాడ సెగ్మెంట్‌లోని కొన్ని మండలాలున్నాయి.

# ఇండిగో విమానానికి బాంబ్ బెదరింపు

- అత్యసవరసరంగా నాగ్‌పూర్‌లో ల్యాండింగ్

**ముంబై,,జూన్ 17( వెలుతురు):**

విమానాల్లో సాంకేతిక సమస్యలు, బాంబు బెదిరింపులు ఇటీవలే కాలంలో ఆందోళన కలిగిస్తున్నాయి. గతవారం అహ్మదాబాద్ ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం అనంతరం ఇలాంటి ఘటనలు అనేకం వెలుగు చూస్తున్నాయి. తాజాగా కేరళ రాష్ట్రం కొచ్చి నుంచి దేశ రాజధాని ఢిల్లీ వెళ్తున్న ఓ ఇండిగో విమానానికి బాంబు బెదిరింపులు వచ్చాయి. ఇండిగో ఎయిర్‌లైన్స్‌కు చెందిన 6ఇ 2706 విమానం మస్కట్ నుంచి కొచ్చి మీదుగా ఢిల్లీ వెళ్తోంది. అయితే, విమానంలో బాంబు ఉందంటూ బెదిరింపు కాల్ వచ్చింది. దీంతో అప్రమత్తమైన పైలట్ వెంటనే విమానాన్ని నాగ్‌పూర్‌ఎయిర్‌పోర్ట్‌లో అత్యవసరంగా ల్యాండ్ చేశారు. అక్కడ ప్రయాణికులందరినీ కిందకు దింపి.. తనిఖీలు నిర్వహించారు. బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ సాయంతో క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. అయితే, ఈ తనిఖీల్లో ఎలాంటి పేలుడు పదార్థాలూ, అనుమానాస్పద వస్తువులూ లభించలేదని నాగ్‌పూర్ డీసీపీ లోహిత్ మతాని తెలిపారు.

# అహ్మదబాద్-లండన్ విమానంలో సాంకేతిక సమస్యలు

- అత్యసవరంగా లండన్ విమానం నిలిపివేత




**న్యూఢిల్లీ,జూన్ 17(వెలుతురు):**

దేశీయ విమానయాన సంస్థ ఎయిరిండియాలో వరుస ఘటనలు భయాందోళనకు గురిచేస్తున్నాయి. ఆ సంస్థకు చెందిన బోయింగ్ డ్రీమ్‌లైనర్ విమానం ఇటీవల లండన్ వెళ్తుండగా అహ్మదాబాద్‌లో కుప్పకూలిన ఘటన మరవకముందే.. మరిన్ని విమానాల్లో సాంకేతిక లోపాలు బయటపడటం కలవరపెడుతోంది. తాజాగా అహ్మదాబాద్ నుంచి లండన్ వెళ్లాల్సిన మరో విమానంలోనూ సాంకేతిక సమస్య ఎదురైంది. టేకాఫ్‌కు ముందే సమస్యను గుర్తించడంతో ఈ సర్వీసును రద్దు చేశారు. ఎయిరిండియా ఏఐ-159 బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్ విమానం మంగళవారం మధ్యాహ్నం 1.10 గంటలకు అహ్మదాబాద్ నుంచి లండన్ బయల్దేరాల్సి ఉంది. ఈ క్రమంలోనే విమానంలో తనిఖీలు చేస్తుండగా.. సాంకేతిక సమస్యను గుర్తించారు. దీంతో టేకాఫ్ నిలిపివేసి సర్వీసును రద్దు చేశారు. గత వారం నాటి విమాన ప్రమాదం తర్వాత లండన్‌కు వెళ్లాల్సిన తొలి షెడ్యూల్ విమానం ఇదే కావడం గమనార్హం. జూన్ 12న అహ్మదాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి లండన్ బయల్దేరిన ఏఐ 171 బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్ విమానం క్షణాల వ్యవధిలోనే కుప్పకూలి దగ్ధమైన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో విమానంలోని 241 మంది ప్రాణాలు కోల్పోగా.. ఒకేఒక్క ప్రయాణికుడు మృత్యుంజయుడిగా బయటపడ్డారు. ఇక విమానం నివాస సముదాయంపై పడటంతో మరో 33 మంది మృతి చెందారు. ఈ ఘటన తర్వాత ఎఐ171 ÷÷-లట్ నంబర్‌ను ఎయిరిండియా పక్కనబెట్టింది. దాని స్థానంలో ఏఐ 159 నంబరును వినియోగించింది. ఇప్పుడదే సిరీస్ విమానంలో సాంకేతిక సమస్య ఎదురైంది. మరోవైపు, ఈ ఘటన తర్వాత పలు ఎయిరిండియా విమానాల్లో సాంకేతిక లోపాలు గుర్తించిన సంగతి తెలిసిందే. ఈ ఉదయం శాన్‌ఫ్రాన్సిస్కో నుంచి ముంబయి వెళ్తున్న ఏఐ 180 విమానంలో సమస్య రావడంతో దాన్ని కోల్‌కతాలో అత్యవసరంగా ల్యాండ్ చేశారు. ప్రయాణికులను దించేసి తనిఖీలు చేపట్టారు.

# గోదావరి మిగులు జలాలతో బనకచర్ల

- సముద్రంలో కలిసే నీటినే వినియోగించేలా ప్లాన్
- ఎగువ రాష్ట్రాలకు ఎలాంటి నష్టం లేదు: రామానాయుడు

**అమరావతి,జూన్ 17( వెలుతురు):**

గోదావరి వరదల వల్ల ఎపికే ఎక్కువ నష్టం అని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. పర్యావరణ అనుమతుల కోసమే కేంద్రానికి లేఖ రాశాం అని అన్నారు. ఈ సందర్భంగా నిమ్మల మీడియాతో మాట్లాడుతూ.. వరదల వల్ల నష్టపోతున్న ఎపికి.. నీళ్లు ఉపయోగించుకునే హక్కుఉందని చెప్పారు. గోదావరి నీళ్లు నిరుపయోగంగా సముద్రంలో కలుస్తున్నాయని, ఎగువ నీటి అవసరాలు తీరిన తర్వాతే బనకచర్లకు నీళ్లు వృథాగా పోతున్నాయని ఆ నీళ్లనే బనకచర్లకు వాడుకుంటాం అని తెలియజేశారు. రాజకీయ లబ్ది కోసమే బనకచర్లపై వైసిపి విమర్శలు చేస్తుందని మండిపడ్డారు. ప్రాజెక్టుతో ఎగువ రాష్ట్రాలకు నష్టం లేదని అన్నారు. బనకచర్లపై అనవసర రాద్ధాంతం చేస్తున్నారని, ప్రాజెక్టుపై అనుమానాలు అవసరం లేదు అని నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. పోలవరం-బనకచర్ల ప్రాజెక్ట్ వల్ల ఎగువ రాష్ట్రాలకు ఎలాంటి నష్టం లేదని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. ఈ ప్రాజెక్టుపై ఆయన సచివాలయంలో పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఏటా గోదావరి నుంచి 3 వేల టీఎంసీలు వృథాగా సముద్రంలోకి పోతున్నాయని ఆయన వివరించారు. 'ప్రపంచంలోనే ఒకే నదిలో ఒకే సమయంలో 50 లక్షల క్యూసెక్కులు ప్రవహించే నది గోదావరి. పోలవరం వద్ద లభ్యమయ్యే గోదావరి వరద జలాలను మాత్రమే ఉపయోగించుకుంటాం. వృథాగా సముద్రంలోకి పోయే నీటిని మాత్రమే బనకచర్లకు తరలిస్తాం. ఎక్కడా నికర జలాలను వాడట్లేదని స్పష్టంగా చెబుతున్నాం. ఎగువ రాష్ట్రాలకు కేటాయించిన నీటిని వాడుకునే పరిస్థితి లేదని ఆయన వెల్లడించారు. బనకచర్ల ప్రాజెక్టుపై వాస్తవాలు ప్రజలకు తెలియాలని, దీనిపై అసత్యాలు ప్రచారం చేస్తున్నారని, గత 50 ఏళ్లుగా గోదావరి నీరు వృథాగా 3000 టీఎంసీల నీరు సముద్రంలో కలుస్తోందని, ఇందులో 200 టీఎంసీల నీరు




ఉపయోగించి బనకచర్లకు తరలించాలనే ఈ ప్రాజెక్ట్ నిర్మాణ ఉద్దేశమని ఏపీ నీటి పారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. మూడు సెగ్మెంట్‌లుగా బనకచర్ల నిర్మాణం జరుగుతుందని, పోలవరం నుంచి ప్రకాశం బ్యారేజీ వరకు.. ప్రకాశం బ్యారేజీ నుంచి బొల్లాపల్లి రిజర్వాయర్ వరకు.. సెగ్మెంట్ 2: బొల్లాపల్లి నుంచి బనకచర్ల వరకు.. సెగ్మెంట్ 3.. ఇలా మూడు సెగ్మెంట్‌లలో నిర్మాణం జరుగుతుందని మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడించారు. బనకచర్లపై వస్తున్న ఆరోపణలు కేవలం రాజకీయాల కోసమేనని, సాంకేతిక అంశాల కన్నా రాజకీయంపై దృష్టితోనే ఆరోపణలు చేస్తున్నారని మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. తెలంగాణలో అంతర్గత రాజకీయాల కోసం బనకచర్లపై విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. ఎలాంటి అనుమతి లేకుండా ఏపీ ప్రభుత్వం ముందుకు వెళుతోందని అసత్యాలు చెబుతున్నారని మండిపడ్డారు. అన్ని నియమ నిబంధనల ప్రకారమే అనుమతి తీసుకుని నిర్మాణం జరుగుతుందన్నారు. సీడబ్ల్యూసీకి ఇప్పటికే ప్రాథమిక నివేదిక ఇచ్చామని చెప్పారు. ఆమోదం లేకుండా డీపీఆర్ ఎలా ఇస్తారని ప్రశ్నిస్తున్నారని, ప్రాథమిక నివేదిక ఆమోదం తెలిపాక డీపీఆర్ ఇస్తామని మంత్రి తెలిపారు. పోలవరం, బనకచర్ల అనుమతులు నిబంధనల ప్రకారమే జరుగుతున్నాయని మరోసారి స్పష్టం చేశారు. ఏపీ జలదోపిడీ అని విమర్శలు చేస్తున్నారని, వరద జలాలు ఉపయోగించు కోవడం తమ హక్కు అని, దిగువ రాష్ట్రం అయిన ఆంధ్రప్రదేశ్ ఎగువ రాష్ట్రాల ప్రయోజనాలు... నీటి అవసరాలు తీరాక మాత్రమే వరద జలాలు ఉపయోగిస్తున్నామని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. ఏ రాష్ట్రానికి ఎలాంటి నష్టం లేదని, ప్రతి ఏడాది 3వేల టీఎంసీల నీరు సముద్రంలోకి పోతోందన్నారు. ఒక ఏడాది 7 వేల టీఎంసీల నీరు సముద్రంలోకి వృథాగా పోయిందన్నారు. ఇంకా వర్షాకాలం పూర్తిగా రాకుండానే సముద్రంలోకి నీరు వృథాగా పోతోందని అన్నారు. కేసీఆర్ చేపట్టిన ప్రాజెక్టులకు సరైన అనుమతి తీసుకోలేదని ఆరోపించారు. పూర్తయిన ప్రాజెక్టులకే అనుమతి లేదని, ఇంకా ప్రారంభ దశలో ఉన్న ప్రాజెక్టుల అనుమతిపై మాట్లాడుతున్నారని విమర్శించారు. తెలంగాణ ప్రాజెక్టును ఆపాలన్న దురుద్దేశం తమకు లేదని... సీఎం చంద్రబాబుకు అసలే లేదని మంత్రి నిమ్మల స్పష్టం చేశారు. సీతారాం సాగర్ లిఫ్ట్‌కు కూడా మొన్ననే అనుమతి వచ్చిందని, కానీ 75 శాతం పనులు పూర్తయ్యాయని అన్నారు. దేవాదుల ఎత్తి పోతల పథకంతో పాటు చాలా ప్రాజెక్టులకు చంద్రబాబు సహకరించారని, బీమా ఎత్తిపోతల పథకానికి కూడా సహకారం అందించారని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. ఎస్ఎల్‌బీసీతో పాటు అనేక ప్రాజెక్టులకు చంద్రబాబు సహకరించారన్నారు. ఈ విషయాన్ని తెలంగాణ ప్రజలు గుర్తు పెట్టుకోవాలన్నారు. దిగువ రాష్ట్రాలకు ఉన్న హక్కుల ప్రకారం చంద్రబాబు కొన్ని ప్రాజెక్టుల విషయంలో అభిప్రాయం చెప్పారు తప్ప అడ్డుకోవాలని కాదని అన్నారు. అపెక్స్‌లో ఇరు రాష్ట్రాల సీఎంల మాటలు మినిట్స్ రూపంలో ఉన్నాయన్నారు. రెండు రాష్ట్రాలు ఇచ్చి పుచ్చుకునే ధోరణిలో ఉండాలని చంద్రబాబు చెప్పారని మంత్రి నిమ్మల రామానాయుడు వ్యాఖ్యానించారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక విషయాలు

- షర్మిల ఫోన్‌ను ట్యాప్ చేసిన గత ప్రభుత్వం
- చెల్లి సమాచారాన్ని అన్నకు చేరవేసినట్లు అనుమానాలు

**హైదరాబాద్,జూన్ 17( వెలుతురు):**

తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక విషయాలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. అనేక మంది ప్రజాప్రతినిధులు, ప్రముఖుల ఫోన్లు ట్యాప్‌కు గురైనట్లు ఇప్పటికే సిట్ గుర్తించింది. తాజాగా ఆ జాబితాలో ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల కూడా ఉన్నట్లు తేలింది. జగన్ చెల్లెలు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఫోన్లు ట్యాప్ అయినట్లు బయటపడింది. వైఎస్పీ అధికారంలో ఉన్న సమయంలో అత్యంత గోప్యంగా షర్మిల మొబైల్స్ ట్యాప్ అయినట్లు తేలింది. షర్మిల కోసం కోడ్ భాష ఉపయోగించినట్లు సమాచారం. షర్మిల వాయిస్ రికార్డులు అయ్యాయని, ఎవరెవరితో మాట్లాడుతుంది అనే సమాచారాన్ని ఎప్పటికప్పుడు అన్నకు (వైఎస్ జగన్) చేరినట్లు తెలుస్తోంది. షర్మిల ఎవరెవరితో మాట్లాడే వారో ప్రతీ ఒక్కరిపై నిఘా పెట్టినట్లు సమాచారం. షర్మిల దగ్గరి మనుషులను పిలిపించి ఓ సీనియర్ పోలీస్ అధికారి వార్నింగ్ ఇచ్చినట్లు గుర్తించారు. ఈ ఫోన్లు ట్యాప్ అవుతున్నట్లు అప్పట్లోనే షర్మిల గుర్తించారు. ఈ క్రమంలో తన ఫోన్లు ట్యాప్ విషయంలో షర్మిల వద్ద కీలక సమాచారం ఉన్నట్లు తెలుస్తోంది. బుధవారం వైజాగ్ ఎయిర్‌పోర్టులో ఫోన్ ట్యాపింగ్‌పై వైఎస్ షర్మిల స్పందించనున్నట్లు సమాచారం. ఇప్పటికే ఫోన్ ట్యాపింగ్ కేసులో సాక్షిగా టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్టేట్‌మెంట్‌ను జూబ్లీహిల్స్ పోలీసులు రికార్డు చేశారు. అలాగే జడ్పీ చైర్పర్సన్ సరిత కూడా తన



ఫోన్ ట్యాప్ అయ్యినట్లు తెలపడంతో ఆమె వాంగ్మూలాన్ని కూడా రికార్డు చేశారు. తాజాగా ఏపీసీసీ చీఫ్ షర్మిల ఫోన్ ట్యాప్ అయినట్లు గుర్తించిన పోలీసులు.. ఆమెకు నోటీసులు పంపించే అవకాశం ఉంది. షర్మిలను కూడా సాక్షిగా పరిగణిస్తూ స్టేట్‌మెంట్‌ను రికార్డు చేసే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది. గతంలో షర్మిల తెలంగాణలో ఉన్న సమయంలో ఆమె ఫోన్ ట్యాప్ జరిగినా.. ఆమె కదలికలను అప్పటి ప్రభుత్వం ముందస్తుగానే తెలుసుకుని అరెస్ట్ చేయడం, అడ్డుకోవడం, హౌస్ అరెస్టులు చేసిన సందర్భాలు ఉన్నాయి. అంతే కాకుండా షర్మిల ఏయే రాజకీయ నాయకులతో మాట్లాడుతుందన్న విషయాలతో పాటు వ్యక్తిగత కాల్స్‌ను ట్యాప్ చేసి జగన్‌కు సమాచారం అందించారనే అభియోగాలు ఉన్నాయి. ఈ క్రమంలో షర్మిల స్టేట్‌మెంట్‌ను రికార్డు చేస్తే ఈ కేసులో మరికొన్ని కీలకమైన అంశాలు బయటపడే అవకాశం ఉంది. అయితే షర్మిలను జూబ్లీహిల్స్ పోలీసులు సాక్షిగా పెట్టి స్టేట్‌మెంట్ రికార్డు చేస్తారా అనేది తెలియాల్సి ఉంది.

# కుప్పంలో ఓ మహిళ పట్ల అమానుషం

- బాకీ వసూలు కోసం చెట్టుకు కట్టేసి హింస
- ఘటనపై సిఎం చంద్రబాబు తీవ్ర ఆగ్రహం
- వెంటనే చర్యలకు ఎస్పీకి ఆదేశం

**అమరావతి,జూన్ 17( వెలుతురు):**

అప్పు తీర్చలేదని మహిళను చెట్టుకు కట్టేసిన ఘటన రాష్ట్రంలో సంచలనం సృష్టించింది. స్వయంగా సిఎం చంద్రబాబు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పంలోనే ఈ ఘటన జరిగింది. దీనిపై వచ్చిన కథనాలతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సీరియస్ అయ్యారు. కుప్పంలో మహిళపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలకు సీఎం ఆదేశించారు. అప్పు తీర్చలేదని కుప్పం మండలం నారాయణపురం గ్రామంలో మహిళపై దాడి ఘటన తీవ్ర కలకలం రేపింది. మహిళను మునికన్నప్ప, అతని కుటుంబ సభ్యులు చెట్టుకు కట్టేసి అమానుషంగా వ్యవహరించారు. ఈ ఘటనపై మంగళవారం ఓ దినపత్రికలో రావడంతో ఈ విషయంపై జిల్లా ఎస్పీతో సీఎం మాట్లాడారు. నిందితుడిని ఇప్పటికే అరెస్టు చేశామని ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి జిల్లా ఎస్పీ తెలియజేశారు. మహిళను చెట్టుకు కట్టేసి హింసించిన వారిపై అత్యంత కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇటువంటి చర్యలు భవిష్యత్‌లో పునరావృతం కాకుండా పోలీసులు చూడాలన్నారు. బాధిత కుటుంబానికి అండగా ఉండాలని, వారి వివరాలను జిల్లా అధికారులకు అందజేయాలని సీఎం చంద్రబాబు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అలాగే బాధితులకు ఎందుకు అప్పులు అయ్యాయి అనే విషయాన్ని సేకరించి సీఎం పేషీకి పంపించాలని ఆదేశించార్రు. ఈ విషయంపై చిత్తూరు జిల్లా కలెక్టర్‌తోనూ సీఎం మాట్లాడి.. ఘటన వివరాలు పంపాలని ఆదేశాలు జారీ చేశారు. కాగా.. కుప్పం మండలం నారాయణపురానికి చెందిన మునికన్నప్ప దగ్గర అదే గ్రామానికి చెందిన తిమ్మరాయప్ప మూడేళ్ల క్రితం రూ.80 వేలు అప్పు తీసుకున్నాడు. అయితే అప్పు తీర్చలేక తిమ్మరాయప్ప తన భార్య, పిల్లలను గ్రామంలోనే వదిలేసి వెళ్లిపోయాడు. దీంతో చేసేదేమీ లేక భార్య శిరీష కూలీ పనులు చేస్తూ పిల్లలను పోషించుకుంటూ అప్పులు తీరుస్తోంది. అయితే సకాలంలో అప్పు చెల్లించలేదని మహిళ పట్ల మునికన్నప్ప, అతని కుటుంబసభ్యులు దారుణంగా వ్యవహరించారు. మహిళను చెట్టుకు కట్టేసి హింసించారు. ఈ ఘటన జిల్లాలో సంచలనంగా మారింది. విషయం తెలిసిన పోలీసులు మునికన్నప్ప, అతడి కుటుంబసభ్యులపై కేసు నమోదు చేశారు. అప్పు తీర్చలేదని కుప్పంలో ఓ మహిళను చెట్టుకు కట్టేసి దాడి చేయడం అమానుషమని ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల అన్నారు. సభ్య సమాజం తల దించుకొనే దుశ్చర్య ఇది అంటూ వ్యాఖ్యలు చేశారు. కన్న కొడుకు ముందే తల్లికి జరిగిన ఘోర అవమానమన్నారు. సాటి మహిళగా ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నానని తెలిపారు. ఇలాంటి అమానవీయ ఘటనలు భవిష్యత్‌లో పునరావృతం కాకుండా చూడాలని.. ఆ మహిళకు జరిగిన అవమానానికి బాధ్యత వహించి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని షర్మిల డిమాండ్ చేశారు.




# కులగణనపై గళమెత్తిన రాహుల్

**బిసి మంత్రిత్వ శాఖ కోరినా ఇవ్వని మోదీ: విహెచ్**

**హైదరాబాద్,జూన్ 17( వెలుతురు):**

కుల గణనపై ఎవరు మాట్లాడనప్పుడే రాహుల్ గాంధీ మాట్లాడారని కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎంపీ వి. హనుమంతరావు పేర్కొన్నారు. ఎవరు ఎంత్, వారికి అంత అని చెప్పారు.. ఇప్పటి వరకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని మూడుసార్లు కలిసి బీసీలకి ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఇవ్వమని కోరినా ఇవ్వలేదు.. జన గణనతో మాకు వచ్చే లాభం లేదు అని తేల్చి చెప్పారు. కుల గణన చేసే మాకు మంచిది.. రాహుల్ గాంధీ అగ్రకులంలో పుట్టినా బీసీలకు న్యాయం చేయాలని మాట్లాడారు.. మోదీ బీసీ అయినా, కుల గణన చేయడానికి ఆలోచిస్తున్నాడు అని ఎద్దేవా చేశారు. జన గణనతోనే కుల గణన చేయాలి అని వి. హనుమంతరావు డిమాండ్ చేశారు. ఇక, బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖతో పాటు కుల గణన చేయాలని విహెచ్ కోరారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీ ఎంపీలు నోరు విప్పాలి.. లేదంటే, ఎంపీల ఇంటి ముందు ధర్నా చేస్తాను అని హెచ్చరించారు. ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం కులగణన సర్వే బీసీలకు న్యాయం చేసింది.. అలాగే, కేంద్ర ప్రభుత్వం కూడా కుల గణన చేపట్టి బీసీలకు రావాల్సిన న్యాయమైన వాటాను అందజేయాలని అన్నారు.




Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com